A-000463

సంపుటము – IX
నెం. 2

18 నవంబరు, 1997,
మంగళవారము,
(శక సం. 1919,
కార్తీకం – 27).

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

అధికార నివేదిక

విషయ సూచిక

		పేజీ నెం.
1.	సభా కార్యక్రమము.	25
2.	సంతాప ప్రతిపాదన : మదర్ థెరిస్సా విషాదకర మరణంపట్ల.	26
3.	సభా కార్యక్రమం : వాయిదా తీర్మానముల అనుమతి గురించి.	27
4.	ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు.	38
5.	సభాపతి రూలింగ్ : సింగరేణి బొగ్గుగనుల సభాసంఘం విధి నిర్వహణపై వ్హాకోర్టు తాత్కాలిక ఉత్తరువుల గురించి.	69
6.	ప్రకటన : పైనల్ అధ్యక్షుల పేర్లు.	78
7.	సభా సమక్షములో ఉంచిన పత్రములు.	79
8.	సభా సమక్షములో పెట్టిన పత్రము : సభా కార్యక్రమ సలహా సమితి తీసుకున్న నిర్ణయాలపై నివేదిక.	79
9.	సభా కార్యక్రమము.	79
10.	జీరో అవర్.	92

(తరువాయి మూడవ కవరులో)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, వ్హాదరాబాదునందు ముద్రింపబడినది.

1998.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ యనమల రామకృష్ణుడు
ఉప సభాపతి	:	శ్రీ ఎన్. మహమ్మద్ ఫరూక్
అధ్యక్షుల పేర్ల పట్టిక	:	శ్రీ ఎ.వి. సూర్యనారాయణరాజు
		శ్రీ జి. అప్పల సూర్యనారాయణ
		శ్రీమతి కె. ప్రతిభాభారతి
		శ్రీ కర్రి సుబ్బారెడ్డి
		శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్
		శ్రీ డి. రాజగోపాల్
ప్రత్యేక కార్యదర్శి	:	శ్రీ సి. వెంకటేశన్
కార్యదర్శి	:	శ్రీ ఎస్.డి. కమలాకర్
ఉప కార్యదర్శులు	:	శ్రీ బి.వి. శర్మ
		శ్రీ ఎమ్.హెచ్. కేశవరావు
		శ్రీ కె. తుల్జానందసింగ్
		శ్రీ అహమద్ అతావుల్లా
		శ్రీమతి టి. అంజనీబాయి
సహాయ కార్యదర్శులు	:	శ్రీ టి.వి. సత్యనారాయణ
		శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్
		శ్రీ ఖాజామొయినుద్దీన్
		శ్రీ ఆర్. భాస్కరన్
		శ్రీ ల్మెకూర్ రెహమాన్ అన్సారి
		శ్రీ ఆర్. అంజయ్య
		శ్రీ సయ్యద్ అహమద్
		శ్రీ ఎస్.వి. రామిరెడ్డి
		శ్రీమతి వి. జయకుమారి
		శ్రీమతి ఇందిరాగాంధి
		శ్రీ పి. కాశిరాజు
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ వి. లక్ష్మీనారాయణ

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(పదవ శాసనసభ)

(పన్నెండవ సమావేశము : రెండవ రోజు)

మంగళవారము, నవంబరు 18, 1997

(సభ ఉదయం 9·00 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

సభా కార్యక్రమం

(All the Opposition Members were on their legs)

Mr. Speaker:- There is one condolence motion....

(కాంగ్రెస్-ఐ, సి·పి·ఐ·, సి·పి·ఎం· పార్టీలకు చెందిన గౌరవ సభ్యులు ఒక్కసారిగా తమ స్థానాలనుండి లేచి గట్టిగా మాట్లాడడం ప్రారంభించారు)

శ్రీ సిహెచ్· విరభద్రారెడ్డి (నర్సాపూర్):- అధ్యక్ష, పి·డబ్ల్యు·డి· పనులకు సంబంధించిన అవినీతి పనులు....

Mr. Speaker:- There is one condolence motion with regard to Mother Theresa. Let it be over. After that you can raise.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి (ఖైరతాబాద్):- అధ్యక్ష, కండొలెన్స్ కావాలంటే ముందు రోజే తీసుకోవాలని మేము మొదటినుండి చెబుతున్నాము· ఈ ఫేపర్ చూడండి· ఏవిధంగా మేర్జర్‌తో సహా వ్యాపారో.... చేసేవి దొంగ వ్యాపారాలు చెప్పేవి నీతులు· దీనికి ప్రభుత్వాన్ని సమాధానం చెప్పమనండి....

(గౌరవ శాసనసభ్యులు (కాంగ్రెస్-ఐ, సి·పి·ఎం·, సి పి-ఐ·) తమ స్థానాలలో నిలబడి గట్టిగా మాట్లాడడం ప్రారంభించారు)

Mr. Speaker:- Let it be over. Let the condolence motion be over.

(All the opposition Members resumed their seats)

సంతాప ప్రతిపాదన

మదర్ థెరిస్సా విషాదకర మరణంపట్ల

మిస్టర్ స్పీకర్:- "అనాథలు, అభాగ్యుల ఉద్ధరణకోసం అంతిమ శ్వాసవరకు శ్రమించిన నోబుల్ బహుమతి గ్రహీత, శాంతిదూత భారతరత్న మదర్ థెరిస్సా విషాదకర మరణంపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నది·"

విధివంచితుల వరదేవతగా, అనాథుల ఆత్మబంధువుగా భాసిల్లి, దీన జనావళి మాతృమూర్తిగా విశ్వ విఖ్యాతులారిస్తించిన మదర్ థెరిస్సా 1910, ఆగస్టు 27వ తేదీ యుగొస్లావియాలో జన్మించారు· వ్యదార్థ హృదయుల ఆక్రందనలకు, బాధాసర్ప దష్టుల దీనాలాపనలకు అమె పసి హృదయం ఆనాడే ప్రతిస్పందించింది· దీనజనోద్ధరణకై 1928 వ సంవత్సరములో స్వదేశాన్ని వీడి భారతావనిలో అడుగుపెట్టారు· భౌగోళిక శాస్త్ర ఉపాధ్యాయురాలిగా కలకత్తాలో జీవితాన్ని ప్రారంభించిన మదర్ థెరిస్సాను పరిసర ప్రాంతాలలోని అభాగ్యుల బాధామయ జీవితాలు కదలించివేశాయి అవిధ్య, పేదరికం, అనారోగ్యాలతో అలమటిస్తున్న నిరుపేదలను చూసి అమె చలించి, ఉపాధ్యాయ వృత్తిని విడనాడి మానవసేవకు అంకితమయ్యారు· ఐదు రూపాయల నోటుతో మూడు జతల సాదాసీదా వస్త్రాలతో, మురికి వాడలలో మగ్గిపోతున్న బడుగువర్గాల అభ్యున్నతికోసం అ మహానీయురాలు చేపట్టిన సంఘసేవా కార్యక్రమం ఒక మహోద్యమంలో సాగి విశ్వవ్యాపిత మైంది· కుల, మత, వర్ణ, వయో తారతమ్యాలకు అతీతంగా ఆపదలోనున్న వారిని ఆదుకోవడమే ధ్యేయంగా అ కరుణామయి చేపట్టిన సేవా ఉద్యమంలోని నిస్వార్థత, నిబద్ధతలు పరమాద్భుతం, పాషాణ హృదయాలను సహితం కరిగించాయి· 1948లో భారత దేశ పౌరసత్వాన్ని స్వీకరించి ప్రేమమయమైన తన సేవా ఉద్యమానికి భారతావని కేంద్రంగా చేసుకున్నారు మదర్ థెరిస్సా·

అనాథులకోసం నిర్మల్‌హృదయ్ సదన్, కుష్ఠువ్యాధి పీడితుల కోసం ప్రేమాసదన్, మానసిక, అంగవికలుల కోసం నిర్మల్ కెన్నడి కేంద్రం – ఇలా పరంపరగా సాగిన అ దయామయురాలి మానవతా ఉద్యమానికి ప్రపంచదేశాలు ప్రశంసల వర్షం కురిపించి, ఘన సత్కారాలతో ముంచెత్తాయి· నిరాడంబరంగా, ఫలాపేక్షరహితంగా మదర్‌థెరిస్సా గావించిన సంఘసేవను చూసి బిరుదులు ఆమెను వెదుక్కుంటూ వచ్చాయి· బిరుదులకే మణిమకుటమైన నోబుల్ శాంతి బహుమతితోపాటు భారతరత్న, మెగసేసె అవార్డు, జవహర్‌లాల్ నెహ్రూ అవార్డు, పోప్‌జాన్ శాంతి బహుమానం – ఇలా అనేకానేక బిరుదులు, గౌరవాలు ఆమెకు లభించాయి· అన్నార్తుల వ్యధలను తీర్చడానికి అ మహోన్నతురాలు గావిస్తున్న అవిరళ

కృషికి అభినందనగా ఐక్యరాజ్యసమితి, ఎఫ్.ఎ.ఒ. తరపున ఇచ్చే పెరెస్ మెడల్‌ను ఆమె ప్రతిపాదాన్ని చిత్రించారు. ఇన్ని బిరుదులు, గౌరవాలు, పురస్కారాలు లభించినా ఆమె ఏనాడు గర్వించలేదు. నిగర్విగా, మరింత ధీక్షా దక్షతలతో తుదిశ్వాస వీడే వారకు తన సేవా నిరతిని కొనసాగించారు మదర్ థెరిస్సా.

మానవసేవే – మాధవసేవ అని మనసా, వాచా, కర్మణా విశ్వసించి ఆచరించిన ఆ మహామనీషికి మనస్ఫూర్తిగా భాష్పాంజలి ఘటిస్తూ, భారమ్మదయంతో నివాళులర్పిస్తున్నాను. అర్థితకు అర్థం చెప్పి, సేవాతత్పరతకు భాష్యంగా నిలచిన ఆ ఆదర్శనీయురాలి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిముషముల పాటు మౌనం పాటిద్దాము.

(సభ రెండు నిముషాలపాటు మౌనం పాటించింది)

సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల అనుమతి గురించి.

Mr. Speaker:- I have received four adjournment motions. The first one is given notice of by Sarvasri Ch. Vittal Reddy, V. Satyanarayana, Ch. Rajeshwar Rao, P. Nageswara Rao, K. Subba Raju, D. China Mallaiah, G. Demudu, P. Indra Reddy with regard to the situation arising out of the closure of Government Printing Presses and eleven P.W.D. Workshops in the State. It has been disallowed.

The Second adjournment motion given notice of by Sarvasri Paturu Ramayya, Narra Raghava Reddy Jakka Venkaiah, Ch. Raja Reddy, M.A. Gafoor, D. Rajagopal S. Venkataveeraiah, Kunja Bojji, N. Rama Mohan Rao, P. Bharathi, P. Janardhan Reddy, M. Kodanda Reddy, Gade Venkata Reddy, Dr. D.L. Ravindra Reddy, K. Bapi Raju J.C. Diwakar Reddy, D. Nagender, Kanna Lakshmi Narayana, M. Sashidhar Reddy, K.R. Suresh Reddy, N. Varadarajulu Reddy, M. Sikhamani, K. Rambhupal Reddy, M. Narayana Reddy, S. Sambaiah, N. Venkata Rama Raju, D.S. Redya Naik, E. Pratap Reddy, R. Damodar Reddy and Smt. N. Lakshmi Parvathi with regard to involvement of illegal liquor trade and mafia gang activities by some of the elected representatives and their relatives numbering over 350 persons. It has been disallowed.

The third one is given notice of by Sarvasri Ch. Vidyasagar Rao, B. Bal Reddy and P. Ramaswamy with regard to the killing of police officials in the blast on 17.11.1997 in Medak District. It has been disallowed.

The fourth one is given notice of by Sri Asaduddin Owaisi with regard to attack on religious procession in Osmania University Campus on 13.11.1997 by miscreants resulting in the death of an innocent Muslim. It has been disallowed.

9·10 ఉ·

(అంతరాయం)

(సభ్యులందరూ తమ తమ స్థానాలలో లేచి నిలుచున్నారు)

Mr. Speaker:- If you want to say anything, you say after the Question Hour. Let us go to the Question Hour please.

(Interruptions)

If you want to say anything, you say after the question Hour but not now. Now I will go to the Questions. Question No. 5077.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- సర్, 350 మంది శాసనసభ్యులు, మాట్ శాసనసభ్యులు ఇందులో ఇన్‌వాల్వ్ అయి వున్నారు· ఇంతకంటే ఇంపార్టెంట్ సబ్జక్ట్ ఏముంటుంది?

(అంతరాయం)

Mr. Speaker:- I have read out your notice. At this Juncture, I don't allow. I will take up the Question Hour only. If you want to say anything, say after the Question Hour. Please resume your seats. You give notice under different head and I will allow it for discussion.

శ్రీ డి·ఎస్· రెడ్యానాయక్ (డోర్నకల్):- రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం లేక పన్నులు వేస్తోంది· కాని వీళ్ళు చేసే వ్యాపారాలవల్ల రాష్ట్ర ప్రభుత్వానికి వేలాది కోట్ల రూపాయల ఆదాయం లేకుండా పోతోంది·

Mr. Speaker:- You come in another form, I will consider your case but not now. Please let us go to the Question Hour.

శ్రీ డి. రెడ్యానాయక్:- అధ్యక్షా, స్వయంగా ముఖ్యమంత్రిగారి తమ్ముడే ఇందులో ఇన్‌వాల్వ్ అయ్యారు. సర్, రూ 1,000/- కోట్ల ప్రభుత్వ ఆదాయానికి గండి పండింది. ఆదాయం లేక ప్రభుత్వం పన్నులు విధిస్తుంటే ఇక్కడ రాష్ట్రి ప్రభుత్వానికి రూ. 1,000/- కోట్ల ఆదాయం పోయింది. ఈ రూ. 1,000/- కోట్ల ఆదాయంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చెపట్టవచ్చు. అందుకని వెంటనే దీనిమీద చర్చ ప్రారంభించాలి.

Mr. Speaker:- Please resume your seats. I don't allow anything at this juncture. I must go to the Question Hour. I am sorry. You have given adjournment motion notices and I have disallowed them. If you want to discuss it, you come under different head. I will allow and bring it before the House, but not at this juncture.

శ్రీ పి. రామయ్య (నిడుమోలు):- సర్, రూ. 1,000/- కోట్ల ప్రభుత్వానికి రావలసింది రాకుండా పోతోంది....

(అంతరాయం)

Mr. Speaker:- You come in another way. You give notice under different head.

శ్రీ టి. శివన్‌రెడ్డి (జగిత్యాల):- సర్, వీళ్ళు రాష్ట్రి ఖజానాను కొల్లగొడుతుంటే ప్రభుత్వం ఏమి చేస్తోంది?....

Mr. Speaker:- If notice is given under Rule 304, that will be admitted and brought before the House. Not at this juncture. Now Question No. 5077.

(సభ్యులు శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్, శ్రీ టి. శివన్‌రెడ్డి, శ్రీ డి. నాంగెదర్, శ్రీ ఇ. ప్రతాపరెడ్డి, శ్రీ ఎం. శిఖామణి, శ్రీ కె. బాపిరాజు స్పీకర్ పోడియం వద్దకు వెళ్ళారు)

Please resume your seats. If notice under Rule 304 is given, that will be admitted and brought before the House. I don't allow at this juncture. One Member has

given notice under Rule 304. I will allow that and then you can discuss but not at this juncture. Please resume your seats. Once the Adjournment Motion has been disallowed, you have no right to raise it. If you want to say anything, you say after the Question Hour.

(Interruption from the Members standing near the podium)

Whatever it may be. I will hear after the Question Hour. Please resume your seats. Whatever you want to say with regard to the anything, you can say after the Question Hour, but not at this juncture. Now I don't listen to anybody.

Sri T. Jeevan Reddy:- We have given notice of Adjournment Motion.

Mr. Speaker:- That has been disallowed. If you want to discuss, you come under different head. I will allow. I am sorry. I will stick to the Question Hour. If you want to say anything on the issue, you can say after the Question Hour, but not now. I will hear you then. Don't lose the Question Hour. Please resume your seats.

Sri D.S. Redya Naik:- Sir, crores of rupees....

Mr. Speaker:- Regarding that you have given notice and it has been disallowed. If you want to raise further, you can do so after the Question Hour, but not at this juncture. Please resume your seats. I don't allow any one. If you want to discuss further, you give notice and I will allow.

(Interruption from the Members standing near the podium)

I am sorry. I don't allow. Don't waste the time of the House. Don't waste the Question Hour. I don't allow any one now. If any Member wants to discuss the issue on which he has given the notice of Adjournment Motion, let them come under

different head. I will allow it and bring before the House. If you want to mention anything, you can do so after the Question Hour, but not at this stage. I am very clear. Please don't waste the time of the House. I don't allow any one. I am categorically and vividly saying that if you want to discuss any of the issues on which you have given notices of Adjournment Motion, you can give notice or if you want to raise it, you can raise it after the Question Hour. Now Question No. 5077, Minister for Labour.

(Sri T. Srinivas Yadav tried to read out the answer)

(Repeated interruptions from the Congress-I benches including the Members who are standing near the podium)

Sri T. Jeevan Reddy:- Please see the newspaper, Sir.

Mr. Speaker:- I have seen. Please resume your seats. If you want to discuss, you come under different head. Please resume your seats. Please resume your seats. Please hear me first. If you don't resume your seats, I will have to take action against you. Please resume your seats. If you give notice under different head, I will allow.

Sri T. Jeevan Reddy:- It is very important issue....

Mr. Speaker:- Mr. Jeevan Reddy, hear me first. You should not stand here. Please resume your seats. I have seen the newspaper. Please resume your seats. At this juncture, I don't allow any one. After the Question Hour, if you want to say anything, you can say. That is the position. Please resume your seats. I don't allow any one. Please resume your seats. Please leave the podium. You give notice under different head, I will allow and bring before the House. Your Adjournment Motion has been disallowed. You give notice under different

head. I assure you, I will allow it and bring before the House. I understand your anxiety. If you give notice under different head, I will allow it. Please resume your seats. I don't allow any one at this juncture.

Sri P. Janardhan Reddy:- Sir, one minute.

Mr. Speaker:- I am very sorry. During Question Hour, I don't allow anything. If you want to say, you can say after the Question Hour. I will give you permission. Please leave the podium. I am very clear. I will stick to the procedure. I will take up only the Question Hour. After that, if you want to mention, you can mention. At this juncture I don't allow.

9·20 ఉ:

(అంతరాయం)

శ్రీ పి: జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారిని రియాక్ట్ అవ్వమనండి:::;

Mr. Speaker:- I am very sorry. You can come under different head, I will allow. Why don't you hear me? You give notice under different head. I will bring it before the House. At any cost, I don't allow at this juncture. I will take up only Question Hour. Please resume your seats.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):- తెలంగాణా మొత్తం ఇదే పరిస్థితి. పోలీసు వారిని పొట్టన పెట్టుకుంటున్నారు. . .

Mr. Speaker:- Please resume your seats.

(పోడియం వద్ద ఉన్న శ్రీ డి ఎస్· రెడ్యానాయక్ మాఫియా గ్యాంగ్ ఉంది రాష్ట్రాన్ని అమ్మివేస్తున్నది అని మాట్లాడసాగారు)

Mr. Speaker:- Please resume your seats. If you want to mention anything, you can mention after the Question Hour and not before it. I don't want to spoil the Question Hour. There are several occasions for you to raise it.

Sri P. Janardhan Reddy:- It is very important issue.

Mr. Speaker:- I will allow only after the Question Hour. As a principle, I don't allow anything during the Question Hour. If you want to say anything, you can say after the Question Hour. At this juncture I don't allow any one. Please resume your seats. Can't you wait for one hour?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- తెలంగాణాలో శాంతిభద్రతలు తక్కువ అయ్యాయి·····

Mr. Speaker:- This is Question Hour. Now, Question No. 5077.

శ్రీ బి· శ్రీనివాసయాదవ్:- అధ్యక్షా, 'ఎ' ప్రశ్నకు సమాధానం····

(అంతరాయం)

Mr. Speaker:- I will take up Question Hour. If you want to participate, you can participate.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- అడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చాము· గాని కోట్ల రూపాయల రాష్ట్ర ఆదాయం దెబ్బతింటోంది· తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రికి సంబంధించింది·····

శ్రీమతి ఎస్· లక్ష్మీపార్వతి (పాతపట్నం):- అధ్యక్షా, నేను అడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చాను····

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవు· నక్సల్స్ పెట్రేచెస్తున్నారు···

శ్రీమతి ఎస్· లక్ష్మీపార్వతి:- నేను అడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చాను· నాకు మాట్లాడే హక్కు ఉంది·

(Sri M. Kasireddy also rushed to the podium and entered into argument with Sri T. Jeevan Reddy)

Mr. Speaker:- This is not the place for you to talk. This is not the place. If you continue to do so, I have to take

action against both of you. I have to name both of you. Please resume your seats.

(Sri M. Kasireddy and Sri T. Jeevan Reddy continued the interruptions)

Please resume your seats, otherwise I have to name both of you.

(Sri M. Kasi Reddy resumed his seat)

After the Question Hour I will allow. Please resume your seats. I am prepared to hear whatever you want to say after the Question Hour. Please resume your seats. I am very categorical. I don't allow anything at this juncture. You give notice under different head.

Sri P. Janardhan Reddy:- We have given notice of Adjournment Motion.

Mr. Speaker:- That has been disallowed. If you want to mention it, you can mention it after the Question Hour. I am very sorry. Already half an hour is wasted. I will close the Question Hour at 10.0' clock. Please resume your seats. You speak after giving notice.

Smt. N. Lakshmi Parvathi:- I have also given notice of Adjournment Motion.

Mr. Speaker:- Your name also has been read out. If you want to say anything, you can say after the Question Hour. During Question Hour, I don't allow anything as a principle....

(శ్రీమతి ఎన్· లక్ష్మిపార్వతి పోడయంవద్దకు వెళ్ళి తనకు మాట్లాడేందుకు అవకాశం ఇప్పించవలసిందిగా కోరసాగారు)

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:- నేను అందరికి తమద్వారా రిక్వెస్ట్ చేస్తున్నాను· ఈ విషయమ్మె చర్చించడానికి నాకు ఏమీ అభ్యంతరం లేదు· ఎవరు ఎక్కడ ఎలాంటి తప్పు చేసినా, తప్పకుండా చర్య తీసుకుంటాము···· ఏదో ఐదుగురు ఇలా చేయడం కాదు·

క్వశ్చన్ అవర్ తరువాత తీసుకోమనండి· క్వశ్చన్ అవర్‌లో ఇలా చేయడం మంచది కాదు· క్వశ్చన్ అవర్ తరువాత తీసుకుంటే నేను సమాధానం చెబుతాను· పి ఆర్ పి్పేర్డ్ టు అన్సర్·

(అంతరాయం)

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– ముఖ్యమంతి్ర తమ్మడే స్వయంగా అమ్ముతున్నారని చెప్పాము···· డిస్కస్ చేయాలి····

Mr. Speaker:- You discuss it. At this stage, I don't allow. That is my principle. During Question Hour I don't allow. If you want to say, you can say after the Qeustion Hour.

(Continued interruptions from the Members standing near the podium)

Please don't stand here. I will give you opportunity after the Question Hour. I will allow, if you give notice. Otherwise, if you want to convert it, I will convert it into a matter under Rule 304 and post it for tomorrow.

(Interruption by Smt. N. Lakshmi Parvathi)

During Question Hour, I don't allow any one. That is my principle. I have already read out your name. I am very sorry. I will stick to the rules. If you want to mention, you can mention after the Question Hour, I am sorry. I don't allow anything at this juncture. I am sorry. As a principle don't allow anything during the Question Hour. You have already lost half an hour. I am not preventing you from raising. After Question Hour, you can raise many things. I am sorry. I will stick to the Question Hour till 10.0' clock. Whatever you want to demand, you demand after the Question Hour. Today, there is discussion on drought. I am requesting you to stick to the agenda. Government has categorically said that it is prepared for discussion. You come in different form. I will post it for tomorrow itself. You can discuss in detail. I am sticking to the principles. Let us not waste the Question Hour. After Question hour I will permit you not now.

9·30 ఉ·

Sri P. Janardhan Reddy:- Will there be reply?

Mr. Speaker:- It is left to the Government. If you give notice, if a discussion takes place, I can ask the Government to reply. If you raise anything without notice, it is left to the Government to reply or not.

Sri K. Bapi Raju:- We have given notice of Adjournment Motion.

Mr. Speaker:- That is different. It has been disallowed. It is left to the Government. He has already expressed that he is prepared for discussion. After Question Hour, you can. I will permit you. That is my principle. I will stick to the Rules.

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:- నేను అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాను·

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- అది డిజ్‌అలౌ చేయబడింది·

(అంతరాయం)

(గౌ· శాసనసభ్యులు సర్వశ్రీ కె· బాపిరాజు, టి· జీవన్‌రెడ్డి, ఇ· ప్రతాపరెడ్డి, ఎం· శిఖామణి, డి·ఎస్· రెడ్యానాయక్, డి· నాగేందర్ మరియు శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి తమ తమ స్థానములకు వెళ్ళి కూర్చొన్నారు)

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, వారు పేపర్‌లో వచ్చిన అంశాన్ని లేవనెత్తారు· అయినా నాకు అబ్జక్షన్ లేదు· ఏ అంశాన్నైనా లేవనెత్తే అవకాశం సభ్యులకు ఉంది· మీరు ప్రాపర్‌గా ఎప్పుడైనా అడ్మిట్ చేయండి· దీనిమీద పూర్తిగా చర్చించండి· నేను కూడా ప్రిపేర్డ్‌గా ఉన్నాను· మేము ఏ విధంగా పనిచేస్తున్నామో మీరూ చూస్తున్నారు· వారు ఇంకా సమాచారం ఇచ్చినట్లయితే ఫర్థ్‌గా యాక్షన్ తీసుకోడానికి అవకాశం ఉంటుంది·

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:- *** వినలేమండి····

***Expunged as ordered by the Chair.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఇక్కడ అన్ని పార్టీలకు చెందిన నాయకులు ఉన్నారు. క్వశ్చన్ అవర్ అయిన తరువాత ఏ రూపములో మీరు అడ్మిట్ చేసినా మేము జవాబు ఇవ్వడానికి సిద్ధంగా వున్నాము.

(అంతరాయం)

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:– శ్రీ ఎన్.టి. రామారావుని వెన్నుపోటు పొడిచింది ఎందుకండీ?

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ముఖ్యమంత్రిగారు చెప్పిన విషయమ్మే నేను మాట్లాడతాను.

మిస్టర్ స్పీకర్:– క్వశ్చన్ అవర్ అయిన తరువాత మిమ్మల్ని మాట్లాడనిస్తాను.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, ఈ రోజు పేపర్‌లో 'శాసనసభ్యులా? చీకటి రాజులా?' అన్న హెడ్డింగ్‌తో శాసనసభల విషయాలు వచ్చాయి. ఇది చాలా సీరియస్ ఇస్యూ. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయినప్పటినుండి ఈ విషయాలు వస్తున్నాయి. ఇది ముఖ్యమైన సమస్య. అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాను.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– క్వశ్చన్ అవర్ అయిన తరువాత మాట్లాడండి. కూర్చోండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– రాష్ట్రాన్ని లూటీ చేస్తున్నారు. సిగ్గు లేదు.

(అంతరాయం)

శ్రీ టి. శ్రీనివాస్‌యాదవ్:– అధ్యక్షా, ...

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– నక్సల్లైట్లు పోలీసులను చంపుతున్నారు. అమాయకులు బలౌతున్నారు.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– దాని విషయంలో కూడా మాట్లాడదాము. స్టేట్‌మెంట్ ఇస్తాను.

ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

రాష్ట్రంలో ప్రమాదస్పదమైన కర్మాగారాలు

*5077– శ్రీమతి కె. ప్రతిభా భారతి (ఎచ్చెర్ల), సర్వశ్రీ ఎ. సుదర్శన్ (సూర్యాపేట), ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి (వనపర్తి), కె. చిట్టినాయుడు (పాడేరు), పి. సింగన్న దొర (పోలవరం), ఎస్. వెంకటేశ్వరరావు (ఎల్లవరం), పి. శ్రీనివాసరెడ్డి (భన్సువాడ):– కార్మిక, ఉపాధికల్పనా శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో ప్రమాదాస్పదమైనవిగా గుర్తించిన కర్మాగారములెన్ని;

(ఆ) అయినచో, ఈ కర్మాగారములలో ప్రమాదములు జరగకుండా నివారింపుటకు తీసుకుంటున్న నివారక చర్యలెవ్వి?

కార్మిక, ఉపాధి శాఖామంత్రి (శ్రీ టి. శ్రీనివాసయాదవ్):– (అ) మూడు.

(ఆ) ఈ పెద్దతరహా ప్రమాదాలు సంభవించే ఫ్యాక్టరీలకు శాఖాధికారులు సంవత్సరంలో కనీసం రెండుసార్లు తనిఖీ చేస్తున్నారు. ప్రమాద విశ్లేషణ రిస్క్ ఎసెస్‌మెంట్ నివేదికలు స్థూల ఎమర్జన్సీ ప్లాను భద్రత సర్వే నివేదికలు నిల్వ చేసిన / నిర్వహిస్తున్న ప్రమాదకర రసాయనాల జాబితాలు రసాయన ఫ్యాక్టో హేట్స్ భద్రతా తనిఖీలు అవసరమైనపుడు క్షేత్ర రంగంలోని అనుభవజ్ఞులైన స్వతంత్ర ఏజన్సీలు తయారుచేసిన నివేదికలు వంటి కొన్ని డాక్యుమెంట్లు సమర్పించవసిందిగా యాజమాన్యాలను కోరడమవుతున్నది. పై నివేదికలలో క్షేత్ర రంగంలోని అనుభవజ్ఞుడు ఇచ్చిన సూచనలను, చేసిన సిఫార్సులను పాటించవలసిందిగా యాజమాన్యాలను కోరేందుకు చర్య తీసుకోవడమవుతున్నది.

9.40 ఉ. | శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి:– అధ్యక్షా, 83 ఫ్యాక్టరీలు ప్రమాదకరమైనవి అన్నారు. మరి వాటిలో ఇప్పటిదాకా ఎన్ని ఫ్యాక్టరీలపై కేసులు పెట్టారు? ఎన్నిటిని మూసివేశారు. ఫ్యాక్టరీలలో జరిగిన ప్రమాదాలవల్ల గాయాలైన బాధితులకు, ప్రాణనష్టం, అస్థినష్టం జరిగిన బాధితులకు ఏవిధంగా నష్టపరిహారం ఇచ్చారు? ఆ ఫలితంలో సవరణలు చేశారా? యజమానులనుండి జరిగిన నష్టాలకు రికవరీ చేశారా?

శ్రీ టి. శ్రీనివాసయాదవ్:– అధ్యక్షా, 1995లో 24 కేసులు పెట్టాము. 1996లో 31 కేసులు పెట్టాము. అదే విధంగా 1997లో 3 కేసులు పెట్టాము. మరికొన్ని ప్రాసెస్‌లో వున్నాయి. ఇవే కాకుండా సుమారు 6 ఇండస్ట్రీస్ మూతపడడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి:– అధ్యక్షా, నా ప్రశ్న ఏమిటంటే, ఎవరికైనా అస్థి నష్టం ప్రాణ నష్టము జరిగితే ఫ్యాక్టరీ యజమానులనుండి రికవర్ చేసి, బాధితులకు యిప్పించారా? ఉద్యోగాలు యిచ్చారా?

శ్రీ టి· శ్రీనివాసయాదవ్:– 1991 నుంచి 1997 సంవత్సరం వరకు ప్రమాదాలలో మరణించిన వారికి సుమారు ఒక కోటి 27 లక్షల రూపాయల నష్టపరిహారము యివ్వడం జరిగింది· వర్క్‌మెన్‌కు నష్టపరిహారం, ఎక్స్‌గ్రేషియా ఎంప్లాయీమెంట్ యివ్వడానికి కృషి చేస్తాము· హెచ్·పి·సి·ఎల్·లో 60 మంది చనిపోయారు· సుమారు 2 లక్షల రూపాయలు వారికి ఎక్స్‌గ్రేషియా యివ్వడం జరిగిందని తమద్వారా మనవిచేస్తున్నాను·

శ్రీ కె· చట్టినాయుడు:– విశాఖపట్నం, హైదరాబాదు నగరాలలో అనేక కర్మాగారాలు వున్నాయి· వాటిలో ప్రమాదాల మూలంగా చనిపోయిన వారికి, ఎక్స్‌గ్రేషియా యివ్వడమే కాకుండా, బాధితుల కుటుంబాల వారికి ఉద్యోగాలు యిస్తున్నారా?

శ్రీ టి· శ్రీనివాసయాదవ్:– తప్పకుండా ఉద్యోగాలు యిప్పించడానికి కృషిచేస్తాము· అదేకాకుండా రాష్ట్రంలో 28 సేఫ్టీ కౌన్సిల్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది· వాటి మూలంగా ప్రత్యేకించి కార్మికులకు, యజమానులకు మధ్య సదవగాహన ఏర్పడే అవకాశాలు వున్నాయి· ఆ కౌన్సిల్స్ అందుకుగాను కృషి చేయడం జరుగుతుందని తమద్వారా మనవిచేస్తున్నాను·

శ్రీ ఎస్· వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, 83 ఫ్యాక్టరీలు ప్రమాదకారులుగా వున్నాయని అన్నారు· అవి ఏ ఏ జిల్లాలలో ఎక్కడెక్కడ వున్నాయో తెలియపరచండి· అలాగే సంవత్సరానికి రెండు పర్యాయాలు, అంటే ఆరు నెలలకు ఒకమారు తనిఖీ చేయడం జరుగుతోందన్నారు· మరి ఆ విధంగా తనిఖీ చేయడంవల్ల లోపాలు వున్నట్లుగా తెలిసిన ఫ్యాక్టరీలపై ఏవిధమైన చర్యలు తీసుకున్నారు? తరువాత ప్రమాదాలకు సంబంధించిన నివేదికలను యజమానులు ప్రభుత్వానికి సమర్పించాలన్నారు· ఇంతవరకు ఎన్ని నివేదికలు యజమానుల నుండి తమకు అందజేయబడినాయి? ఆ నివేదికల ఆధారంగా ఆయా ఫ్యాక్టరీలపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు?

శ్రీ టి· శ్రీనివాసయాదవ్:– అధ్యక్షా, 83 ఫ్యాక్టరీల విషయంలో గౌరవ సభ్యులకు జిల్లావారీగా తప్పకుండా వివరాలు పంపిస్తాము· అదే విధంగా ఇండస్ట్రీస్‌లో లోపాలున్న వాటిగా గుర్తించి ఈ మధ్యకాలంలో క్లోజ్ చేసిన ఫ్యాక్టరీలు కొన్ని వున్నాయి· అవి గోదావరి సిరామిక్స్, ఎం·సి·ఏ· కెమికెల్స్ లిమిటెడ్, హెచ్·ఎం·టి· లిమిటెడ్, లక్ష్మి సరస్వతి పేపర్‌మిల్, హైదరాబాద్ ల్యాంప్స్ తదితరాలు· వీటిలో వున్న లోపాలను గుర్తించడం జరిగింది· వాటిమీద తప్పకుండా కేసులు పెట్టి ప్రాసిక్యూషన్ చేయడం జరుగుతుంది·

శ్రీ పి· రామయ్య:– ప్రాసిక్యూట్ చేసిన కేసుల గూర్చి చెప్పలేదు·

శ్రీ పి· శ్రీనివాసరెడ్డి:– అధ్యక్షా, ప్రమాదకరమైన ఫ్యాక్టరీలుగా వుండి, వాటి కాలుష్యం మూలంగా వాతావరణం, నీరు కలుషితం అవుతున్నాయి· మా నిజామాబాద్‌లో ఒకచోట ఈ కాలుష్య ప్రమాదంమూలంగా ప్రజలు అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నారు·

రాష్ట్ర ప్రభుత్వం మరి ఈ విషయమ్మీద చట్టపరంగా ఏవిధమ్మైన చర్యలు తీసుకుంటారన్నది తెలియజేయవలసిందిగా కోరుతున్నాను·

శ్రీ టి· శ్రీనివాస యాదవ్:– అధ్యక్షా, తప్పకుండా వారు చెప్పిన విషయమ్మీద పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తెలియచేస్తున్నాను·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, 14·9·1997 న హెచ్·పి·సి·ఎల్·లో జరిగిన సంఘటన దురదృష్టకరమ్మైనది· ప్రమాదం జరిగి 100 మంది చనిపోయారు· లీకేజ్ మూలంగా హెచ్·పి·సి·ఎల్·లో ఈ ప్రమాదం జరిగింది· అయితే ప్రమాదాలు జరుగకుండా, లీకేజ్ వున్నది లేనిదీ తెలిసేందుకు వాసన వచ్చేందుకుగాను గ్యాస్‌లో మార్కప్టాన్ అనే కెమికల్ కలపడం జరుగుతుంది· అందుమూలంగా లీకేజ్ అయినప్పుడు వాసన రావడం జరిగి ప్రమాదమును మనం గుర్తించవచ్చు· అయితే ఇందులో ఆ పదార్థం కలుపబడలేదు· ప్రమాదంలో సుమారు 100 మంది చనిపోయారు· ఆ ప్రమాదం నవంబరు 1996లో జరిగింది· అప్పుడు డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వెళ్ళి అక్కడ తనిఖీచేసి ప్రాసిక్యూట్ చేసి 14 కేసులు బుక్ చేశారని తెలిపింది· అయినప్పటికీ గవర్నమెంటు దానిని ఎందుకు విత్‌డ్రా చేసుకుందో తెలియదు· ఆ కేసులను ఆ విధంగా విత్‌డ్రా చేసుకోవడం మూలంగానే తిరిగి ఈ ప్రమాదం సంభవించింది· ఇందుకు ఆ శాఖామంత్రి బాధ్యులైతే వారు, ముఖ్యమంత్రిగారు విత్‌డ్రా చేయడానికి అంగీకరించి వుంటే వారు తప్పకుండా బాధ్యతవహించవలసి వుంది·

14వ తారీఖున ప్రమాదం జరిగింది· ప్రమాదకరమ్మైన లోపాలు వున్నవిగా గుర్తించబడిన ఫ్యాక్టరీలను సీజ్ చేస్తూ, డైరెక్టరీ ఆఫ్ ఫ్యాక్టరీస్ విశాఖపట్నం లెటర్ వ్రాయడం జరిగింది· అయినప్పటికీ స్టేట్ గవర్నమెంటునుండి టెలిఫోన్ వచ్చింది అని పనులు మొదలుపెట్టారు· ఆ విధంగా జరగడం మూలంగా 100 మంది కార్మికులు చనిపోయారు· ప్రమాదం జరిగింది ఆదివారం· కాంట్రాక్ట్ లేబర్ పనిలోకి వచ్చి, పని చేస్తున్నారు· మరి వారికి ఇ·ఎస్·ఐ·, పి·ఎఫ్· వంటి ఫెసిలిటీస్ ఏమీ లేవు· మరి ఆనాడు ఎంతమంది కాంట్రాక్ట్ లేబర్ వున్నారు, వారి వివరాలు ఏమిటి అన్నది రికార్డులన్నీ డిపార్ట్‌మెంటునుండి ప్రభుత్వం సేకరించిందా? ఇదివరకటి 14 కేసులను ప్రభుత్వం ఎందుకు విత్‌డ్రా చేసుకోవలసి వచ్చింది? ఎందుకు ప్రమాదం వచ్చింది? అక్కడ వున్న ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌ను ఎందుకు ప్రాసిక్యూట్ చేయలేదు? వాళ్లను ఎందుకు వదలి వేశారు?

శ్రీ టి· శ్రీనివాస యాదవ్:– ప్రభుత్వం కార్మిక సంక్షేమం కోసమే వుంది· గౌరవ సభ్యులు శ్రీ పి· జనార్ధన్‌రెడ్డిగారు కూడా కార్మిక మంత్రిగా వున్నారు· అయన అలా మాట్లాడితే చాలా బాధవేస్తున్నది· హెచ్·పి·సి·ఎల్·లో జరిగిన సంఘటనలో అధికార యంత్రాంగం ఏవిధంగా పనిచేసిందో తమకు ప్రత్యేకంగా తెలుసు· ముఖ్యమంత్రిగారు కూడా అక్కడకు వచ్చారు· అక్కడ వున్న యంత్రాంగం ఏవిధంగా పని చేసిందన్న విషయం ప్రజలకు తెలుసు· రాజ్యసభ సభ్యుడు శ్రీ దొణంరాజు సత్యనారాయణకూడా మెచ్చుకున్నారు· ప్రెస్ కాన్ఫరెన్స్‌లో కూడా ఈ విషయమ్మీద అధికార యంత్రాంగాన్ని, దాని

పనితీరును అందరూ మెచ్చుకున్నారని ఈ సందర్భంగా శ్రీ జనార్ధన్‌రెడ్డిగారికి తెలియ
9·50 | చేస్తున్నాను· చనిపోయినటువంటి 60 మందికి వెంటనే సుమారు 2 లక్షల
ఉ· | రూపాయలు ఎక్స్‌గ్రేషియా, దహనసంస్కారాలకు 10 వేల రూపాయలు చొప్పున
ఒక్కొక్కరికి ఇవ్వడం జరిగింది· ఇ·ఎస్·ఇ· బెనిఫిట్స్ ఒక వారం రోజుల్లో 27 మందికి
ఇవ్వడం జరిగింది· పరిశ్రమకు జరిగినటువంటి ఇన్సిడెంట్ గురించి రిపోర్టు రావలసిన
అవసరం ఉంది· రిపోర్టు వచ్చిన వెంటనే సరైన చర్యలు చేపడతామని మీద్వారా గౌరవ
సభ్యులకు తెలియచేస్తున్నాను·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, కేసులు విత్‌డ్రా చేశారు·

శ్రీ టి· శ్రీనివాస యాదవ్:– అధ్యక్షా, కేసులు విత్‌డ్రా చేసే ప్రసక్తి లేదు· వారికి
ఉన్న అనుభవం ప్రకారం చెబుతున్నారు· అటువంటి అవసరం మాకు లేదని-చెప్పి మీ ద్వారా
గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, 14 కేసులు విత్‌డ్రా చేయడం జరిగింది·

మిస్టర్ స్పీకర్:– కేసులు విత్‌డ్రా చేయలేదని మంత్రిగారు చెబుతున్నారు·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, మొత్తం లిస్టు సభముందు పెట్టమనండి·

శ్రీ టి శ్రీనివాస యాదవ్:– అధ్యక్షా, తప్పకుండా వారికి పంపిస్తానని చెప్పి మీ
ద్వారా తెలియచేస్తున్నాను· ఇ·ఎస్·ఐ· బెనిఫిట్స్ 27 మందికి వారం రోజులలోపల
ఇవ్వడం జరిగింది· మీద్వారా వారికి తెలియచేస్తున్నాను·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, నవంబరు 14వ తేదీన ఇన్సిడెంటు జరిగిన
తరువాత విశాఖపట్టణంనుంచి ప్యాసిక్యూషన్ ప్రతిపాదనలు వచ్చాయి· కార్మికులు చనిపోక
ముందు కాంట్రాక్టు లేబర్స్ ఎంతమంది పనిచేస్తున్నారు? ఎప్పటినుంచి పనిచేస్తున్నారు?
స్పీకర్‌గారి ముందు పెట్టమనండి·

శ్రీ టి· శ్రీనివాస యాదవ్:– అధ్యక్షా, తప్పకుండా వారి దగ్గరకు పంపిస్తాను·
లేకపోతే నా దగ్గరకు వస్తే వారికి యిస్తాను·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, ఇవి అన్నీ అవాస్తవాలు· మీ ముందు
పెట్టమనండి· 60 మంది చనిపోయారని వారు అంటున్నారు మేము 100 మంది చని
పోయారని అంటున్నాము· ఎంతమంది చనిపోయారు? ఎప్పటినుంచి పనిచేస్తున్నారు? వారి
అడ్రసులు ఏమిటి? స్పీకర్‌గారి ముందు పెట్టమనండి· 14 కేసులలో ప్యాసిక్యూషన్ విత్‌డ్రా
చేయడం జరిగింది· అవి ఏఏ కేసులో బేబుల్ మీద పెట్టమనండి· విత్‌డ్రా చేసినవి అన్నీ
మేము వ్యూవ్ చేస్తామని మీద్వారా తెలియచేస్తున్నాను·

శ్రీ టి· శ్రీనివాసయాదవ్:– అధ్యక్షా,· ప్లానిక్యూషన్ జరుగుతూ వుంది· వీక్ డ్రా చేసుకొనే ప్రసక్తి లేదు· తప్పకుండా రిపోర్టు వచ్చిన వెంటనే శ్రీ పి· జనార్ధన్‌రెడ్డిగారికి పంపిస్తాను· లేకపోతే నా దగ్గరకు వచ్చినా కూడా చూపిస్తాను·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, నా దగ్గరకు పంపిస్తామని అంటున్నారు· స్పీకర్‌గారి టేబుల్ మీద పెట్టమనండి·

Mr. Speaker:- He told that he would send the information to you. If you don't reeive it, please let me know. I will ask him to send it to you.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, నేను ఏమి అడిగితే ఏమి చెబుతారు?

శ్రీ టి· శ్రీనివాస యాదవ్:– అధ్యక్షా, వాస్తవాలు తెలియచేస్తున్నాను·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, 100 మంది కార్మికులు చనిపోయారు· ఇప్పుడు ప్రభుత్వం ఎగ్జిక్యూటివ్ డైరక్టరీను అరెస్టు చేయలేదు·

శ్రీ టి· శ్రీనివాసయాదవ్:– అధ్యక్షా, కేసు రిజిస్టరు చేయడం జరిగింది· ఇ·ఎస్·ఇ· బెనిఫిట్స్ ఇవ్వడం జరిగింది· వెల్‌ఫేరు బోర్డు ద్వారా వారికి ఆర్థిక సహాయం చేయడం జరిగింది· రెండు లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం జరిగింది· చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు ఎంప్లాయిమెంట్ ఇవ్వడానికి కృషి చేస్తున్నాము· వాళ్ళు తెలుసుకొని మాట్లాడితే బాగుంటుంది· ప్రతిసారి ఇదే విధంగా మాట్లాడితే ప్రజలు క్షమించరని మీద్వారా తెలియచేస్తున్నాను·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, నేను చెప్పిన దానికి జవాబురాలేదు·

శ్రీ ఎస్· రాఘవరెడ్డి (నక్కెకల్):– అధ్యక్షా, 83 పరిశ్రమలు ప్రమాదకరమైనవిగా గుర్తించామని సంవత్సరానికి 2 సార్లు తనిఖీ చేస్తున్నామని మంత్రిగారు చెప్పారు· 83 పరిశ్రమలలో ఏఏ తేదీలలో ఏఏ స్థాయి అధికారులు తనిఖీచేశారు? దయచేసి సభముందు పెట్టమని కోరుతున్నాను· మంత్రిగారు అక్కడ 60 మంది చనిపోయారని చెబుతున్నారు గౌరవ సభ్యులు 100 మంది చనిపోయారని చెబుతున్నారు· వాళ్ల పేర్లు ఏమిటి? ఏ వూరి వాళ్లు? ఎంతకాలం నుంచి పనిచేస్తున్నారు? వారికి ఒక్కొక్కరికి 2 లక్షల రూపాయలు ఇచ్చారా? ఒక లక్ష రూపాయలు ఇచ్చారా? దీనిపై పెట్టబడ్డ కేసులు ఏమిటి? ఆ వివరాలు సభముందు ఉంచుతారా?

శ్రీ టి· శ్రీనివాసయాదవ్:– అధ్యక్షా, తప్పకుండా వారికి వివరాలు పంపిస్తాను· హెచ్·పి·సి·ఎల్· గురించి వారు అడగడం జరిగింది· తప్పకుండా సభముందు పెట్టడానికి సిద్ధంగా వున్నాము·

Mr. Speaker:- Place them before the end of the Session.

శ్రీ సిహెచ్· రాజేశ్వరరావు (సిరిసిల్ల):– అధ్యక్షా, ఈ ప్రశ్నలో 'బి' భాగం చాలా ముఖ్యమైనది· 'బి' భాగాన్ని కనుక అర్థం చేసుకొని ఆచరణలోపెడితే 'ఎ' భాగానికి ఆస్కారం తక్కువ అవుతుంది· 'B. If so, the preventive measures being taken to avert occurence of such accidents in these factories." 83 పరిశ్రమలలో 6 మాసాలకు ఒకసారి తనిఖీ చేసినా ఈ పరిశ్రమలు ప్రమాద భరితంగా ఉన్నాయి అని తలచిన తరువాత ప్రమాదానికి ఆస్కారం లేకుండా వాటిని సత్వరమే పారిశ్రామికవేత్తలు కాని ప్రభుత్వం కాని ప్రయివేటు వ్యక్తులు కాని దానిని అధునికీకరణ చేసి ఇలాంటి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా చట్టాన్ని ఉపయోగిస్తారా? అవసరం అయితే చట్టాన్ని సవరిస్తారా? అలాంటి పరిశ్రమలు మూసి వేయడం, వాళ్ళు చనిపోయినా తరువాత కష్టనష్టాలు పడటం, ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వడం ఆ చర్చలు తరువాత సంగతి· అసలు ప్రజలు చావకుండా పరిశ్రమలను పకడ్బందీగా చేయాలనే పద్ధతిపైన ప్రభుత్వం వారు ఏమి చర్యలు తీసుకొంటున్నారు? చట్టం ప్రభుత్వానికి అధికారం ఇస్తుందా? ఏ కొరత ఉందో చెప్పండి·

Sri T. Srinivasa Yadav:- Environment Protection Act, 1986, Chemical Storage and Import of Hazardous Chemical Rules-- మూడవ షెడ్యూల్లో చూపిన కెమికల్స్ కలిగినవి ఉండడం దీనికి ప్రత్యేకించి ఏదైనా రసాయన పదార్థాలను వేలుడు పదార్థాలను ఉపయోగించే లేక నిర్వహించే కర్మాగారాలను గురించడం జరుగుతుందని చెప్పి గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను· దీనిమీద అధికారులు కూడా చర్యలు చేపట్టడం జరుగుతున్నది· సంవత్సరానికి రెండుసార్లు ఇన్స్పెక్షన్ చేయడం జరుగుతున్నది· ప్రమాదకరమైన పరిశ్రమల మీద కేసులు ఫైలు చేయడం జరుగుతున్నది అని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు (మెట్పల్లి):– అధ్యక్షా, 83 పరిశ్రమలు ప్రమాద భరితమైనవి, ప్రమాదకరమైనవి, ఏ క్షణంలోనైనా ప్రమాదం సంభవించవచ్చు అనేటటు వంటి భయాన్ని గురించి మంత్రిగారు చెప్పారు· దీనికి సంబంధించి వివరిస్తూ సంవత్సరానికి రెండుసార్లు ఇన్స్పెక్షన్ అయినాయని, ఫ్యాక్టరీస్కు సేఫ్టీ మెజర్స్ కానీయండి, డాక్యుమెంట్స్ కానీయండి కెమికల్స్ కానీయండి వాటి వివరాలు అన్నీ ఇవ్వమన్నారు· ప్రయివేటు ఎక్స్పర్ట్ ఏజెన్సీ ఇచ్చిన రిపోర్ట్ను ఇంప్లిమెంటు చేయమని చెప్పామని మంత్రిగారు చెప్పారు· దానిమీద మంత్రిగారు సుదీర్ఘమైన సమాధానం ఇచ్చారు· ఈ ప్రమాదభరితమైన టువంటి ఫ్యాక్టరీస్ను ఈ విధంగా కొనసాగించవలసిందేనా? ఎన్ని రోజుల్లో ప్రమాద భయంనుంచి గట్టెక్కిస్తారు? దానికి మీరు తీసుకొనేటటువంటి చర్యలు ఏమిటి?

10·00 శ్రీ టి· శ్రీనివాసయాదవ్:– అధ్యక్షా, డిపార్ట్‌మెంటల్ అధికారులు తనిఖీ చేసిన ఉ· వెంటనే సంబంధిత ఇండస్ట్రీల మీద కేసు పెట్టడం జరుగుతుందని తెలియ చేస్తున్నాను· దోషులను ప్రాసిక్యూట్ చేయటానికి చట్టం ఉందని గౌరవ సభ్యులకు తెలియ చేస్తున్నాను· ఈ ప్రమాదకరమైన ఇండస్ట్రీల మీద ఒక అవగాహన కల్పించే నిమిత్తం ఈ మధ్య కాలంలో సేఫ్టీ కమిటీలు అక్కడ ట్రైనింగ్ కేంప్‌లు నిర్వహించటం జరిగింది· అక్కడ ఉన్నటువంటి ఇండస్ట్రీస్ కార్మికులను కనిస అవగాహన కుదిర్చే విధంగా ఈ చర్యలు చేపట్టడం జరుగుతోందని తెలియచేస్తున్నాను·

శ్రీ జి· బాబూరావు (చీపురుపల్లి):– 83 అతి ప్రమాదకరమైన కర్మాగారాలు ఉన్నాయని మంత్రిగారు అన్నారు· వాటిలో చర్మశుద్ధి కర్మాగారాలు ఉన్నాయా, లేదా? అతి ప్రమాదకరమైన జంతువుల చర్మాలను తీసుకువచ్చి వివిధ రకాలైన పవర్‌ఫుల్ యాసిడ్‌లలో వాటిని కలిపి చేస్తున్నారు· అందువలన అక్కడ పనిచేసే కార్మికులు వివిధ ఇబ్బందులకు గురవుతున్నారు· తమిళనాడులో లెదర్ ట్రైనింగ్‌పై సుప్రీంకోర్టు ఆంక్షలు విధించింది· పొల్యూషన్ ప్లాన్ ఉంటేనే ఈ కర్మాగారాలను తెరవాలని సుప్రీంకోర్టు ఆర్డర్ ఇచ్చింది· అటువంటి పద్ధతిని ఇక్కడ కూడా పాటించేటట్లు చేస్తారా?

శ్రీ టి· శ్రీనివాసయాదవ్:– చర్మ కర్మాగారాలను ఇందులో గుర్తించలేదు· గౌరవ సభ్యులు సుప్రీంకోర్టు ఆర్డర్‌ను, ఇతర రాష్ట్రములలో జరుగుతున్న విషయాలను నా దృష్టికి తేవటం జరిగింది· పరిశీలిస్తాము·

శ్రీ జి· మల్లేష్ (ఆసిఫాబాద్):– అధ్యక్షా, మంత్రిగారు 83 కర్మాగారాలు ప్రమాదకర స్థితిలో ఉన్నాయని అన్నారు ఎన్ని కర్మాగారాలు మీరు తిరిగారు? దీనికి సేఫ్టీ కమిటీలను సెంట్రల్ గవర్నమెంట్ వారు ఇస్తున్నారా? నాకు తెలిసిన విషయం ఏమంటే ఈ సేఫ్టీ కమిటీలు సెంట్రల్‌వి అయినా, స్టేట్‌వి అయినా వారు తనిఖీకని వచ్చి గెస్ట్ హౌస్‌లలో పార్టీలు తీసుకొని వెళతారు· ఒక కార్మికునిగా నేను చెబుతున్నాను· రెస్క్యూ కేంప్స్ కూడా ఉంటాయి· ప్రమాదకరమైన కర్మాగారాలలో జరిగే ప్రమాదాలలో మీరు ఈ రెస్క్యూ కేంప్స్‌ను ఏమైనా వినియోగించారా?

శ్రీ టి· శ్రీనివాసయాదవ్:– కార్మికులను, మేనేజ్‌మెంట్‌కు సేఫ్టీకి సంబంధించి ఒక అవగాహన కుదిరే విధంగా సేఫ్టీ కేంప్స్‌ను నిర్వహించిన పరిస్థితి గతంలో శ్రీకాకుళం, ఫ్లోరైడ్ బాధితులలోనే కాకుండా వివిధ జిల్లాలలో తలపెట్టినప్పుడు నేను కూడా ఈ ప్రోగ్రామ్‌లో పార్టిసిపేట్ చేశాను· గౌరవ సభ్యులు చెప్పిన దానిని దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో ఈ సేఫ్టీ కాన్సెప్ట్‌ను ముందుకు తీసుకువచ్చే విధంగా చేయటానికి ప్రయత్నిస్తాను· ప్రత్యేకించి ఈ ఆన్ స్మెడ్ ఎమర్జన్సీ ప్లాన్స్, ఆఫ్ సైడ్ ఎమర్జన్సీ ప్లాన్స్ తయారుచేసి తగిన సూచనలు ఇవ్వటం జరుగుతుంది·

శ్రీ పి· పురుషోత్తమరావు (నిర్మల్):– కర్మాగారాలలో పనిచేసే కార్మికులు ప్రమాదవశాత్తు వికలాంగులయినప్పుడు చట్టప్రకారం వారికి రావలసిన కాంపెన్‌సేషన్ వారికి

రానీయకుండా మేనేజ్‌మెంట్ కొన్ని యూనియన్స్‌తో చేతులు కలిపి చట్టంలో ఉన్న లొసుగుల ఆధారముగా అక్రమాలు చేయటం జరుగుతోంది· ఏది ఏమైనప్పటికీ కర్మాగారాలలో పనిచేసే వారికి ప్రమాదం జరిగినప్పుడు వారికి అందవలసినది సక్రమంగా అందచేయాలి, ఉద్యోగాలు కూడా కల్పించాలి, వారి భద్రతకొరకు కూడా తగిన చర్యలు తీసుకోవాలి·

శ్రీ టి· శ్రీనివాసయాదవ్:– అధ్యక్ష, కర్మాగారాలలో కానీయండి, కర్మాగారాల బయట కానీయండి ఈ మధ్య కాలంలో చనిపోయిన వారికి ఎక్స్‌గ్రేషియా ఇప్పించటం జరిగింది· వారి కుటుంబ సభ్యులలో ఎవరైనా ఒకరికి ఉద్యోగం కల్పించే విషయంలో కూడా ప్రభుత్వం కృషి చేయటం జరుగుతోంది·

శ్రీ ఎన్· నరసింహారెడ్డి (నల్గొండ):– నల్గొండ జిల్లాలో ఉన్న అనేక రసాయనిక ఫ్యాక్టరీలు తమ ఫ్యాక్టరీలనుండి వచ్చే వ్యర్థ రసాయనాలను క్రిందనే పారబోస్తున్నారు· అందువలన అనేక గ్రామాలు కలుషితమవుతున్నాయి· ఈ విషయమై నేను ప్రభుత్వానికి అనేక మార్లు వ్రాతపూర్వకంగా తెలియచేసాను· ఇంతవరకు ఎటువంటి చర్యా తీసుకోలేదు· ఈ విషయంలో ఏమైనా చర్యలు తీసుకుంటారా?

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– ప్రమాదం జరిగిన ఫ్యాక్టరీలో వాస్తవాలను తెలుసుకోవ టానికి కాంట్రాక్ట్ లేబరర్స్ అబొండెన్స్ రిజిస్టర్, కార్మికులు ఎప్పటినుండి పనిచేస్తున్నారు, ఎంతమంది పనిచేస్తున్నారు వంటి వివరాలు తెప్పించాలి· నవంబర్, 1996లో జరిగిన ప్రమాదంవల్ల ఇద్దరు కార్మికులు చనిపోవం జరిగింది· దాని తరువాత డిపార్ట్‌మెంట్ 14 నోటీసులను గవర్నమెంట్‌కు ప్రాసిక్యూషన్‌కొరకు పంపటం జరిగింది· అవి విత్‌డ్రా చేయటం జరిగింది· సెప్టెంబర్ 14, 1997లో జరిగిన ప్రమాదం తరువాత కూడా కొన్ని డిపార్ట్‌మెంట్‌లు ఇన్‌స్పెక్షన్ చేసేవరకు కూడా ఎవరూ ఎటువంటి ఇన్‌స్పెక్షన్లు చేయకూడదని ఇక్కడనుండి టెలిఫోన్ చేయటం జరిగింది· ఈ రికార్డ్స్ అన్నీ మీ టేబుల్ మీద పెట్టాలని కోరుతున్నాను·

శ్రీ ఎమ్· ఆంజనేయులు (పెందుర్తి):– అధ్యక్ష; హెచ్·పి·సి·ఎల్· గురించి అనేకమంది అనేక విషయాలు చెబుతున్నారు· అది నా నియోజకవర్గంలోనే ఉన్నది· ఆ విషయాలు నేను అడగదలచుకోలేదు··ఆన్ స్పెడ్ ఎమర్జన్సీ ప్లాన్స్, ఆఫ్ సైడ్ ఎమర్జన్సీ ప్లాన్స్ సబ్‌మిట్ చేస్తున్నామని చెబుతున్నారు· నాకు తెలిసినంతవరకు ఏ డిస్ట్రిక్ట్‌లో కూడా ఇంతవరకు కేంద్ర ప్రభుత్వ ఆదేశాలమేరకు ఎటువంటి క్రైసిస్ గ్రూప్స్ ఫామ్ చేయలేదు· దినికి ఛైర్మన్‌గా కలెక్టర్ ఉంటాడు· ఈ గ్రూప్స్ ఫామ్ చేయటానికి ప్రభుత్వం ఒక జి·ఓ·ను ఇవ్వాలి· నాకు తెలిసినంతవరకూ ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం జి·ఓ·ను ఇవ్వలేదు· రాష్ట్రంలోని ఏ జిల్లాలో యాక్సిడెంట్స్ జరిగినా తీసుకొనే ఆన్ స్పెడ్ ప్లాన్స్‌కు గాని, ఆఫ్ సైడ్ ప్లాన్స్‌కు గాని మీరు ఇంతవరకు నోటిఫికేషన్ ఇవ్వలేదు· ఇంకో విషయం ఏమంటే మీరు ఇండిపెండెంట్ ఏజన్సీ గురించి చెబుతున్నారు· మీ ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టర్లకు వీటి గురించి సరైన అవగాహన లేదు· అయినప్పటికీ వారు మాత్రమే వీటిని స్క్రూటినైజ్

చేస్తున్నారు· కాని ఇంతవరకు ఒక ఇండిపెండెంట్ ఏజన్సీని ఏర్పాటుచేసి అన్ స్కెడ్ ప్లాన్స్ గాని, ఆఫ్ స్కెడ్ ప్లాన్స్‌గాని స్క్రూటినైజ్ చేయాలని ఆలోచించలేదు· 60 మంది చనిపోయిన తరువాతే మంత్రిగారు ఇంత సింపాదిగా సమాధానం చెబితే ప్రజలు క్షమించలేరని చెబుతున్నాను· మీకు పటిన్నింటినీ స్క్రూడ్ చేయటానికి ప్రాపర్ మెషినరీ లేదు· ఇప్పటికైనా ఇండిపెండెంట్ ఏజన్సీని ఏర్పాటుచేస్తారా? చట్టపరంగా క్వైసిస్ గ్రూప్స్ ప్రతి జిల్లాలో నెలకొల్పుతారా?

శ్రీ టి· శ్రీనివాసయాదవ్:– గౌరవసభ్యులు వారి జిల్లాలో, వారి నియోజకవర్గంలో జరిగిన విషయాన్ని ఎంతో బాధతో చెబుతున్నారు· మేము కూడా మా బాధను, ఆవేదనను వ్యక్తం చేయడమే కాకుండా అక్కడ యాక్సిడెంట్ జరిగిన వెంటనే తగినరీతిలో స్పందించాము· అదే విధంగా అన్ స్కెడ్ ఎమర్జన్సీ ఫ్లాన్స్‌గాని, ఆఫ్ స్కెడ్ ఎమర్జన్సీ ప్లాన్స్‌గాని తప్పకుండా అధికార యంత్రాంగం పరిశీలన చేసిన తరువాత ఆర్డర్స్ ఇవ్వటం జరుగుతుంది· వారు చేసిన సూచనను కూడా తప్పకుండా పరిశీలిస్తాము·

మహబూబ్‌నగర్ జిల్లాలోని కొత్త చెరువుకు గండి

2–

*6786– సర్వశ్రీ పి· జనార్ధన్‌రెడ్డి, ఎం· కోదండరెడ్డి (ముషీరాబాద్), డి·ఎల్· రవీంద్రారెడ్డి (మెదుకూరు), ఎన్· వరదరాజులురెడ్డి (హుజూర్‌నగర్), డి·ఎస్· రెడ్యానాయక్, కె·ఆర్· సూరేష్‌రెడ్డి (బాలకొండ), డి· నాగేందర్:– పంచాయతీరాజ్ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) మహబూబ్‌నగర్ జిల్లా, అలంపూర్ మండలంలోగల క్యాతూర్ గ్రామంలోని కొత్త చెరువు గట్టుకు 1995లో గండిపడిన విషయం వాస్తవమేనా;

(ఆ) ఆ గండి కారణంగా దాదాపు 100 ఎకరాల ఆయకట్టు భూమికి నీరు లభించని విషయము, తక్కశిల, శేరుపల్లి, మారమునగాల, ప్యగటూరు గ్రామాలు రవాదారి సంబంధాలను కోల్పోయిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, ఆ చెరువు గట్టును పునర్నిర్మించే ప్రతిపాదన ఏదైనా కలదా;

(ఈ) లేనిచో, అందుకుగల కారణములెవ్వి?

పంచాయతీరాజ్ శాఖమంత్రి (డా॥ కోడెల శివప్రసాదరావు):– (అ) అవునండి·

(ఆ) గండిమూలంగా, 70 ఎకరాల ఆయకట్టుభూమి, క్యాతూరుగ్రామం నుండి తక్కశిల, శేరుపల్లి, మరమునగల్ల ప్యాగటూరు గ్రామాల వ్యవసాయ భూముల గుండా వెళ్లే బండ్లదారులు పాడైపోయాయి·

(ఇ) అవునండీ, గండిని పూడ్చే పని జరుగుతున్నది· దీనిని త్వరలోనే పూర్తి చేయడం జరుగుతుంది·

(ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లా, ఆలంపూరు మండలం, క్యాతూరు గ్రామంలోని చెరువుకు 1995లో గండ్లు పడ్డాయి· సుమారు వంద ఎకరాలు ఈ చెరువు క్రింద సాగవుతోంది· 1995 నుండి ఇంకా మరమ్మత్తు జరుగుతోందని అంటే ఏమిటర్థం? ఎన్ని రోజులలో పూర్తి చేస్తారు? దీని మరమ్మత్తులకు శాంక్షన్ చేసిన ఏమౌంట్ ఎంత?

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:– అధ్యక్షా, ఈ క్యాతూరు చెరువు పురాతనమైనది· దీనికి 125 ఎకరాల ఆయకట్టు ఉంది· దీనిని రాజోలిబండ డైవర్షన్ స్కీమునుండి ఫీడౌట్ చేయడానికి డిజైన్ చేశారు·· ·

మిస్టర్ స్పీకర్:– ఎప్పటిలోగా పూర్తి చేస్తారో చెప్పండి·

డాక్టర్ కోడెల శివప్రసాదరావు.– జన్మభూమి కార్యక్రమం క్రింద ప్రజలు రెండు లక్షల రూపాయలు ఇవ్వడానికి ముందుకొచ్చారు· జనవరి, 1998 లోపల పూర్తిచేస్తాము·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, అన్నింటికి జన్మభూమే మందు అంటే ఎలా? వారు సన్నకారు రైతులు· ఎలా ముందుకొస్తారు? ప్రతి దానికి జన్మభూమి క్రింద చెపట్టమంటే ప్రభుత్వం ఎందుకు? అక్కడి వారంతా పేద హరిజనులు, గిరిజనులు· వారు రెండు లక్షలు ఇవ్వమంటే ఎలా ఇస్తారు? ప్రభుత్వం మూడు లక్షల రూపాయలు ఖర్చు చేయలేదా?

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:– అధ్యక్షా, ప్రజలు ముందుకొస్తున్నప్పుడు వారికెందుకు బాధ? మీరు చేయరు· చేసేవారిని చేయనివ్వరు·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– హైదరాబాదులో జిందా తిలిస్మాత్ కర్మాగార ముంది· జిందా తిలిస్మాత్ సర్వరోగ నివారిణి· ప్రతి దానికి దానిని మందుగా వాడతారు· కోట్లాది రూపాయలు ఎన్నో ప్రాజెక్టుల మీద ఖర్చు చేస్తున్న ప్రభుత్వం మూడు లక్షలు ఖర్చు పెట్టలేదా? 1995 లో గండి పడింది· ఇప్పటివరకు చేయకపోతే ఎలా? ఈ ప్రభుత్వానికి సిగ్గు ఉన్నట్లయితే ఆ పనీ పూర్తి అయ్యేది· ఈ ప్రభుత్వానికి సిగ్గులేదు· ప్రజలు ఎవరు ముందుకొస్తున్నారు? వారు వచ్చి·నాకు రిప్రజెంట్ చేశారు మమ్మల్ని డబ్బు ఇవ్వమని ప్రభుత్వం చెప్పింది· మా ఆస్తులను అమ్ముకొని డబ్బు ఇవ్వవలసి వస్తుందని చెప్పారు·

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:– అధ్యక్షా, అది పురాతనమైన ట్యాంకు. వర్షాల వల్ల గండ్లు పడ్డాయి. అయకట్టు 125 ఎకరాల నుండి 70 ఎకరాలకు తగ్గిపోయింది. మేము చేస్తామని ప్రజలు ముందుకొచ్చారు. దానికి రెండు లక్షలు కేటాయించి జనవరి నాటికి పూర్తి చేస్తామని మనవిచేస్తున్నానను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, వెనుకబడ్డ తెలంగాణా ప్రాంతంలో మహబూబ్ నగర్ జిల్లా చాలా వెనుకబడిన జిల్లా....

మిస్టర్ స్పీకర్:– జనవరి, 1998 లోపల పూర్తి చేస్తామంటున్నారు కదా.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, 1995లో గండి పడితే ఇంతవరకు పూర్తి చేయకుంటే ఎలా?

Mr.Speaker:- It has been assured by the Minister that it would be completed by January, 1998.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అక్కడి ప్రజలు పేద వారు. వారు ఎలా ముందుకొస్తారు?

మిస్టర్ స్పీకర్:– వచ్చినా రాకపోయినా జనవరిలోగా కంప్లీట్ చేస్తామని ప్రభుత్వం చెబుతోంది కదా.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, ప్రజలెవరు ముందుకొచ్చారో చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్:– కోదండరెడ్డిగారూ....

శ్రీ ఎం. కోదండరెడ్డి:– అధ్యక్షా, మన రాష్ట్రంలో కొన్ని సంవత్సరాలనుండి మహబూబ్‌నగర్ జిల్లా కరువుకు గుర్తై ఇబ్బంది పడుతోంది. మంత్రిగారు మాట్లాడుతూ ఆ చెరువు మరమ్మత్తులకొరకు జన్మభూమి క్రింద చేపట్టడానికి ప్రజలు ముందుకొచ్చారంటున్నారు. ఆ చెరువు క్రింద వంద ఎకరాలు సేద్యం చేయవచ్చు. అక్కడ అంతా సన్న, చిన్నకారు రైతులున్నారు. జన్మభూమి క్రింద చేస్తామని ప్రచారం చేసుకుంటున్నారు తప్ప మాకు అందిన సమాచారం మేరకు ప్రజలు ఎవరూ ముందుకు రావడం లేదు. కాబట్టి ప్రభుత్వమే దానిని ప్రయారిటీ మీద పూర్తిచేయాలి. జన్మభూమి కార్యక్రమం క్రింద కాకుండా ప్రభుత్వం తన నిధులను వెచ్చించి పూర్తిచేయమని చెప్పండి.

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:– అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లా వెనుకబడిన ప్రాంతమని అందరికీ తెలుసు. అక్కడి ప్రజలు పనుల నిమిత్తం వలస వెళుతున్నారు. అందుకే ప్రభుత్వం ఉపాధి హామీ పథకం క్రింద పనులు చేయడానికి సిద్ధంగా ఉంది.

జన్మభూమి కార్యక్రమంలో దళారుల బెడద ఉండదు కాబట్టి ఆ కార్యక్రమం క్రింద జనవరి, 1998 లోగా పూర్తి చేస్తామని మనవిచేస్తున్నాను·

శాశ్వత కుల ధృవీకరణ పత్రములను జారీచేయుట

3–

*6417– సర్వశ్రీ సి· కృష్ణయాదవ్ (పామాయత్‌నగర్), జి· విజయ రామారావు (గజ్వేల్), ఆర్· చంద్రశేఖరరెడ్డి, చింతల రామచంద్రారెడ్డి (వాయల్పాడు), శ్రీమతి కె· ప్రతిభాభారతి:– రెవిన్యూ శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కుల, ఆదాయ, నివాస ధృవీకరణ పత్రములను ఒకే 'ఫారము'పై ఏక కాలంలో జారీచేయుటకు ఏమైనా చర్యలను తీసుకుంటున్నారా;

(ఆ) తాజా ధృవీకరణ పత్రమును సమర్పించమని అభ్యర్థులను కోరుటకు బదులుగా జీవితకాలానికి ఒకేసారి కుల ధృవీకరణ పత్రమును జారీచేయాలను ప్రతిపాదన ఏదైనా కలదా?

రెవిన్యూ శాఖామంత్రి (శ్రీ టి· దేవేందర్‌గౌడ్):– (అ) 1996–97 విద్యా సంవత్సరం నుండి షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలు, వెనుకబడిన తరగతుల అభ్యర్థులకు జన్మస్థలం, పుట్టిన తేదీ, కులం మొదలగు వివరాలతో శాశ్వత, సమగ్ర కుల ధృవపత్రాలను జారీచేసే విధానాన్ని ప్రభుత్వం, 14·3·1996 తేదీగల రెవిన్యూ (సర్వీసులు·3) శాఖ ఎంఎస్·నెం·272 జీ·ఓ· ద్వారా ప్రవేశపెట్టింది·

(ఆ) అవునండీ· శాశ్వత, సమగ్ర కుల ధృవపత్రం అనేది జీవితకాల ధృవపత్రం·

శ్రీ సి· కృష్ణయాదవ్:– అధ్యక్షా, 1996లో ఈ జీ·ఓ· ఇచ్చారు· క్యాస్ట్, నేటివిటీ, ఇన్‌కం సర్టిఫికేట్లు బీ·సి·, ఎస్·సి·, ఎస్·టీ· వారికి జీవితకాలం ఉపయోగపడతాయని మంత్రిగారు చెప్పారు· మార్చి, 1996 నుండి ఇప్పటివరకు ఈ సర్టిఫికేట్ల మీద ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి? ఎన్ని సర్టిఫికేట్లు జారీచేశారు? ఆ సర్టిఫికేట్లు తీసుకొని యూనివర్శిటీలు, కాలేజీలకు వెళితే అవి చెల్లవని, సెపరేట్‌గా సర్టిఫికేట్లను తీసుకోవాలని వారు చెప్పడం జరుగుతోంది· ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను యూనివర్సిటీల వారు, కాలేజీల వారు పట్టించుకోవడం లేదు· ప్రభుత్వం ఇంతవరకు ఎన్ని సర్టిఫికెట్లు ఇచ్చింది, ఎన్ని విజ్ఞప్తులు వచ్చాయి, ఆ సర్టిఫికెట్లు ఎన్ని రోజుల లోపల ఇస్తారో తెలుపమని కోరుతున్నాను·

శ్రీ టి· దేవందర్‌గౌడ్:– అధ్యక్షా, ఈ జీ·ఓ· ఇచ్చిన తరువాత రాష్ట్రంలో 4,22,451 మంది పర్మనెంట్ క్యాస్ట్ సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది· గౌరవ సభ్యులు చెప్పినట్లు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పర్మనెంట్ సర్టిఫికెట్ల మీద సరియైన అవగాహన

లేకుండా అక్కడక్కడ కొన్ని కొత్తగా వచ్చిన ఇన్‌స్టిట్యూషన్స్ వారు సెపరేట్‌గా సర్టిఫికెట్లు తీసుకురమ్మని అడుగుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. దానిని బట్టి మేము అన్ని డిపార్ట్‌మెంట్లు వారికి ఈ పర్మనెంట్ సర్టిఫికెట్ల గురించి ఆదేశాలు పంపించడం జరిగింది.

10.20 ఉ. అదే విధంగా సెంట్రల్ గవర్నమెంట్‌కు కూడా అడ్వైస్ చేస్తున్నాం. ఈ పర్మనెంట్ సర్టిఫికెట్ సిస్టం మన రాష్ట్రంలో ప్రవేశపెట్టాం గనుక దానిని ఆథంటిక్‌గా యాక్సెప్ట్ చేయాలని వారికి వ్రాశాం. అప్లై చేసిన 30 రోజులలోపల సర్టిఫికెట్స్‌ను జారీ చేసే విధంగా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశాం.

Dr. G. Vijaya Rama Rao:- Sir, it is a very good decision of the Government. Generally, there is inordinate delay in issuing Caste Certificates and Nativity Certificates. These Certificates have to be issued by the Competent Authority. Here the question is whether the Government is issuing clear-cut instructions to the concerned Competent Authority as to the time, say 15 days or 20 days, within which the certificates be issued. If not, I request to fix a time limit for issuing certificates, to avoid any such delays hereafter.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు తెలియచేసినట్లు యిది చాలా ఇంపార్టెంట్ డెసిషన్. దీని మూలంగా చాలామంది అనేక పర్యాయాలు కుల ధృవీకరణ పత్రాల కోసం ప్రతి సందర్భంలో హౌసింగ్‌కు గాని, లేదా యితర లోన్లకు సంబంధించి గాని, విద్యాసంస్థల్లో చేరాలన్నాగాని. ప్రతిసారి ఆఫీసుల చుట్టూ తిరగవలసివచ్చేది. శాశ్వత కుల ధృవీకరణ పత్రాలను జారీచేసే విధానం తమిళనాడులో విజయవంతం అయిన తరువాత మన ప్రభుత్వం అధికారులను అక్కడికి పంపించి, స్టడీ చేసిన తరువాత మన రాష్ట్రానికి అనుకూలంగా విధానాన్ని ఏర్పాటుచేసి, కుల ధృవీకరణ పత్రాలకోసం పదేపదే ఎం.ఆర్.ఓ. ఆఫీసుల చుట్టూ తిరగడాన్ని అవాయిడ్ చేశాం. గౌరవ సభ్యులు చెప్పినట్లు సింప్లిఫైడ్ టెక్నిక్‌ను స్వీకరించే చేశాం. సర్టిఫికేట్ కోసం అప్లై చేసిన 30 రోజుల లోపు వాటిని జారీ చేయవలసిందిగా అధికారులకు ఆదేశాలు జారీచేశాం.

శ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి :- అధ్యక్షా, while I am appreciating the decision, I wish to suggest to the Government. ఏవయినా యింటర్వ్యూలుంటే 30 రోజుల కాలయాపనవల్ల నష్టం జరిగే అవకాశం ఉంది. సాంకేతిక రంగం ఎంతో వేగంగా ప్రయనిస్తున్న ఈ కాలంలో, సర్టిఫికేట్స్‌ను జారీచేసే విషయాన్ని ఒక వారం రోజుల్లో పూర్తి చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. కాన్ఫరెన్స్‌ను ఏర్పాటు చేసి ఈ లెఫ్టిస్ట్ కేస్ట్ సర్టిఫికేట్స్‌ను యాక్సెప్ట్ చేయవలసిందిగా సంబంధిత వైస్-ఛాన్సలర్స్‌కు స్టాండింగ్ యిన్‌స్ట్రక్షన్స్ యివ్వాలి. లాస్ట్ టైము దాకా సర్టిఫికేట్లను

తమవద్ద వుంచుకొని తర్వాత చెల్లవని రిటర్న్ చేసిన సందర్భాలు కూడా వున్నాయి· దీనికి సంబంధించి యూనివర్శిటీ వైస్–ఛాన్సలర్స్‌కు క్లియర్‌గా యిన్‌స్ట్రక్షన్స్ యివ్వాలని కోరుతూ, సర్టిఫికేట్స్ యిస్యూ చేసే విషయానికి సంబంధించి 30 రోజులకు బదులు గరిష్ఠంగా ఒక వారం రోజుల లిమిట్‌ను పెట్టాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను·

శ్రీ సింతల రామచంద్రారెడ్డి:– అధ్యక్షా, శాశ్వత కుల ధృవీకరణ పత్రాలను జారీ చేసే విధానాన్ని ప్రభుత్వం మంచి ఉద్దేశ్యంతో ఏర్పాటు చేయడం జరిగింది· శాసనసభ్యునిగా నా అనుభవం ఏమిటంటే, ఈ విషయంలో మండల హెడ్ క్వార్టర్స్‌లో చాలా జాప్యం జరుగుతోంది· కాలేజ్ సర్వీసు కమీషన్‌కు గాని, లేదా యూనివర్సిటీ అధికారులకుగాని సర్టిఫికేట్‌ను టైము లోపల హ్యాండ్‌ఓవర్ చేయకపోతే విద్యార్థులు దెబ్బతింటారు· కుల ధృవీకరణ పత్రాలను ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామును పెట్టి వీలైనంత త్వరగా వాటిని యిస్యూ చేసేందుకు సంబంధిత ఎం·ఆర్·ఓ·లకు ఆదేశాలు జారీ చేయవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అధ్యక్షా, కులానికి సంబంధించి జీవితాంతం వరకు సర్టిఫికేట్‌ను యివ్వడం కోసం ప్రభుత్వం నిర్ణయించినది· యిది మంచిదంటే మంచిదని అందరూ ప్రశంసిస్తున్నారు· మీద్వారా మంత్రిగారిని ఒక క్లారిఫికేషన్ అడుగుతున్నాను· కులాంతర వివాహాలు జరగాలని, క్యాస్టే కులతత్వం నశించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కులాంతర వివాహాలను ప్రోత్సహిస్తున్నాయి· అధ్యక్షా, పర్మనెంట్‌గా ఒక సర్టిఫికేట్ యిచ్చి, ఆ కులంలోనే బండిగా వుండాలని శాశ్వతీకరించడం ఏవిధంగా మంచిదో అర్థం కావడం లేదు· విద్యాసాగరరావు విద్యాసాగరరావు కులంలోనే వుండాలి, దేవేందర్‌గౌడ్ దేవేందర్‌గౌడ్ కులంలోనే వుండాలంటే ఎలా? కులాంతర వివాహాలను చేసుకున్న వారికి ఏ కులం సర్టిఫికేట్ యిస్తారో?

శ్రీ జి· దేముడు (చింతపల్లి):– అధ్యక్షా, శాశ్వత కుల ధృవీకరణ పత్రాలను జారీ చేయడం చాలామంది విధానమని నేను ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను· అయితే యిందులో రెండు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి· ఎస్·సి·, ఎస్·టి· సర్టిఫికేటు ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం యిచ్చినా, బోగస్ సర్టిఫికేట్లు కూడా పుట్టుకొస్తున్నాయి· బోగస్ సర్టిఫికేట్స్‌ను అరికట్టేందుకు ఏవయినా చర్యలు తీసుకున్నారా? యూనివర్సిటీల్లో, కాలేజీలలో ఒరిజినల్స్ అడుగుతున్నారు· ఒరిజనల్స్ యిస్తే మిగతా సందర్భాల్లో యిబ్బంది పడవలసివస్తోంది· అవసరమయినపుడు ఒరిజనల్స్‌ను చూపించి, ట్యాక్షీలను సబ్‌మిట్ చేస్తే వాటిని యాక్సెప్ట్ చేసే విధంగా ఆదేశాలు జారీ చేయవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను·

శ్రీ జి· మల్లేష్:– అధ్యక్షా, శాశ్వత కుల ధృవీకరణ పత్రాలను జారీ చేయడం మంచిదే· అయితే త్వరితగతిన అమలు జరగాలని కోరుతున్నాను· మీద్వారా మంత్రిగారికి మనవిచేసేదేమంటే 'ఆరె' కులానికి సంబంధించిన వారికి కుల ధృవీకరణ పత్రాలు యివ్వడం లేదు· దీనికి సంబంధించి బి·సి· వెల్ఫేర్ కమీషనర్‌కు కూడా రిపోర్టును యివ్వడం జరిగింది·

మంత్రిగారి దృష్టికి, ప్రభుత్వం దృష్టికి ఈ సమస్యను తీసుకురావడం జరిగింది. అసిలాబాదు, నిజాంబాదు, కరీంనగర్ జిల్లాల్లో వున్న 'ఆరె' కులాలవారికి కుల ధృవీకరణ పత్రాలను యిప్పిస్తారా? మంత్రిగారిని తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎ.జె.వి. బుచ్చిమహేశ్వరరావు (అల్లవరం):– శాశ్వత కుల ధృవీకరణ పత్రాలను జారీచేయడం అభినందనీయం. అయితే యిందులో కొన్ని కోర్టు యిబ్బందులు కూడా వున్నాయనే విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందా లేదా అని మీద్వారా అడుగుతున్నాను. కుల ధృవీకరణ పత్రాలను జారీచేసేటపుడు, కులాలను సక్రమంగా గుర్తించి, ఎం.ఆర్.ఓ.లు కరెక్టుగా వ్యవహరించే విధంగా చూడవలసిందని కోరుతున్నాను.

శ్రీ టి. భద్రయ్య (పాలకొండ):– క్యాస్టు సర్టిఫికేట్‌ను యిస్యూ చేసేటపుడు సాధారణంగా ఒరిజినల్‌ను అభ్యర్థికి యిచ్చి మరొకటి (డూప్లికేట్) అధికారులు తమ రికార్డులో వుంచుకుంటారు. అవసరమయినపుడు జిరాక్స్ కాపీలను ప్రొడ్యూస్ చేస్తే వాటి మీద యిద్దరి పెద్ద మనుషులచేత అటెస్టేషన్ చేయించమని యిన్‌సిస్టు చేస్తున్నారు. చాలా మంది చెప్పినట్టుగా, ఏదయినా ఉపాధి అవకాశం వచ్చినపుడు, ఎంసెట్ వ్రాసేటప్పుడో లేదా యింజినీరింగ్ స్టడీస్ చేయాలనుకున్నపుడో ఒరిజినల్స్ కోసం అధికారులు యిన్‌సిస్టు చేస్తున్నారు. అవసరం వుండి మళ్లీ అప్లై చేస్తే, రెవిన్యూ అధికారులు డూప్లికేట్‌ను జారీ చేయడం లేదు. జిరాక్స్ కాపీలను కూడా అటెస్టేషన్ చేయించుకరమ్మని అడుగుతున్నారు. ఒకసారి సర్టిఫికేట్‌ను జారీచేసిన తర్వాత అది లైఫ్‌లాంగ్ వ్యాలిడ్ అని రాష్ట్రంలో వున్నటు వంటి అన్ని యిన్‌స్టిట్యూట్‌లకు తెలియపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:– అధ్యక్షా, గౌరవ సభ్యులు ఒక టైమ్‌బౌండ్ ప్రోగ్రాము పెట్టమని చెప్పారు. అప్లికేషన్‌ను రిసీవ్ చేసుకున్న 30 రోజుల లోపు సర్టిఫికేట్‌ను జారీ చేయమని అధికారులకు చెప్పాం. అయితే చాలావరకు ఒక వారం రోజుల లోపే జారీ చేయడం జరుగుతోంది. యిది జీవితాంతం వుండే సర్టిఫికేట్ కాబట్టి కొంచెం జాగ్రత్తగా వెరిఫికేషన్ చేసి జారీ చేయవలసి వుంటుంది. అప్లై చేసుకున్న రోజునే మీకు ఫలానా తేదీనాడు సర్టిఫికేట్ యిస్తామని చెప్పి ఆ డేట్‌ను ఒక రిసీట్‌పై కనబరుస్తూ దానిని సంబంధిత వ్యక్తికి యివ్వాలని చెప్పాం. ఎకనాలెడ్జ్‌మెంట్ వుంటే అందులో కూడా ఈ విషయాలను తెలియజేయాలని కోరాం. ఆవిధంగా ఆ విషయంలో ఎటువంటి యిబ్బందులు లేకుండా వుండాలని ప్రభుత్వం పకడ్బందీగా చర్యలు తీసుకుంటోంది.

బి.జె.పి. సభ్యులు విద్యాసాగర్‌రావుగారు మాట్లాడుతూ, కులాలకు పర్మనెంట్ సర్టిఫికేట్స్ యిస్తున్నారా, యివేమిటని అడిగారు. మన సమాజంలో వున్న కులవ్యవస్థను ఎవ్వరూ కాదనలేరు. వుయ్ రికగ్నైజ్ యిట్. సమాజంలోని కులాలను ఆధారంగా చేసుకొని చాలా స్కీములను పెడుతున్నాం. ప్రతి కులానికి కొన్ని స్కీములున్నాయి. వీటి కోసం ఒక ధృవీకరణ పత్రం యివ్వవలసిన అవసరం వుందని ఈ పద్ధతిని పెట్టడం జరిగింది.

10·30 ఉ· | క్యాస్టును మార్చుకునేవారు సహజంగా చాలా తక్కువ మంది వుంటారు; చాలా తక్కువ కేసులు ఉన్నాయి· కులాంతర వివాహాలు చేసుకున్నప్పటికీ వారికి తగినట్టు ఒక ప్రొసీజరు వుంది· ఈ విధంగా ఇవ్వాలని వుంది· అందులో ఎలాంటి కన్‌ఫ్యూజన్ లేదు· ఎవరు కూడా మార్చుకోలేదు; అలా జరుగుతోంది· ఎకనమిక్ ఏక్విటీస్‌కు మాత్రమే కొన్ని సదుపాయాలు కలుగచేశాము· అందుకు వాటిని పొందడానికి వీలు కలుగుతుందని మీద్వారా తెలియచేస్తున్నాను· శ్రీ జి· మల్లేశంగారు అరె కులాల వారి గురించి అడిగారు· అది వెరిఫై చేస్తాను·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యం ఏమిటి? కులాంతర వివాహాలను ప్రోత్సహించే ఆలోచన వుందా? కులాంతర వివాహం చేసుకున్న వారికి మీరు ఏ సర్టిఫికేట్ ఇస్తారు? ఏ ప్రాతిపదిక మీద ఇస్తారు? మంత్రిగారు ఏదో ఒక వ్యక్తి కేసు వుంటుందని, చాలా తక్కువ అని అంటున్నారు· కులాంతర వివాహం చేసుకున్న వారికి ప్రభుత్వం యిచ్చే రూ· 500, రాయితీలు పొందడానికి నా కాన్‌స్టిట్యూయెన్సీలో ప్రజలు తిరిగి పోతున్నారు· వారికి పిల్లలు పుట్టారు; వారికి పెండ్లిళ్లు కూడా అయ్యే పరిస్థితి వచ్చినా మీరు ఇచ్చే డబ్బు యివ్వలేదు· ఏఫీలేవు; నామమాత్రంగా వున్నాయని మంత్రిగారు అంటున్నారు కాని అది వాస్తవం కాదు· కులాంతర వివాహాలు జరుగుతున్నాయి· వందలు వేల సంఖ్యలో జరుగుతున్నాయని మనవిచేస్తున్నాను· దీనిని ఎంకరేజ్ చేయడానికి మీరు తీసుకున్న చర్య ఏమిటి? వారికి సర్టిఫికేట్ ఏ విధంగా ఇస్తారు?

శ్రీ టి· దేవేందర్‌గౌడ్:– మ్యారేజ్ చేసుకున్న వారికి ఇద్దరిలో ఎవరి కమ్యూనిటీ సర్టిఫికేట్ కావాలంటే ఆ సర్టిఫికేట్ ఇస్తారు·

"బలహీన వర్గాలకు గృహాలు" పథకం

4– *6729– సర్వశ్రీ సిహెచ్· విఠల్‌రెడ్డి, వంకా సత్యనారాయణ (పెనుగొండ), జి· మల్లేష్, సిహెచ్· రాజేశ్వరరావు, జి· దేముడు:– గృహ నిర్మాణ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) "బలహీన వర్గాలకు గృహాలు" పథకం క్రింద ప్రభుత్వం 1995–96 సంవత్సరంలో హైదరాబాద్ జిల్లాలో కనీసం ఒక్క గృహాన్ని కూడా నిర్మించలేదన్న విషయం, 1996–97 సంవత్సరంలో 13,000 గృహాలను నిర్మించాలన్న లక్ష్యానికి దరిదాపుల్లోకూడా లేని విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, నిరాశాజనకమైన ఈ పని తీరుకుగల కారణములెవ్వి, వ్యవహారములను చక్కదిద్దుటకు ప్రభుత్వం తీసుకున్న చర్యలెవ్వి?

గృహనిర్మాణ శాఖామంత్రి (శ్రీ ఎం· రాజయ్య):– (అ) కాదండీ·

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– 1995–96; 1996–97 సంవత్సరాలలో హైదరాబాదు జిల్లాలో ఎన్ని ప్రాంతాలలో యీ బలహీనవర్గాలకొరకు గృహాలను నిర్మాణంచేశారు. వారి వివరాలు తెలుపండి. లబ్ధిదారుల పేర్లు కూడా చెప్పాలి. లబ్ధిదారుల పేర్లతో ఇచ్చినా కూడా ఇతరులు ఆక్రమించారు. ఆ వివరాలు కూడా తెలుపుతారా?

శ్రీ ఎం. రాజయ్య:– అధ్యక్షా, శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డిగారు 1995–96 లో, 1996–97 లో హైదరాబాదు జిల్లాలో ఒక ఇల్లు కూడా కట్టలేదు అని అడిగారు. ఆ ప్రశ్నకు సమాధానం నేను చెప్పడానికి సిద్ధంగా వున్నాను. 1995–96లో లేటెస్టు ఫిగర్స్ ప్రకారంగా 2,154 ఇళ్లు ఎలాట్‌మెంట్ ఇచ్చాము. ఇందులో కంప్లీట్ అయినవి 795. లబ్ధిదారుల లిస్టు కావాలంటే సెపరేట్ క్వశ్చన్ వేస్తే లిస్టు వారికి సబ్‌మిట్ చేస్తాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– నేను ప్రశ్న స్పష్టంగా అడిగాను. మీరు కాదు అన్నారు. దానికి నేను చెప్పేది ఏమిటంటే, 1995–96; 1996–97 లో ఎన్ని గృహాలు బలహీనవర్గాలకు ఇవ్వడం జరిగింది? ఎన్ని నిర్మాణం చేశారు? రెండవది – లబ్ధిదారులకు చెందకుండా వారి పేరు మీద మధ్యదళారులు కాజేశారు. ఆ వివరాలు సభాసమక్షంలో పెట్టండి. అవినీతి పరులు బయటకు వస్తారు. లబ్ధిదారులకు న్యాయం జరుగుతుంది. నేను అడిగే క్వశ్చన్ అది. దయచేసి, సభాసమక్షంలో ఎప్పుడుపెడతారు?

శ్రీ ఎం. రాజయ్య:– అధ్యక్షా, 1996–97 లో 13 వేల గృహాలలో ఒక్క ఇల్లు కూడా కట్టలేదని చెపితే దానికి 795 గృహాలు కట్టామని చెపుతున్నారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డిగారు ప్రశ్నను స్పష్టంగా చెపుతున్నారు. నేను అడిగిన ప్రశ్న అది కాదు అని అంటున్నారు. ఇదే అని మీరు సమాధానం చెప్పితే ఎట్లా? స్పీకర్ సార్, మీరే నిర్ణయం చేయండి.

శ్రీ ఎం. రాజయ్య:– ప్రశ్నను చదువుతాను – ప్రభుత్వం 'బలహీనవర్గాలకు గృహాలు' పథకం క్రింద 1995–96 సంవత్సరంలో హైదరాబాదు జిల్లాలో కనీసం ఒక్క గృహాన్ని కూడా నిర్మించలేదన్న విషయం, 1996–97 సంవత్సరంలో 13,000 గృహాలను నిర్మించాలన్న లక్ష్యానికి దరిదాపుల్లో కూడా లేని విషయం వాస్తవమేనా? అంటే, ఇది వాస్తవం కాదు అంటున్నారు; ఇళ్లు కట్టగలిగాము లిస్టు కావాలంటున్నారు. అది పెద్ద లిస్టు; చదవాలంటే కష్టం; కావాలంటే గౌరవ సభ్యులకు నేను అందజేస్తాను.

మిస్టర్ స్పీకర్:– లిస్టు పంపించండి వారికి. వారు అడిగేది ఏమిటంటే, ఎవరికి అయితే ఎలాట్‌మెంట్ ఇచ్చారో వారికి లభించలేదు. ఒరిజినల్‌గా పట్టాలున్న వారికి బదులుగా వారు ఉన్నారు.

శ్రీ ఎం· రాజయ్య:– 13 వేలు అంటున్నారు·, అవన్ని ఎల్·ఐ·జి· కింద హౌసెస్‌ను కన్‌వర్ట్ చేసి తీసుకోవడం జరిగింది· ఇప్పటివరకు హౌసెస్‌కట్టాలంటే, మునిసిపల్ కార్పొరేషన్‌లో దీనికి ఒక ప్రాజెక్టును తయారుచేసి పర్మిషన్ తీసుకోవాలి· తీసుకున్న తరువాత నేషనల్ హౌసింగ్ బ్యాంకుకు మేము లోన్‌కొరకు ట్రై చేయాల్సి వుంటుంది· డిలే జరిగింది·

శ్రీ ఎం· కోదండరెడ్డి:– శ్రీ వితల్‌రెడ్డిగారు అడిగిన ప్రశ్న ఏమిటంటే, ఇందులో మొట్టమొదట బెనిఫిషరీస్‌ను నిర్ణయం చేయాలి· నిర్ణయం చేయాలంటే, ప్రభుత్వ భూమిని అయినా, ప్రైవేటు భూమిని అయినా తీసుకుని పట్టాలు యిచ్చిన తరువాత నిర్ణయం అవుతుంది· దాని తరువాత హౌసింగ్ డిపార్ట్‌మెంటు తీసుకుంటుంది· కట్టడానికి లేఅవుట్ తయారుచేయడానికి మునిసిపల్ కార్పొరేషన్‌లోని యు·సి·డి· మూడు డిపార్ట్‌మెంట్ల సమన్వయంతో చేయాలి· హైదరాబాదు నగరంలో పెద్ద ఎత్తున మధ్య దళారీలు ఎవరు అయితే పేదవారు, హానిజనులు, గిరిజనులు కట్టుకోబోయే వాటన్నిటిని కూడా కాజేస్తున్నారు దీనిలో ఒక డిపార్ట్‌మెంటుకూ, ఇంకొక డిపార్ట్‌మెంటుకూ సమన్వయం లేదు· కొన్ని వేల ఇళ్ల మధ్యదళారీలు కబ్జా చేసుకుని వున్నారు· దీనిపై విచారణ జరిపించాలని కోరుతున్నాను· మంత్రిగారి దగ్గర సమాధానం లేదు· అందువల్ల మేము డిమాండు చేస్తున్నాము· దీనిపై సమగ్ర విచారణ జరిపించండి· గతంలో కూడా రెవిన్యూ మినిస్టరుగారిని అడిగాము· దీనిపై హైదరాబాదు సిటీలో ఎస్సెన్‌మెంట్ కమిటీ లేకపోవడం వల్ల లోటుపాట్లు జరుగుతున్నాయని చెపుతున్నాము మొత్తము అన్ని జిల్లాల్లో పెట్టారు కాని హైదరాబాదు నగరంలో పెట్టలేదు· దీనివల్ల యీ దుష్ఫలితాలు వస్తున్నాయి· దీని వల్ల పేదలకు లాభం జరగడం లేదు· ప్రభుత్వం ద్వారా దీనిపై ఎంక్వయిరీ పెట్టించండి·

Sri Asaduddin Owaisi (Charminar):- Speaker, Sir, under the Housing Programme the Government has announced 10% reservation to the minority people. But, so far not even single house has been constructed under this programme for them. In the D.D.R.C. meeting held last month wherein the Hon'ble Minister for Panchayat Raj has participated, I have raised this matter.

శ్రీ ఎం· రాజయ్య:– అధ్యక్ష, కోదండరెడ్డిగారు ప్రశ్న చదివి ఉండకపోవచ్చు· ప్రశ్నలో ఉన్నది ఏమంటే ఒక్క ఇల్లు కూడా కట్టలేదు అంటే అది వాస్తవం కాదు అంటున్నారు· ఒకవేళ లీస్టు కావాలని అడిగి ఉంటే లీస్టు ఇచ్చేవారము·. మా వద్ద వివరాలు ఉన్నాయి· వితల్‌రెడ్డిగారు, ఇతరులు అడిగారు· 1995–96 లో ఒక్క ఇల్లు కూడా కట్టలేదు అంటే వాస్తవం కాదు అంటున్నాను·

మిస్టర్ స్పీకర్:– లబ్ధిదారులకు శాంక్షన్ చేసినవి మధ్యదళారులకు పోతున్నాయి ఎంక్వయిర్రీ చేయించమన్నారు· దానిమీద చెప్పండి·

శ్రీ ఎం· రాజయ్య:– దానిని తప్పకుండా ఎగ్జామిన్ చేసి, లిస్టు ఇస్తాము·

Sri Asaduddin Owaisi:- You please tell me where you have constructed. Not even single house has been constructed. The 10% reservation is not being followed.

Mr. Speaker:- This is pertaining to Hyderabad City and Ranga Reddy Districts.

శ్రీ ఎం· రాజయ్య:– ఈ ఇళ్లు ఇవ్వడంలో గౌరవ సభ్యులు చెప్పినట్లు పర్సంటేజి ఎలాట్ చేయడం జరిగింది· ప్రతి గ్రామంలో కూడా ఎక్కడ మైనారిటీ ఉంటే అక్కడ ఇస్తున్నాము· స్పెసిఫిక్‌గా లిస్టు కావాలంటే తప్పకుండా కన్సిడర్ చేస్తాను·

Mr. Speaker:- You please place the list before the Chair.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, ఈ హౌసింగ్ స్కీమ్ క్రింద ప్రతి జిల్లాకు సంవత్సరానికి 5 వేల ఇళ్లు కట్టాలి· హైదరాబాదులో 13 సంవత్సరాలకు 6,500 ఇళ్లు ఇప్పటివరకూ కట్టాలి· ఆ రకంగా ఇప్పటికీ కట్టలేదని ఒప్పుకుంటున్నారు· ఈ స్కీమ్‌లో చాలా అవకతవకలు జరుగుతున్నాయి· కార్పొరేషన్‌లో యు·సి·డి· నుంచి ప్లాన్ శాంక్షన్ చేసేవారు· ఇప్పుడు కలెక్టర్ వద్దకు తీసుకువస్తున్నారు· అది జాప్యం కావడం వల్ల చాలా వరకూ ఈ హౌసింగ్ స్కీము కార్యకలాపాలు దెబ్బతింటున్నాయి· నా నియోజకవర్గంలోని గౌతమ్ సోన్ కట్టర్స్ అనేది 300 ఇళ్లు కట్టడం మొదలుపెట్టినా, ఈ రోజుకీ పూర్తి చేసుకోలేకపోయింది· నా నియోజకవర్గం కార్వాన్‌లో ఓషివార్డ్‌లో 660 ఇళ్లు శాంక్షన్ అయితే పూర్తి చేసుకోలేకపోయారు· కారణం ఏమంటే 1 ప్లస్ 2, 1 ప్లస్ 1 ప్రకారం ఇవ్వడం వల్ల హైదరాబాదులో చురుకుగా పని జరగడం లేదు· ఇండివిడ్యువల్‌గా ఇవ్వాలని కోరుతున్నాను· పట్టా క్రింద 60 గజాలు, 50 గజాలు లేదా 25 గజాలు చొప్పున అయినా ఇస్తే, ఇండివిడ్యువల్‌గా కట్టుకోడానికి సిద్ధంగా వున్నారు· కాబట్టి 6వేల ఇళ్లు కట్టక పోవడానికి కారణం ప్రభుత్వమే· హైదరాబాదు సిటీ హౌసింగ్ స్కీము క్రింద ఎం·ఎల్·ఏ· లకు అధికారాలు ఇవ్వాలి· కలెక్టర్ వద్ద డి·డి ఆర్·సి·లో ఎంత మొత్తుకున్నా పని కావడం లేదు· కాబట్టి ఒక సమావేశం పెట్టి, ఎప్పటిలోగా పూర్తిచేస్తారో చెప్పండి· యు·సి·డి· నుంచి తీసుకున్న స్కీము డి·ఎం· హౌసింగ్ క్రిందకే తీసుకోవాలని కోరుతున్నాను·

శ్రీ సి· కృష్ణయాదవ్:– 1996–97 సంవత్సరానికి 13 వేల ఇళ్లు కట్టాలి అనేది ప్రభుత్వం నిర్ణయించింది· ఇప్పటివరకూ ఎన్ని కట్టారు? మా నియోజకవర్గంలోని గాంధీ నగర్‌లో స్లమ్ ఏరియా ఉంది· ఫ్లోవర్ హాస్పటల్ ప్రక్కన ఉంది· అక్కడ 70 ఇళ్లు శాంక్షన్ అయితే మూడు సంవత్సరాలనుంచీ ఇప్పటివరకూ గ్రౌండ్ కాలేదు· అదే విధంగా దుర్గానగర్ ఉంది· మేము డి·డి·ఆర్·సి·లో చెప్పాము· అక్కడ సిబ్బంది కొరత ఉందా?

అఫిషియల్స్‌లో కోఆర్డినేషన్ లేకపోతే మంత్రిగారు వారిని పిలిచి మాట్లాడాలి· జంటనగరాలలో బలహీనవర్గాలకు కేటాయించిన హవుసింగ్ స్కీము గురించి విచారణ చేయించాలి· అన్యాక్రాంతం అవుతున్నాయి· వాస్తవమైన లబ్దిదారులకు చెందేలా చేయండి· మునిసిపల్ కార్పొరేషన్‌కి, రెవిన్యూ డిపార్ట్‌మెంట్‌కి, హవుసింగ్‌కు సంబంధించిన విషయం· సిబ్బంది కొరత ఉందనే విషయం చెప్పారు· ఏ విధంగా చర్యలు తీసుకుంటారు?

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:– అధ్యక్షా, ఆ రోజు ఎన్·టి· రామారావుగారి ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక నిర్ణయం తీసుకున్నారు· దాదాపు 50 సంవత్సరాలనుంచి అక్కడ ఉంటున్న బలహీనవర్గాల వారికి ఆ స్థలాలకు పట్టాలు ఇచ్చి, గృహనిర్మాణం చెయ్యాలని ప్రభుత్వం నిర్ణయించింది·

మిస్టర్ స్పీకర్:– హైదరాబాద్ సిటీ గృహనిర్మాణం గురించి చెప్పండి·

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:– నిన్న కూడా ఎన్·టి·ఆర్· కాలనీ వారు మహాత్మా గాంధీ కాలనీ వారు చెప్పారు· ఇప్పటివరకూ పట్టాలు లేవు· క్రింది స్థాయిలో ఉన్న బలహీనవర్గాల వారికి ఇవ్వవలసింది పోయి పెద్దగా వారి భూములు కబ్జా చేస్తున్నారు· బలవంతంగా వెళ్లగొడుతున్నారు· గూండాలు, రౌడీలు వెళ్లి పెత్తనం చేస్తున్నారు· ప్రభుత్వం చెప్పిన ప్రకారమే 6,500 ఇళ్లు కడతామని చెప్పింది కూడా కట్టలేదు· ఏమి యాక్షన్ తీసుకుంటున్నారు? ఇచ్చిన లక్ష్యం మేరకు కూడా కాలేదు· బలహీనవర్గాలకు ఇళ్లు నిర్మించే విషయంలో సత్వరం ఏమి చర్యలు తీసుకుంటున్నారో చెప్పాలి·

శ్రీ ఎం· రాజయ్య:– మునిసిపల్ ఏరియాలో స్థలాలు దొరకడం కష్టం· సమస్యగా ఉంది· స్థలం నిర్ణయించి, పట్టా సర్టిఫికేట్‌ను ఇచ్చేది రెవిన్యూ డిపార్ట్‌మెంట్· ఇల్లు కట్టే బాధ్యత హవుసింగ్ డిపార్ట్‌మెంట్‌ది·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– కలెక్టర్ వద్ద ఉంది·

శ్రీ ఎం· రాజయ్య:– చెప్పనివ్వండి· స్థలం సెలెక్ట్ చేసి సర్టిఫికేట్ ఇచ్చే ప్రాసెస్ చాలా టైం తీసుకుంటుంది· 13 వేల ఇళ్ల విషయంలో దానిలో 9,550 ఇళ్లు కట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది· దానికి ప్రాజెక్ట్ తయారుచేసి శాంక్షన్ చేసిన తరువాతనే హవుసింగ్ లోన్‌కి టై అప్ చెయ్యాలి· ఈ ప్రాసెస్‌లో ఉంది· దాని ప్రకారం రూ· 30 వేల ఖరీదు చేసే ఇళ్లు 45 ఇప్పటివరకు సిటీలో కంప్లీట్ అయినాయి· అవి కాకుండా బేస్‌మెంట్ లెవెల్‌లో 156 ఉన్నాయి· లింటిల్ లేవెల్‌లో 15 ఉన్నాయి· రూఫ్ లెవెల్‌లో 112 ఉన్నాయి· ఎం·ఎల్·ఏలు కూడా సహకరిస్తే తప్పకుండా డిసెంబర్ చివరి వారంలోగా కంప్లీట్ చేస్తాము· ఒకవేళ ఇంకా ఏదయినా వారికి సమస్య ఉంటే అసెంబ్లీ అయ్యేలోగా మీటింగ్ పెట్టి సెటిల్ చేస్తాము·

దిండి ప్రాజెక్టుకు షట్టర్లు

5–

*6360– సర్వశ్రీ ఎన్· రాఘవరెడ్డి, ఎన్· నరసింహారెడ్డి, జె· రంగారెడ్డి (మిర్యాలగుడ), ఎస్· వెంకట వీరయ్య (పాలేరు), పి· రామయ్య, సిపాషా· రాజిరెడ్డి (జనగామ), కె· బొజ్జి (భద్రాచలం), కె· రాములు (ఇబ్రహీంపట్నం):– పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నల్గొండ జిల్లాలోని దిండి ప్రాజెక్టుకు షట్టర్లు నిర్మించాలను ప్రతిపాదన ఏదైనా కలదా; అయినచో, అందుకు సంబంధించిన వివరములెవ్వి;

(ఆ) ఆ పని ఎప్పటికి పూర్తి కాగలదు?

భారీ, మధ్యతరహా సాగునీటి శాఖమంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు):– (అ) ఫాలింగ్ షట్టర్లను ఏర్పాటుచేసే ప్రతిపాదనను పరిశీలించడం జరిగింది· ఫాలింగ్ షట్టర్ల స్థానంలో స్పిల్‌వే క్రెస్ట్ ఎత్తును 0·9 మీటర్ల మేరకు పెంచాలని నిర్ణయించడమయింది·

(ఆ) పై పనిని 'నాబార్డు' యొక్క ఆర్·ఐ·డి·ఎఫ్· 11 కార్యక్రమం క్రింద చేర్చడమైనది· ఈ పని కొనసాగుతున్నది· ఈ పనిని 1999, మార్చి నాటికి పూర్తిచేయాలని ప్రతిపాదించడమయింది·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– అధ్యక్షా, ఈ ప్రాజెక్ట్ నెజాం కాలంలో కట్టారు· అప్పటి నుండి ఇప్పటివరకూ నిర్ధారిత ఆయకట్టు సేద్యం కావడం లేదు· కట్ట ఎత్తు పెంచాలి· షట్టర్స్ నిర్మించాలని చాలా కాలంగా ఉంది· ఇప్పుడు నాబార్డ్‌లో చేర్చామని అన్నారు· అది షట్టర్స్ వరకు· కట్ట ఎత్తు పెంచే విషయం ఏమయింది? షట్టర్స్ విషయం ఎప్పటిలోగా పూర్తిచేస్తారు? ఆయకట్టుకు సరిపోయే నీరు ఉందా? లేకపోతే ఏ విధంగా ఉంది? ఎంత కాలానికి పూర్తిచేస్తారు?

శ్రీ ఎం·టి· చౌహాన్ (దేవరకొండ):– మంత్రిగారు 'ఎ' ప్రశ్నకు సమాధానంగా ఫాలింగ్ షట్టర్స్ స్థానంలో స్పిల్‌వే వర్క్ స్టార్ట్ చేస్తామన్నారు· వాస్తవంగా స్టార్ట్ చేశారు· కానీ గౌరవ సభ్యులు అడిగేది కట్ట ఎత్తు పెంచమన్నారు· పని జరుగుతుంది· కానీ ఆ లెవెల్ సరిపోతుందా? ముందు చేసిన ఎస్టిమేట్‌కు, ఇప్పుడు పని ప్రారంభించిన దానికి రూ· 13 లక్షల వరకు టెండర్ పిలిచారు· ఈ టెండర్ అతను మెయిన్స్‌లో వేశారు· అంతే అవుతుందా? ముందు వేసిన ఎస్టిమేషన్ అంతే అవుతుందా? మంత్రిగారు వారి చేతులలో శంకుస్థాపన చేశారు· 1999 మార్చికి పూర్తిచేసి వారి చేతులతోనే ప్రారంభం చేస్తారా?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– రాఘవరెడ్డిగారు అన్నట్లు 1943లో దీని నిర్మాణం జరిగింది· ఆయకట్టు మొత్తానికి నీరు రావడం లేదనే ఉద్దేశ్యంతోనే స్పిల్‌వే పెంచాలని ఎప్పటినుంచో అభ్యర్థన ఉంది· దానికి అనుగుణంగా వాటర్ ఈల్డ్‌ని బట్టి 0·9 మీటర్స్

పెంచాలని నిర్ణయించాము· ఫాలింగ్ షట్టర్స్ కడితే మెయిన్‌టెనెన్స్ రికరింగ్ ఎక్స్‌పెండిచర్ వస్తుందని స్పిల్‌వేగా నిర్ణయించాము· స్పిల్‌వేకి, కట్టఎత్తు పెంచడానికి రూ· 3·4 కోట్లు కేటాయించాము· దాంతో 4,400 ఎకరాలకు కొత్తగా నీరు వచ్చి సేద్యం లోకి వచ్చే అవకాశం ఉంది· రైట్ కెనాల్‌కు సంబంధించి నుహాబాద్‌నగర్ వారు 3,000 ఎకరాలకు అడిగారు· రైట్ కెనాల్‌కు కూడా ప్రపోజ్ చేశాము· దానిని ఈ సంవత్సరం పూర్తి చెయ్యడానికి అన్ని చర్యలు తీసుకుంటాము·

ఎస్·సి· వసతి గృహాల మూసివేత

6–

*6253– సర్వశ్రీ టి· భద్రయ్య, జి·ఎస్·ఎస్· శివాజీ (సోంపేట), ఎస్·వి· జిన అప్పల నాయుడు (బొబ్బిలి), బి· లక్ష్మణరావు:– సాంఘిక సంక్షేమ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) తగినంత మంది విద్యార్థులు లేరన్న కారణంగా రాష్ట్రంలో షెడ్యూలు కులాల వసతి గృహాలను మూసివేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ప్రభుత్వం తీసుకున్న చర్యలెవ్వి?

సాంఘిక సంక్షేమ శాఖమంత్రి (శ్రీ కె· శ్రీహరి):– (అ) లేదండీ·

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు·

10·50 ఉ· శ్రీ టి· భద్రయ్య:– అధ్యక్షా, మంత్రిగారిని మీద్వారా అడుగుతున్నాను· శ్రీకాకుళం డిల్లా సోంపేట నియోజకవర్గంలో బనిరాంచంద్రాపురంలో ఎస్·సి· హాస్టల్ ఉంది· మేము ఈ ప్రశ్న గత బడ్జెట్టు సెషన్‌లో వేయడం జరిగింది· అక్కడ ఎస్·టి· స్టూడెంట్స్ లేని కారణంగా ఆ హాస్టల్‌ను రద్దు చేయాలనే ఉద్దేశ్యంతో కలక్టర్‌గారు గవర్నమెంట్‌కు రిపోర్టు ఇచ్చిన మాట వాస్తవం కాదా? గత మార్చిలో వేసినప్పుడు చాలా మంది పెద్ద స్కూల్ పిల్లలు డ్రాపౌట్స్ ఉన్నారు· ఈ విషయం ప్రభుత్వం తెలుసుకున్న తరువాత, డ్రాపౌట్స్ ఉన్న తరువాత·· ·

మిస్టర్ స్పీకర్:– ప్రస్తుతం మీ ప్రశ్న ఏమిటి?

శ్రీ టి· భద్రయ్య:– మేరు సింగిల్ సప్లిమెంటరీ అన్నారు· నాకు కొంచెం సమయం కేటాయించండి· ఇది చాలా ఇంపార్టెంట్· ఏప్రిల్ 14వ తేదీ నుంచి జూన్ 14 వరకు ఈ రెండు నెలల కాలంలో అంబేద్కర్ జయంతి ప్రారంభమైన నాటినుంచి డ్రాపౌట్స్ ఎవరైతే ఉన్నారో వారందరికీ ప్రత్యేక తరగతులు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించడం జరిగింది· ఈ రెండు నెలల కాలం అయిన తరువాత డ్రాపౌట్స్ అయిన తరువాత బ్యాక్ టు

స్కూళ్ళ అన్నారు· కానీ వారిని స్కూల్‌లో రెగ్యులర్ స్టూడెంట్స్‌గా జాయిన్ చేసుకోలేదు· కాబట్టి వారినందరినీ జాయిన్ చేసుకోవాలని కోరుతున్నాను· నెక్స్ట్ ఇయర్ డ్రాపౌట్స్ ఎక్కడెక్కడున్నారో వారినందరినీ చేర్చుకోవాలని కోరుతున్నాను· గతంలో సోషల్ వెల్‌ఫేర్ మినిస్టర్‌గారు రెగ్యులర్ హాస్టల్స్‌లో రిజల్ట్స్ చాలా తక్కువ వస్తున్నాయని ఆ హాస్టల్స్‌ననన్నిటిని క్రమంగా మొత్తం రెసిడెన్షియల్ స్కూల్స్‌గా కన్వర్ట్ చేస్తామన్నారు· ఎన్ని స్కూల్స్ కన్వర్ట్ చేశారు?

శ్రీ కె· శ్రీహరి:– మళ్ళీ బడికి కార్యక్రమం క్రింద రెండు కోట్ల రూపాయలు వెచ్చించి 42 వేల బాల బాలికలను మళ్ళీ బడికి తీసుకువచ్చి రెండు మాసాలు ఇంటెన్సివ్ కోచింగ్ ఇచ్చి వారి వారి అర్హతలను బట్టి వివిధ తరగతులకు తీసుకోవడం జరిగింది· అదే విధంగా వారికి హాస్టల్ వసతి సౌకర్యం కల్పిస్తూ 2 లక్షల 21 వేల బాలబాలికలను చేర్చుకునే అవకాశం ఉంది· ఈ సంవత్సరం తీసుకున్న స్పెషల్ డ్రైవ్ వల్ల 2 లక్షల 7 వేల మంది విద్యార్థులను చేర్పించాము· బని రామచంద్రాపురం ఎస్·సి· హాస్టల్‌ను బి సి· హాస్టల్‌గా మార్చడానికి కలక్టర్‌గారు ఆదేశాలు పంపించారన్నారు· అది డిపార్ట్‌మెంట్‌కు చేరలేదు· ఒకవేళ ఆ విధంగా వచ్చినట్లయితే ఆ హాస్టల్‌ను బి సి· హాస్టల్‌గా కన్వర్ట్ చేయడానికి అనుమతి ఇవ్వము అని తెలియచేస్తున్నాను·

అనధీకృత నైవాసిక కళాశాలలు

7–

*6590– సర్వశ్రీ పి· చంద్రశేఖర్ (మహబూబ్‌నగర్), బి· వీరశివారెడ్డి (కమలాపురం), ఆర్· చంద్రశేఖరరెడ్డి, ఎస్ వెంకటేశ్వరరావు, వై· శ్రీనివాసులురెడ్డి (రాపూర్), పి· కేశవ్ (ఉరవకొండ).– ఉన్నత విద్యాశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ప్రభుత్వమునుండి అనుమతిని పొందకుండా నైవాసిక కళాశాలలుగా ప్రకటించుకున్నందుకుగాను క్రొన్నిటికి, ప్రవేశముల విషయంలో ప్రభుత్వం నిర్ణయించిన షెడ్యూలుకు భిన్నమైన షెడ్యూలును ప్రకటించినందుకుగాను కొన్నిటికి, ప్రభుత్వం 52 జూనియర్ కళాశాలలకు షోకాజ్ నోటీసులను జారీచేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) షోకాజ్ నోటీసుకు ప్రతస్పందించి నిర్ధారిత గడువైన ఏడు రోజులలోగా ప్రత్యుత్తరమిచ్చిన కళాశాలలెన్ని;

(ఇ) అవిధేయంగావున్న ఆ కళాశాలలపై తీసుకున్న చర్యఏమి?

ఉన్నత విద్యాశాఖమంత్రి (శ్రీ జి·ఎమ్·సి· బాలయోగి):– (అ) అవునండీ·

(ఆ) నిర్ణీత సమయంలోగా 39 కళాశాలలు సమాధానమిచ్చాయి· మిగిలిన 13 కళాశాలలు నిర్ణీత సమయం తరువాత సమాధానమిచ్చాయి·

(ఇ) ఇంటర్మీడియెట్ విద్యామండలి స్థాయీ స్యాయావాదినుండి ఈ విషయములో చట్టపరమైన అభిప్రాయాన్ని పొందడం జరుగుతున్నది· తగినచర్య నిమిత్తం దానిని మండలి ముందు ఉంచడం జరుగుతుంది·

శ్రీ పి· చంద్రశేఖర్:– మినిస్టర్‌గారు ఇదివరకే పేపర్లలో స్టేట్‌మెంట్ ఇచ్చారు· వయొలేషన్ ఆఫ్ గైడ్‌లైన్స్ ఎవరైనా చేస్తే ఆ కాళాశాల రికగ్నిషన్ రద్దు చేస్తామన్నారు· మళ్ళీ మండలి ముందు పెట్టామంటున్నారు· ఆ ఉద్దేశ్యం ఏమైనా మినిస్టర్‌గారు మార్చుకున్నారా?

శ్రీ జి·ఎం·సి· బాలయోగి:– మొత్తం కాలేజీలకు షోకాజ్ నోటీసు ఇచ్చాము· లీగల్ ఒపినియన్ తీసుకుని వారి మీద చర్య తీసుకునే ముందు బోర్డు జనరల్ బాడీ మీటింగ్‌లో పెట్టాలి· నెక్స్ట్ ఇంటర్మీడియట్ బోర్డు జనరల్ బాడీ మీటింగ్ జరిగినప్పుడు దాని మీద ఏ చర్య తీసుకోవాలనేది బోర్డు ద్వారా నిర్ణయం తీసుకుంటాము·

శ్రీ పి· చంద్రశేఖర్:– మీరు చెప్పినట్లు వారిపైన ఒకవేళ చర్య తీసుకున్నా అడ్మిషన్ రద్దు చేస్తే దానిలో ఉండే స్టూడెంట్స్ భవిష్యత్తు గురించి ఆలోచన చేస్తున్నారా? లేకపోతే ఈ సంవత్సరం కంటిన్యూ చేస్తారా?

శ్రీ జి·ఎం·సి· బాలయోగి:– వారు ఇచ్చిన షోకాజ్ నోటీసులలో కూడా మొట్టమొదటి తప్పుగా భావించి భవిష్యత్తులో ఇటువంటి తప్పులు చేయకూడదని రకంగా షోకాజ్ నోటీసు లివ్వడం జరిగింది· లీగల్ ఒపినియన్, అదే విధంగా బోర్డులో నిర్ణయం తీసుకున్న తరువాత చర్య తీసుకుంటామని తెలియచేస్తున్నాను·

పెద్దపల్లివద్ద ఎల్లంపల్లి బ్యారేజీ నిర్మాణం

8–

*4723–(కె)– శ్రీ టి· జీవన్‌రెడ్డి:– పెద్దతరహా, మధ్యతరహా నీటిసారుదల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలుపరా:

(అ) పెద్దపల్లి వద్ద ఎల్లంపల్లి బ్యారేజీని నిర్మిస్తున్నారా;

(ఆ) అయినచో, ఎన్·టి·పి·సి· వారి విద్యుచ్ఛక్తి ప్లాంటుకోసం 10 టి·ఎం·సి·ల గోదావరి నీటిని వినియోగించుకొనుటకుగాను బ్యారేజీ నిర్మాణ వ్యయాన్ని చెల్లించుటకు అంగీకరించిన నిధులు ప్రభుత్వమునకు అందినవా?

భారీ, మధ్యతరహా సాగునీటి పారుదల శాఖామంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు):– (అ), (ఆ) లేదండీ· ఈ క్రింద పేర్కొన్న నీటి అవసరాలను తీర్చేందుకుగాను,

కరీంనగరు· జిల్లా, పెద్దపల్లి మండలం, ఎల్కంపల్లి గ్రామ సమీపంలో గోదావరి నదిపై బ్యారేజిని నిర్మించాలన్న ప్రతిపాదన ఒక్కటే వున్నది·

1·	రామగుండంలోని ఎన్·టి·పి·సి· వారికి నీటి సరఫరాకోసం·	·· 7·907 టి·ఎం·సి·లు
2·	రామగుండం చుట్టుపక్కల పరిశ్రమల కోసం·	·· 2·000 టి·ఎం·సి·లు
3·	సీనియర్ థర్మల్ పవర్‌స్టేషన్ అవసరాలకోసం·	·· 6·300 టి·ఎం·సి·లు
4·	సాగునీటి పారుదలకోసం·	·· 29·550 టి·ఎం·సి·లు
		45·757 టి·ఎం·సి·లు

ఈ పథకం దర్యాప్తు దశలోనే వున్నది· జాతీయ థర్మల్ విద్యుత్ సంస్థనుండి ఎటువంటి నిధులు అందలేదు·

శ్రీ టి· జీవన్‌రెడ్డి:– ఇది తెలంగాణా ప్రాంతంలో ఉన్న శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నీటి వినియోగానికి సంబంధించి ప్రాధాన్యంవహించిన ప్రశ్న· జాతీయ థర్మల్ విద్యుత్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వంతో ఏర్పరచుకున్న ఒప్పందం ప్రకారం 10 సంవత్సరాలవరకు మాత్రమే శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నీటిని వారు వాడుకునే విధంగా ఈ లోపుల ఎల్కంపల్లి వద్ద బ్యారేజ్ నిర్మాణం చేసుకుని వారికి కావలసిన నీరు వారు సమకూర్చుకునే విధంగా ఒప్పందం చేసుకోవడం జరిగింది· 10 సంవత్సరాలు గడిచిపోయినప్పటికీ జాతీయ థర్మల్ విద్యుత్ సంస్థ వారికి కావలసిన నీరు సమకూర్చుకోవడం కోసం ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం మూలాన శ్రీరాంసాగర్ ప్రాజెక్టునుంచి 10 టి·ఎం·సి· ల వాటర్ ఒక లక్ష్య ఎకరాలకు సాగుకు ఉపయోగపడే నీటిని అదనంగా వాడుకోవడం జరుగుతున్నది· మీకు తెలుసు ఈ సంవత్సరం శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో నీరు నిండకపోవడంతో కరీంనగర్ జిల్లా రైతాంగం ఇబ్బంది ఎదుర్కుంది· రాష్ట్ర ప్రభుత్వం ద్వారా జాతీయ థర్మల్ విద్యుత్ సంస్థ పై ఈ ఎల్కంపల్లి వద్ద బ్యారేజీ నిర్మాణం చేసుకోవడం కోసం మీరు తీసుకువచ్చే వత్తిడి ఏమిటి? ఎప్పటిలోగా ఎల్కంపల్లి వద్ద బ్యారేజ్ నిర్మాణం చేయడం కోసం జాతీయ విద్యుత్ సంస్థ నిధులు కేటాయింపు చేయగలుగుతారు? స్పష్టం చేయాలని కోరుతున్నాను·

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– కాకతీయ కెనాల్‌నుంచి డీ లింక్ చేయాలనే ఆలోచనతో ఎన్·టి·పి·సి·ని ప్రభుత్వపరంగా వివరాలు అడిగాము· నీటిని వాడుకోవడంకోసం ఏమి ప్రయత్నాలు ఎన్·టి·పి·సి· వారు చేస్తున్నారన్నది ఇంతవరకూ ఏ రకమైన జవాబు రాలేదు· సభ్యుల కోరికమేరకు దానిని డీ లింక్ చేసి కాకతీయ కెనాల్ క్రింద ఉన్న టోటల్ ఆయకట్టుకు వీరు ఇవ్వాలని ఎన్·టి·పి·సి·తో వత్తిడి తీసుకురావడం కోసం ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను·

శ్రీ టి· జీవన్‌రెడ్డి:– గౌరవ మంత్రిగారు డ్రీ లింక్ చేస్తామన్నారు· మీరు ఈ సంవత్సరం జాతీయ థర్మల్ విద్యుత్ సంస్థ నిధులు విడుదల చేయడంలో సఫలీకృతం కాకపోతే రాబోయే వర్షాకాలం లోపల వారికి నీటిని నిల్లుపుదల చేస్తారా? ఎందుకంటే ఇది చాలా ముఖ్యమైన సమస్య· దాదాపు 10 లక్షల ఎకరాలు సాగు చేయడం కోసం ఉపయోగ పడే సమస్య· రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతో, జాతీయ థర్మల్ విద్యుత్ సంస్థపై వత్తిడి తీసుకురావడంలో, విఫలం చెందడంలో తెలంగాణా ప్రాంతానికి అన్యాయం జరుగుతోంది కాబట్టి స్పష్టంగా చెప్పండి· ఈ సంవత్సరం సఫలీకృతం కాకపోతే నీటిని నీలుపుదల చేస్తారా?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– ఒప్పందం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది·

11·00 ఉ· శ్రీ టి· జీవన్‌రెడ్డి:– అధ్యక్షా, గౌరవ మంత్రిగారు సమాధానం చెబుతూ ఒప్పందం ప్రకారం పని చేయడం జరుగుతుంది అని చెప్పారు· ఒప్పందం యొక్కకాలపరిమితి ముగిసిపోయింది· జాతీయ థర్మల్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం పది సంవత్సరాలవరకు మాత్రమే శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నీటిని వినియోగించుకునేందుకు హక్కు వుంటుంది· పది సంవత్సరాల కాలపరిమితి ముగిసి కూడా నాలుగు సంవత్సరాలు అయింది· నాలుగు సంవత్సరాలుగా ఏ మాత్రం చలనం లేకుండా వుండడం వల్ల వెనుకబడిన తెలంగాణా ప్రాంతంలోని లక్ష ఎకరాల భూమికి ఉపయోగపడే సాగునీరు వృధా అవుతోంది· అధ్యక్షా, మంత్రిగారిని స్పష్టంగా చెప్పమనండి· ఆరు మాసాల కాలంలో ఎన్·టి·పి·సి· ద్వారా నిధులు విడుదల చేయించడం సాధ్యం కాకపోతే నీటిని నిలుపుదల చేస్తామని చెప్పమనండి· We want our water – we want our share of water.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– అధ్యక్షా, ఎన్·టి·పి·సి· నిర్మించే పవర్ ప్లాంట్‌కు సంబంధించి ప్రభుత్వం ఏదయితే ప్రాజెక్టు రిపోర్టును అంగీకరించిందో, అదే విధంగా అమలుచేయడం జరుగుతుందని చెప్పాము· ప్రాజెక్టు రిపోర్టును మొత్తం చూడమనండి· అవసరమైతే డిస్కస్ చేద్దాము· ప్రాజెక్టు రిపోర్టులో వున్న విధంగా అమలుచేస్తాము·

గ్రామాభివృద్ధి కార్యక్రమాలు

9–

*4893– సర్వశ్రీ సివాచ్· విద్యాసాగరరావు, బద్దం బాల్‌రెడ్డి, పి· రామస్వామి (మహారాష్ట్రగండ్):– పంచాయతీరాజ్ శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) గ్రామాభివృద్ధి కార్యక్రమాలకోసం కేంద్ర ప్రభుత్వం 9వ పంచవర్ష ప్రణాళికలో 60,000 కోట్ల రూపాయలను మంజూరు చేస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఈ కార్యక్రమం క్రింద ఆంధ్రప్రదేశ్‌కు మంజూరుచేసిన మొత్తమెంత; అన్ని స్థాయిలలోను గ్రామాలను అభివృద్ధి చేయుటకు ప్రభుత్వం తీసుకున్న చర్యలేవి?

పంచాయత్‌రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖామంత్రి (డాక్టర్ కోడెల శివప్రసాదరావు):– (అ) 9వ పంచవర్ష ప్రణాళికా ముసాయిదా విషయమై ప్రణాళికా సంఘంతో చర్చించడమైనది· ·ప్రణాళికా సంఘం ఆమోదం అందవలసి వుంది· రాష్ట్ర పంచవర్ష ప్రణాళిక క్రింద 9వ పంచవర్ష ప్రణాళికలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి కోసం గ్రామీణాభివృద్ధి క్రింద 1997–98 ఆర్థిక సంవత్సరానికి రూ· 312·07 వార్షిక పెట్టుబడి వినియోగంతో రూ· 2525·05 కోట్ల మొత్తాన్ని ప్రతిపాదించడమయింది·

(ఆ) 9వ ప్రణాళిక క్రింద గ్రామీణ ప్రాంతాల సమగ్రాభివృద్ధికోసం, వివిధ పథకాల వివరాలు, వాటి క్రింద ప్రతిపాదించిన మొత్తాలను తెలియజేసే వివరణను సభా సమక్షంలో, ఉంచడమయింది·

(9వ పంచవర్ష ప్రణాళిక 1997– 2002) – ప్రతిపాదిత పెట్టుబడి వినియోగం

వరుస సంఖ్య·	రంగం/ప్రధాన అభివృద్ధి శాఖ	ప్రతిపాదిత పెట్టుబడి వినియోగం	
		9వ ప్రణాళిక (1997–2002)	వార్షిక (1997–1998)
(1)	(2)	(3)	(4)
	సచివాలయ శాఖ : పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ·		
11·	గ్రామీణాభివృద్ధి	189682·00	22720·50
	1· ఐ·ఆర్·డి·పి· అండ్ అనుబంధ కార్యక్రమాలు·	29270·00	3955·00
	2· అనావృష్టిపీడిత ప్రాంత కార్యక్రమాలు	9000·00	1201·50
	3· జవహర్‌రోజ్‌గార్ యోజన	77700·00	8823·53
	4· తుపాను షెల్టర్లు	32807·00	5·00
	(1) సాధారణ ప్రణాళిక	40·00	5·00
	(11) ఇ·ఎ·పి·	32767·00	··
	5· ఎ·పి· పంచాయతీలు	75·00	10·00
	6· వ్యవసాయ కార్మిక సంక్షేమం ప్రసూతి పథకం·	··	··
	7· స్థానిక సంస్థలకు సహాయం (టి·ఎఫ్·సి·)	40830·00	8775·47

(1)	(2)	(3)	(4)
III·	ప్రత్యేక ప్రాంత కార్యక్రమాలు:		
	(i) అనావృష్టి పీడిత ప్రాంత అభివృద్ధి అథారిటీ·		
	(ii) ప్రత్యేక ప్రాంత కార్యక్రమాలు·		
IV.	సాగునీరు, వరద నియంత్రణ	7210·00	962·00
	సి·ఇ·పి·ఆర్·· (వీన్నతరహా సాగునీరు)		
	(i) సాధారణ ప్రణాళిక	7210·00	962·00
VII.	రవాణా :	29984·	4000·00
	రోడ్లు, భవనాలు·		
	సి·ఇ·పి·ఆర్·		
	(ఎ) షుగర్‌కేన్ రోడ్లు (పంచాయత్‌రాజ్)	29984·00	4000·00
	(బి) ఎం·ఎస్·షి· రోడ్లు:		
	(i) సాధారణ ప్రణాళిక·	29984·00	4000·00
XI.	సామాజిక సేవలు:		
	నీటి సరఫరా, పారిశుధ్యం	23191·00	3200·00
	సి·ఇ· (గ్రా·నీ·స·)		
	(i) సాధారణ ప్రణాళిక	23191·00	3200·00
	(ii) ఇ·ఎ·పి·		
XI·	సామాజిక సర్వీసులు	938·00	125·00
	గృహనిర్మాణం మౌలిక సదుపాయాలు	938·00	125·00
XII.	సాధారణ సర్వీసులు : మండల భవనాలు (సి·ఇ·పి·ఆర్·)·	1500·00	200·00
	మొత్తం రూ·	252505·00	31207·50

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అధ్యక్షా, 1996–97 ఆర్థిక సంవత్సరంలో ఈ పద్దు క్రింద ఖర్చుచేసి మొత్తం డబ్బు ఎంత? ఆ డబ్బును జన్మభూమి కార్యక్రమంతో కలిపి ఖర్చుచేసిన మాట వాస్తవమా? (2) 1997–98 ఆర్థిక సంత్సరంలో రూ· 312·07 కోట్లు వస్తుందని ఆశిస్తున్నారు· ఆ డబ్బును జన్మభూమి కార్యక్రమంతో కలిపి ఖర్చు చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి వుందా? ఆ రకమైన ఆలోచన వున్నట్లయితే దాని వట్టుబడ్డత ఏమిటి? మంత్రిగారిని వివరించవలసిందిగా కోరుతున్నాను· అధ్యక్షా, స్థానిక సంస్థలకు సంబంధించిన ఈ డబ్బును నేరుగా స్థానిక సంస్థలకే అందించాలని రూల్స్

వున్నాయి· ఈమధ్య రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రంలో వున్న మంత్రివర్యులు శ్రీ ఎర్రన్నాయుడు ఒక మాట అనడం జరిగింది· శ్రీ ఎర్రన్నాయుడు 'నేరుగా రాష్ట్రానికి ఈ డబ్బును యిచ్చి, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వితరణ చేయించాలి' అని అనడం జరిగింది· ఇది రాజ్యాంగ సవరణకు విరుద్ధంగా వున్నది· 1997–98 సంవత్సరంలో ఖర్చు చేయబోయే డబ్బును నేరుగా స్థానిక సంస్థలకే యిస్తారా? లేక ప్రభుత్వం సచివాలయంనుండే వితరణ చేస్తుందా? జన్మభూమి కార్యక్రమంతో కలుపుతారా? కలిపేటట్లయితే దానికి వున్న చట్టబద్ధత ఏమిటి?

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:– అధ్యక్షా, 1997–98 సంవత్సరంలో గ్రామీణాభివృద్ధికి సంబంధించిన వివిధ పథకాల క్రింద రూ· 312·07 కోట్లు కేటాయించడం జరిగింది· అదే విధంగా కేంద్ర ప్రభుత్వ నిధులను జన్మభూమి కార్యక్రమంలో జోడించడం, ఖర్చు చేయడం, ఆ విధంగా డైవర్ట్ చేయడం జరగదు· స్థానిక సంస్థల కోసం కేటాయించిన నిధులను వారికే యిచ్చి వారి ద్వారానే ఖర్చు చేయడం జరుగుతుంది·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అధ్యక్షా, 1996–97 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర వ్యాప్తంగా రూ· 87 కోట్లు జన్మభూమి కార్యక్రమంలో కలిపి ఖర్చు చేయడానికి ఆదేశాలు యిచ్చారు· సంబంధిత కీల్డా కలెక్టర్లు షో సిడింగ్స్ కూడా యిచ్చిన మాట వాస్తవమా?

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:– అధ్యక్షా, వారు 10వ ఫైనాన్స్ కమీషన్ విషయం మాట్లాడుతున్నారు· ముఖ్యంగా 1996–97 సంవత్సరంలో గ్రామ పంచాయతీలకు యిచ్చిన డబ్బుమా వారి ద్వారానే ఖర్చు చేయించడానికి నిర్ణయం తీసుకోవడం జరిగిందని తమద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను·

శ్రీ గాదె వెంకటరెడ్డి:– అధ్యక్షా, వారు రాంగ్ యిన్‌ఫర్మేషన్ యిస్తున్నారు· షోస్‌షోన్ చేయండి·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అధ్యక్షా, షోస్‌షోన్ చేయండి·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, పోస్‌షోన్ చేయించండి·

మీస్టర్ స్పీకర్:– ప్రశ్న నెం· 4893(9) వాయిదా వేస్తున్నాను·

(ప్రశ్న నెం· 4893(9) వాయిదా వేయడం జరిగింది)

ఎస్·టి· అభ్యర్థులకు ప్రత్యేక శిక్షణా కేంద్రాలు

10–

*6843– సర్వశ్రీ ఎ· గోవిందనాయక్ (ఖానాపూర్), డి· హన్మంతరావు (లక్నెట్టిపేట):– గిరిజన సంక్షేమ శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) గత అనేక సంవత్సరాలుగా భర్తీకాకుండా మిగిలిపోయిన ఏవిధ సాంకేతిక, సాంకేతికేతర పోస్టులను భర్తీచేయుటకుగాను, ఎస్.సి. అభ్యర్థులకు ప్రత్యేక శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయుటను ప్రతిపాదన ఏదైనా కలదా

(ఆ) అయినచో, రాష్ట్రంలోని మొత్తం ప్రాంతాల కేంద్ర స్థానాలలో నెలకొల్పబడిన కేంద్రాలెన్ని;

(ఇ) లేనిచో, అందుకుగల కారణములేవి

గిరిజన సంక్షేమ శాఖామంత్రి (శ్రీ జి. నగేష్) – (అ) గత అనేక సంవత్సరాల నుండి భర్తీకాకుండా మిగిలివున్న అనేక సాంకేతిక, సాంకేతికేతర పదవులను భర్తీచేయడానికై షెడ్యూలు తెగల అభ్యర్థులకు ప్రత్యేక శిక్షణా కేంద్రాలను ఏర్పాటుచేసే ప్రతిపాదనలు లేవు

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

శ్రీ జి. వామనరావు:– అధ్యక్షా, ఎస్.టి. రిజర్వేషన్ల క్రింద పోస్టులకు సంబంధించి తగిన అభ్యర్థులు లేక బ్యాక్‌లాగ్ పోస్టులను పెండింగులో పోనున్నారు. బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకొరకు ఒక శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటుచేసి, ఎస్.టి. అభ్యర్థులకు తగు శిక్షణ యిప్పించి, బ్యాక్‌లాగ్ పోస్టులు ఫిలప్ అయ్యే విధంగా చూడవలసిందిగా తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను

శ్రీ జి. నగేష్:– అధ్యక్షా, రాష్ట్రంలో ప్రస్తుతం కోచింగ్ సెంటర్స్ వీరికొరకు వున్నాయి. విశాఖపట్నం, ఖమ్మం, ఆదిలాబాదు, వరంగల్, హైదరాబాదు, ఈ ఐదు చోట్ల శిక్షణా కార్యక్రమాలు లేవు. కానీ ఎగ్జామినేషన్ కోచింగ్ సెంటర్స్‌లో శిక్షణా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోంది గత 1996 సంవత్సరంవరకు దాదాపు 5,843 బ్యాక్ లాగ్ వేకెన్సీలు వుండగా 3 వేల పైచిలుకు బ్యాక్‌లాగ్ వేకెన్సీలను ప్రభుత్వం భర్తీచేయడం జరిగింది.

శ్రీ జి. దేముడు:– అధ్యక్షా, సాంకేతికపరమైన ఉద్యోగాలను, తగిన అభ్యర్థులు లేనందున భర్తీచేయడం లేదని చెబుతున్నారు వారికి శిక్షణ యివ్వడం కోసం క్రొత్తగా కేంద్రాలను పెట్టము అని అన్నారు. ఇప్పుడున్న కోచింగ్ సెంటర్స్‌లో వేయ్యకున్న వారికి వ్రాత పరీక్షలో మార్కుల విషయంలో మినహాయింపులు యిచ్చి, తగు శిక్షణ యిప్పించి పోస్టులను భర్తీ చేయించే ప్రతిపాదన ఏదయినా వుందా?

శ్రీ జి. నగేష్:– అధ్యక్షా, ప్రత్యేకంగా శిక్షణ కొరకు సెంటర్స్‌ను ఏర్పాటు చేయడం లేదు. మా దగ్గర ఉన్న ఐదు ప్రి ఎగ్జామినేషన్ కోచింగ్ సెంటర్స్‌లోనే కొన్ని

టెక్నికల్, నాన్ టెక్నికల్ పోస్ట్స్ విషయంలో ట్రైనింగ్ యివ్వడం జరుగుతోంది· 3 వేల పైచిలుకు బ్యాక్‌లాగ్ వేకెన్సీలను భర్తీ చేయడం జరిగింది· మెడికల్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన బ్యాక్‌లాగ్ వేకెన్సీల విషయంలో కోచింగ్, తగు ట్రైనింగ్ యిచ్చిన తరువాత భర్తీ చేయడం జరిగింది·

శ్రీ డి·ఎస్· రెడ్యానాయక్:– అధ్యక్షా, రాష్ట్రంలో ఎన్ని టెక్నికల్ పోస్టులు ఖాళీగా వున్నాయి? ఎంతమందికి ట్రైనింగ్ ఇస్తున్నారు? వారి ట్రైనింగ్ ఎప్పుడు పూర్తి అవుతుంది? బ్యాక్‌లాగ్ పోస్టులను ఎప్పటిలోగా భర్తీచేస్తారు?

శ్రీ జి· నగేష్:– అధ్యక్షా, రాష్ట్రంలో 1996 జూలై నాటికి 5843 పోస్ట్స్ టెక్నికల్ అండ్ నాన్ టెక్నికల్ కలిపి ఖాళీగా వున్నాయి· టెక్నికల్ పోస్టులు 2 వేల పైచిలుకు వున్నాయి· అదిలాబాదు, భద్రాచలం, ఏటూరి నాగారం, పాడేరు, వ్యాదరాబాదులలో వున్న మా ట్రైనింగ్ సెంటర్స్‌లోనే కోచింగ్ యిచ్చి భర్తీచేయడం జరుగుతుంది· వేరే సెంటర్స్ పెట్టే ఆలోచన లేదు·

డి·ఎస్· రెడ్యానాయక్:– అధ్యక్షా, రెండు వేల పైగా పోస్టులు ఖాళీగా ఉన్నాయని గౌరవ మంత్రిగారు చెపుతున్నారు· ఈ రెండు వేల పోస్టులను ట్రైనింగ్ పొందుతున్న వారితో భర్తీచేస్తారా? లేక వేరే వారితో భర్తీచేస్తారా? భర్తీచెస్తే ఎప్పటిలోగా భర్తీచేస్తారు? అంతేకాకుండా అయిదు వేలకు పైగా బ్యాక్‌లాగ్ వేకన్సీలున్నాయని మంత్రిగారు చెపుతున్నారు· వాటిని భర్తీచేసేందుకు ఒక టైమ్–బౌండ్ ప్రోగ్రామ్ ఏమైనా ఉందా? ముఖ్యమంత్రిగారేమో ఒక వైపు 10 వేల పైగా ఎస్·సి·, ఎస్·టి· బ్యాక్‌లాగ్ వేకెన్సీలు భర్తీ చేయమంటూ డి·ఓ· ఇష్యూ చేశామని చెపుతుండగా, మరొకవైపు మంత్రిగారు ఖాళీగా ఉన్నాయని చెపుతున్నారు· అసలు ఈ ప్రభుత్వానికి గిరిజనుల మీద ప్రేమ ఉందా? ఎంతోమంది గిరిజన విద్యావంతులు ఖాళీగా వున్నారు· టెక్నికల్, నాన్–టెక్నికల్ క్వాలిఫికేషన్స్ ఉన్న వారు ఎంతోమంది నిరుద్యోగులుగా ఉన్నారు· వారందరికీ ఎప్పటిలోగా ఉద్యోగాలిప్పిస్తారో క్యాటగరికల్‌గా మంత్రిగారు చెప్పాలి·

శ్రీ జి· నగేష్:– నేను ఇంతకుముందే చెప్పాను – మూడు వేల కంటె ఎక్కువే వెకెన్సీలు భర్తీచేయడం జరిగింది అని· అయితే ఇప్పుడు వేసిన క్వశ్చన్ ట్రైనింగ్ సెంటర్స్ ఏర్పాటు గురించి ఆలోచన ఉందా అని··బ్యాక్‌లాగ్ వేకన్సీల భర్తీ గురించి వేరే క్వశ్చన్ వేస్తే వారికి తప్పకుండా సమాధానం ఇస్తాను·

శ్రీ ఆర్· గాంధీ (వేపంజేరి):– అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ 5 వేల పైగా పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పడం జరిగింది· ఆ పోస్టులను ఫిల్–అప్ చేయకపోవడం వల్ల, ఆఫీసుల్లో పని జరగడం లేదు· 1977వ సంవత్సరంలో స్పెషల్ ఎంప్లాయిమెంట్ స్కీమ్ పెట్టి, ఎస్·సి·, ఎస్·టి· లకు రిజర్వ్ చేయబడిన పోస్టులన్నింటినీ భర్తీ చేయాలని నిర్ణయం తీసుకుని, వారందరికీ ట్రైనింగ్ ఇచ్చి, భర్తీ చేయడం జరిగింది· నాకు తెలిసినంత వరకు అదే సంవత్సరంలో వేలాది టీచర్ పోస్టులను భర్తీచేసిన విషయాన్ని మీ దృష్టికి

తీసుకొని వస్తున్నాను. కాబట్టి ఇప్పుడు కూడ ఖాళీగా ఉన్న ఎస్.సి., ఎస్.టి. పోస్టులను భర్తీచేసేందుకు చదువుకున్న నిరుద్యోగులకు ట్రైనింగ్ ఇచ్చి, చర్యలు తీసుకోవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి. నగేష్:– అధ్యక్షా, ఇందాకే చెప్పాను – మూడు వేల పైగా బ్యాక్‌లాగ్ వేకెన్సీలు భర్తీ చేసాం. అయితే ట్రైనింగ్ పొందిన వారందరి చేత భర్తీ చేయాలని గౌరవ సభ్యులు అడుగుతున్నారు. టీచర్ పోస్టుల విషయానికి వస్తే, టీచర్ పోస్టుకు కావలసిన విద్యార్హతలు లేని ఎస్.టి. అభ్యర్థులను రెండు వేల మందికి పైగా, ముందే సెలక్షన్ చేసి, క్వాలిఫికేషన్‌లో రిలాక్సేషన్ చేసి, వారిని ఉద్యోగంలోకి తీసుకోవడం జరిగింది. వారందరికీ ఇప్పుడు తిరిగి ట్రైనింగ్ ఇచ్చి పంపడం జరిగింది. అదే విధంగా ఆయా శాఖల్లో ఖాళీగా వున్న పోస్టుల వివరాలు తెప్పించుకొని, ఎప్పుడెప్పుడు ఖాళీలు ఏర్పడుతున్నాయో, అప్పుడు భర్తీచేయడానికి మేము ప్రయత్నాలు చేస్తున్నాం.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:– సార్.... సార్.... ఒక సబ్మిషన్....

Mr. Speaker:- Leave it - you have asked several questions.

సభాపతి రూలింగ్

సింగరేణి బొగ్గుగనుల సభాసంఘం విధినిర్వహణపై హైకోర్టు తాత్కాలిక ఉత్తరువుల గురించి

Mr. Speaker:- There is an announcement and I would like to inform the Members about the incident appeared in the press today.

It has been brought to my notice that the High Court of Andhra Pradesh, upon a petition filed by one Smt. K. Jyothakka under Article 226 of the Constitution seeking a writ of mandamous, granted interim stay on a miscellaneous petition restraining the Committee appointed by this House from investigating into the alleged irregularities committed in the Organisation and Working of open cast mining by Singareni Collieries Company.

సభాపతి రూలింగ్ : సింగరేణి బొగ్గుగనుల సభాసంఘం విధినిర్వహణపై హైకోర్టు తాత్కాలిక ఉత్తరువుల గురించి.

As this august Assembly is aware, according to the latter part of clause (3) of Article 194 of our Constitution, this House is the sole Judge to determine the lawfulness of its own proceedings and is not responsible to any external authority or body for following the procedure it has formulated for itself for the transaction of its own business. It is settled when a matter is a proceeding of the House emanating and terminating within its walls it is beyond the reach of any court. Constitution of Committees, conduct of their business, continuance or otherwise of any Member upon such Committee etc., are always considered as purely internal proceedings of the House. It is known to one and all that no writ, direction or order restraining the Speaker or interfering with the process of the House or its Committees or interfering with the freedom of discussion or expression of opinion in the House and Committees can be entertained. It is needless for me to mention that any impediment in the due exercise of powers of the House or any infringement of its rights are always treated as grave breach of its privileges and high contempt of the House. As such, any act which has the effect of impeding the process of the House or its Committees is dealt with accordingly.

Since the subject matter upon which the interim stay was granted by the court is solely an internal affair of the House, I rule that the Committee should ignore the direction of the Court and continue to function as usual without anylet or hindrence. I have directed the Special Secretary to pass on the relevant papers to the Advocate General to enable him to apprise the Court about the Constitutional position in this regard.

శ్రీ నిహాల్ రాజేశ్వరరావు:- అధ్యక్షా, చాల చక్కని తీర్పును ఇచ్చినందుకు మొదటి మీకు హృదయపూర్వకమైనటువంటి అభినందనలు.

బహుశా, ఇటీవల శాసనసభ చరిత్రలో ఇటువంటి రూలింగ్ ఇవ్వడం ఇదే ప్రథమం. అనేక ప్రశ్నలు ఉదయించినప్పటికీ, వాటిపైన తీర్పు చెప్పకుండా అలా అట్టి పెట్టడం జరిగింది. ఈవేళ సుస్పష్టమైన అవగాహనతో మీరు ఈ తీర్పు ఇచ్చినందుకు, రాష్ట్ర శాసనసభ గౌరవాన్ని ఇనుమడింప చేయడమే కాకుండా ఇటు శాసనసభ అటు న్యాయస్థానానికి మధ్య ఉండవలసిన సమతుల్య పరిస్థితిని కాపాడటానికి మీరు చక్కని నిర్ణయానికి వచ్చారు దానికి మరీ, మరీ కృతజ్ఞతలు.

అధ్యక్షా, ఈ సందర్భంగా నేను సుదీర్ఘమైన చర్చలోకి పోను గాని – ఇంత మలకనగా శాసనసభపట్ల గౌరవనీయులైనటువంటి జడ్జిలు, కోర్టు వారు సులభంగా నిర్ణయానికి రావడం కంటె ముందు ఏమైనా అవసరం ఉంటే శాసనసభతో కాని, స్పీకర్ గారితో కాని అవసరమైన సంప్రదింపుల్ని కల్పించుకొని, విషయాన్ని స్పష్టీకరించుకొని ఉంటే బాగుండేది. అప్పుడే ఉభయుల మధ్య సామరస్యపూర్వకమైన వాతావరణంలో రాజ్యాంగంలో ఉద్దేశించిన విధంగా నిర్ణయం చేసుకోవచ్చు. ఇకముందు అయినా, గౌరవ హౌకోర్టు అధినేతలు, సుప్రీంకోర్టు అధినేతలు ప్రజాస్వామ్య పద్ధతిలో పార్లమెంట్‌కు, శాసనసభకు ఎన్నుకోబడిన అధ్యక్షుల యొక్క అధికారాన్ని గౌరవించాలని, సమభావంతో ఈ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని నడిపించాలని నేను ఈ సందర్భంగా ఇందుకు సంబంధించిన అందరి అధికారులను కోరుతూ, మరొకసారి మీకు అభినందనలు చెప్పుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, ఇప్పుడు తమరు ఇచ్చిన తీర్పు చాలా సమంజసమైనదేనని భావిస్తున్నాను; అందుకు తమరిని అభినందిస్తున్నాను. ఎందుకంటే శాసన విభాగం, న్యాయ విభాగం, కార్యనిర్వాహక విభాగం – ఈ మూడింటికి ఎవరి పరిధులు వారికి వున్నాయి. ఒకరి పరిధిలోకి మరొకరు చొచ్చుకొని పోకూడదని మన రాజ్యాంగం కూడ నిర్దేశిస్తున్నది. అయినా, అయా సందర్భాల్లో అక్కడక్కడ తలెత్తుతున్నాయి. ఆ విధంగా తలెత్తిన సందర్భంలో తమరు ఇచ్చిన తీర్పు చాలా సక్రమమైన పద్ధతిలోనే ఉన్నది.

శాసనసభకు చేసిన కార్యకలాపాలవల్ల జ్యుడిషీయరీకి ఏదైనా అనుమానం వస్తే మీతో సంప్రదించాలి. సంప్రదించిన తరువాత కూడా వారికి అనుమానం మిగిలి ఉంటే, అప్పుడు ఏదైనా చేస్తే బాగుంటుంది. అంతే తప్ప, ఒకరి పరిధిల్లోకి మరొకరు చొచ్చుకని పోవడం అంత సమంజసంగా ఉండదు. ఆ విధంగా చేసినట్లయితే ప్రజాస్వామ్యానికి భంగం కలిగించిన చర్యగా అనుమానం కలుగుతుంది. అందుకునే మీరు ఈనాడు తీసుకొన్న నిర్ణయం హర్షించదగ్గ పరిణామం అని మనవిచేస్తూ, మీరు తీసుకున్న నిర్ణయాన్ని బలపరుస్తున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి (పర్యాటక):– అధ్యక్షా, మీరు చేసిన నిర్ణయం గురించి చర్చించే అవకాశం లేదు· ఎందువల్ల అంటే మీరు రాజ్యాంగాన్ని దృష్టిలో ఉంచుకొని, సభా హక్కుల్ని దృష్టిలో ఉంచుకొని ఒక నిర్ణయం చేశారు· శాసనసభ ద్వారా ఒక హౌజ్ కమిటీని వేసినపుడు, అది హౌజ్ ప్రాపర్టీ అవుతుంది· కాబట్టి దాని పర్యవసానంగా హైకోర్టుకు పోవడానికి వీల్లేదు· హైకోర్టు దానిని క్వశ్చన్ చేయడానికి వీల్లేదు· క్వశ్చన్ చేసినా, ఇంటర్‌ఫియర్ కావడానికి వీల్లేదని మీరు చెప్పారు· చాలా సంతోషం· కాని ఇది ఒక సున్నితమైన ఇష్యూ···· ఐ యామ్ సబ్జెక్టు టు కరక్షన్స్···· హౌస్‌లో
11·20 | డిస్కషన్‌కు వచ్చింది· సింగరేణిలో అవకతవకలు జరిగేయని అన్ని రాజకీయ
ఉ· | పక్షాలు కోరడంతో హౌస్ కమిటీ వేశారు· ఆమె ఎవరో రెలెవెంటా, యిర్రెలవెంటా అన్నది ప్రశ్న కాదు· జ్యోతక్క మండల పెసిడెంటు· ఒక సభ్యుడికి అందులో సంబంధం వుందని, ఆ సభ్యుడు ఆ కమిటీలో వుంటే దాని పర్యవసానం ఏ విధంగా వుంటుందని ఆమె ప్రశ్న వేయడం జరిగింది· I am subject to correction. I am not attributing any motives to anybody. We are giving top most respect for the ruling given by you. However, I would like to make a suggestion that if a person makes any allegations on the Government Officers he on certain issues should not be included in the House Committee. Hereafter, it will help to create a good precedent. Suppose, if I make allegations against the Officer and the Government consider to appoint House Committee and if I am made a Member of the House Committee I would like to justify my action and I will try to see that immediate action is taken against the concerned officials. Sir, I am not going into the ruling which you have already given. It is a historical decision. There are specific conditions or powers vested in the Constitution among the Executive, Legislature and Judiciary. All these things are there. We are appreciating and congratulating the ruling given by you. But, at the same time, I would like to request you to keep in mind about the suggestion made by me in this regard tc create a good precedent.

Mr. Speaker:- With regard to the second point of what you have stated what I want to say is that it is the property of the House as well as the property of the Speaker. Had anybody approached me I would have acted appropriately.

Sri Gade Venkata Reddy:- The letter is addresed to the Chairman of the House Committee. That is the information I got. We are not going to stall the proceedings of the House Committee.

Mr. Speaker:- Whoever entertained any grievance about the Speaker's decision has to approach the Speaker only and the Speaker only should rectify the decision. But the proceedings of this House should not be questioned and it is not within the purview of any external agency.

Sri Gade Venkata Reddy:- My suggestion is, in future, suppose, if any Member makes allegations against any Officer and if the House feels it necessary that a House Committee should be costituted nobody has got any right to question it. But that Member should not be included in the House Committee.

Mr. Speaker:- I do agree with that. But, any objection with regard to the functioning of the House Committee should be submitted to the Speaker only. There must be cause of action.

శ్రీ సిహెచ్· రాజేశ్వరరావు:- అధ్యక్ష, గౌరవనీయులు వెంకటరెడ్డిగారు ఈ సందర్భంగా వారి అభిప్రాయం వెప్పారు· మేము కూడా వినాము· అది ఒక న్యూస్‌గా వింటున్నాము· 194వ ఆర్టికల్ క్రింద జ్యుడిషియరీకి, శాసనసభకు వుండవలసిన సంబంధాల విషయంలో ఏది జరిగినప్పటికీ, వారు అవసరమైతే అది మా పరిధిలోకి రాదని, షీరు స్పీకరుగారిని సంప్రదించండి అని డైరెక్షను యిస్తే న్యాయంగా వుండేది· ఆ విధంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్షన్స్ యిస్తున్నారు· అలా వైని వుంటే న్యాయంగా వుండేది· స్పీకరుగారి ఆజ్ఞను సైతం భేయడం, కమిటీ కార్యక్రమాలను నిలుపుదల చేయటం – యివి తెలిసే భేశారు· జుడీషియరీ వారు సంబంధం లేని పరిధిలో అడుగు పెట్టి, రాజ్యాంగం నిర్వయించిన ఉభయతారక సూత్రాన్ని ఒక విధంగా ఆచరణలో భంగపరిచారని బాధకలుగుతోంది· తమరి నిర్ణయం చాలా సంతృప్తికరంగా వుందని మరొకసారి తెలుపుతున్నాను·

Sri Asaduddin Owaisi:- Mr. Speaker, Sir, this is really a land-mark ruling given by you and let it be known that this

Legislative Assembly is sovereign. Our action and the property of this House cannot be questioned in any Court of Law and the Constitution of India ensures that. It is a known fact. It is very sad that activism can be brought before higher levels where action of this House can be questioned in a Court of Law. We are sovereign and our Constitution has guaranteed it. It is really a land-mark ruling. We are really appreciating the step which you have taken.

శ్రీ ఎన్· యతిరాజారావు (చెన్నూరు):– అధ్యక్ష, గతంలో యిలాంటి సందర్భం వచ్చింది· రామారావుగారి గవర్నమెంటులో నేను హౌసింగ్ మినిస్టరుగా వున్నపుడు మహబూబ్ మేన్షన్ గురించిన సమస్య చర్చకు వచ్చినపుడు, అది సుప్రీంకోర్టులో వున్నపుడు ఈ మీమాంస వచ్చింది· అప్పుడు రాజేశ్వరరావుగారు ఈ విధంగావే సమర్థించడం జరిగింది· మనం హౌసులో మాట్లాడుకుంటున్నాము· హౌసులో నిర్ణయాలు చేస్తున్నాము· సమస్య వచ్చినపుడు వాటి మంచి చెడ్డలలోకి పోకుండా హౌస్ కమిటీని వేశాము· హౌస్ కమిటీ దానిని పరిశీలించి ఒక రిపోర్టు స్పీకరుగారికి యివ్వడం అనవాయితీ· ఈ మధ్యనే భూ ఆక్రమణల గురించి హౌస్ కమిటీ వేశారు· ఆ సందర్భంలోవే ఈ విషయాలు వచ్చాయి· ఒక అడ్వకేటు మాకు నోటీసు యిచ్చారు· Already, it is in the High Court and it is subjudice. It cannot be proceeded further. This is a matter of the business of the House. It is a matter pertaining, to the functioning within the House. దానిపైన తమరి రూలింగు కోరాము· తమరు తమ రూలింగులో క్లియర్ చేశారు· What is going to be transacted in this House is the affair of this House only. అందుకొరకు, వా అభిప్రాయం ఏమిటంటే, మీరు చారిత్మాత్మకమైన తీర్పును ఇచ్చారు· మరి సభానాయకుడు గాని, లెజిస్లేచర్ మంత్రిగారు కాని ఏ విధంగా భావిస్తున్నప్పటికీ నేను మాత్రం ఒక షీనియర్ సభ్యుడిగా ఈ యొక్క తీర్పును సమర్థించుకుంటూ సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ సిపెచ్· విద్యాసాగరరావు:– అధ్యక్ష, రాష్ట్ర శాసనసభలో మీ అనుమతితో రాష్ట్ర ప్రజల అవసరాలకు అనుగుణంగా ఉన్న సమస్యలను, ప్రధాన అంశాలను కొన్ని సందర్భాలలో శాసనసభ ముందుకు తీసుకుని రావడం, సుదీర్ఘమైన చర్చ జరిగేక మీ అనుమతితో కమిటీ సభ్యులు నియమించబడటం జరుగుతోంది· రాజ్యాంగంలో శాసనసభ్యులకు గల హక్కులు ఎంతవరకూ అయితే నిర్వచించబడవో, క్రోడీకరించబడవో అంతవరకూ వారికి హౌస్ ఆఫ్ కామన్స్‌కు వుండే అధికారాలు వున్నాయని చట్టం చెబుతోంది· అయితే కొన్ని సందర్భాలలో రాష్ట్ర శాసనసభలో స్పీకరుగారి అనుమతితో చర్చించిన విషయాలు,

అంశాలు గురించి వార్తాపత్రికలలో ప్రచురించబడుతున్నాయి. ఇది దురదృష్టకరమైన విషయం. హౌస్ ఆఫ్ కామన్స్‌కుండే అధికారాలు వున్నాయని సంతోషంగా వున్నా కొన్ని పరిస్థితులలో నిస్సహాయ స్థితిలో వుంటున్నాము. అటువంటి వార్తలు వచ్చినపుడు, కోర్టులలో ఇంటెరిం ఆర్డర్సు వచ్చినపుడు, పిటిషనరుగా యింప్లీడ్ చేయకుండానే కొన్ని తీర్పులు వచ్చినపుడు మేము నిస్సహాయులుగా వుండవలసిన పరిస్థితి వస్తోంది. ప్రజాస్వామిక విలువలను నమ్ముకుని వున్నవాళ్ళం. రాష్ట్ర శాసనసభ్యులకు ఏమీ హక్కులు వున్నాయి, వీటిని ఏ విధంగా సమర్థవంతంగా ఉపయోగించుకోవాలి వాటిని ఏ విధంగా కాపాడుకోవాలి, అనేవి దీనికి బద్ధులుగా వుండే వాళ్ళను కొన్ని సందర్భాలలో కొంతమంది వ్యక్తులు శాసనసభలో వచ్చిన అంశాలను విమర్శిస్తూవుంటే మీరు మాకు బాసటగా నిలవాలని కోరుతూ, మీరు యిచ్చిన తీర్పుతో కొంత ఉపశమనము, సంతృప్తి కలిగిందని తెలియచేస్తూ మీకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను.

11.30 ఉ. | శ్రీమతి ఎన్. లక్ష్మిపార్వతి:- అధ్యక్షా, ఈ రాష్ట్ర శాసనసభ గౌరవాన్ని కాపాడవలసిన భారం ఇక్కడి శాసనసభ్యుల మీద, దానికి అధ్యక్షులయిన మీమీద ఉంది. హౌస్ అంటే ఇల్లు అని అర్థం. ఇది రాష్ట్రానికి సంబంధించిన సమస్యల మీద ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికయిన ప్రజానేతలతో, రాష్ట్ర ప్రజల సమస్యలు వర్చించడానికి మనం అందరం కలిసి అవగాహనతో ప్రజాసమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఇటువంటి శాసనసభ వ్యవహారాలతో ముఖ్యంగా, హౌస్ కమిటీలు వేసి ప్రజలకు సంబంధించిన సమస్యల మీద ఒక నిర్ణయానికి రావడానికి ప్రభుత్వం గానీ, ప్రతిపక్షాలు గానీ కృషిచేస్తున్న విషయంలో పూర్తి అధికారాలు సభాధ్యక్షులయిన స్పీకర్‌గారికి ఉండడం ధర్మం. శాసనసభ నియంత్రణ విషయంలోనూ, శాసనసభ్యుల హక్కుల ఉల్లంఘన జరిగినపుడు కాపాడవలసిన అధికారం కూడా తమకు సంబంధించినదే. హౌస్‌కమిటీలో ప్రజా ప్రతినిధులు ఒక బాధ్యతాయుతమయిన నిర్ణయం తీసుకొన్న తరువాత, ఇంటికి సంబంధించిన ఈ విషయాలు బయట కోర్టులో చోటుచేసుకోవడం చాలా దురదృష్టకరమయిన విషయం. ఈ విషయంలో ఈరోజు మీరు చారిత్రాత్మకమయిన నిర్ణయం తీసుకొన్నందుకు మిమ్ములను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

Sri K. Bapi Raju (Attili):- Mr. Speaker, Sir, I appreciate the direction which you have given. At the same time, let us be clear. Our Constitution is a three tier system of Legislature, Executive and Judiciary. After 50 years of independence we are in a dilemma as to who is more powerful and who is more accurate. It is quite unfortunate we are differing with one another after 50 years though the Constitution is very clear. I want to remind this House what happened earlier

regarding the ruling given by the then Chairman, Legislative Council. The Council Chairman had passed some order in the Council not with regard to House Committee but with regard to contempt of the House. He had passed order to arrest one of the Newspaper Editors for which the Supreme Court had given stay. At that time, the Government had honoured the Court Order. But the senior legislators then did not appreciate the Court order and they felt that they were a little bit in advance. Inspite of it, the Chairman was magnanimous in respecting the order of the Supreme Court. What I feel is the question of ego is coming in way. Ultimately the sufferers of bureaucracy or judiciary of legislature are the people. The people are neglected for these fifty years. We are going into international discussion and I request the Chair to have a better discussion and see that the three organs of democracy respect each other and honour the restrictions imposed on each one of them by the Constitution. Thank you.

శ్రీ పి. పురుషోత్తమరావు:- అధ్యక్షా, శాసనసభలో మీరు తీసుకొన్న నిర్ణయాలపై న్యాయస్థానాల ఇన్‌వాల్వ్‌మెంట్ గురించి ఈరోజు మీరు తీసుకొన్న నిర్ణయం చాలా అభినందనీయం. ముఖ్యంగా రాజ్యాంగం ప్రకారం చట్టబద్ధంగా మనం ఈ కార్యక్రమాలు తీసుకొంటున్నాము. అయితే ఇందులో న్యాయస్థానాలు ఇన్‌వాల్వ్ అయి స్పీకర్‌గారు తీసుకొన్న నిర్ణయాలపై స్టే ఆర్డరు ఇవ్వడంపై మీరు తీసుకొన్న నిర్ణయం చాలా అభినందనీయమని మేము అందరం దానిని బలపరుస్తూ, భవిష్యత్తులో కూడా ఇటువంటి పరిస్థితి వస్తే ఇటువంటి నిర్ణయాలు తీసుకొని శాసనసభ గౌరవాన్ని కాపాడవలసిన బాధ్యత మీకుందని తెలియజేస్తున్నాను.

శ్రీ పి. ఇంద్రారెడ్డి (చేవెళ్ల):- అధ్యక్షా, ఈనాడు శాసనసభలో చారిత్రాత్మక మయిన తీర్పు ఇవ్వడం జరిగింది. సభాపతి అయిన స్పీకర్‌గారు తీసుకొన్న నిర్ణయం చట్టసభల్లో గౌరవ శాసనసభ్యులు అందరూ రాజకీయాలకు అతీతంగా, సిద్ధాంతాలకు అతీతంగా అభినందనలు తెలుపవలసిన అవసరం ఎంతయినా ఉంది. ఈ సందర్భంగా పార్లమెంటరీ ప్రజాస్వామిక చట్టసభకు ఉన్న అధికారాలకు నిర్దిష్టమయిన వాక్కులకు భిన్నంగా న్యాయస్థానాలలో వున్న వ్యక్తులు, సంస్థలు దోక్యం చేసుకోవడం గురించి అనేక సందర్భాలలో చర్చకు వచ్చింది. దానిపై నిర్దిష్టమయిన నిర్ణయాలు తీసుకోవడం

జరిగింది. సభాపతి అనుమతితో ఈ అంశాన్ని లోతుగా చర్చించడానికి నియమించిన హౌస్ కమిటీలో తీసుకొన్న నిర్ణయం, న్యాయస్థానాలతో పాటు ప్రభుత్వం కూడా, సభాపతి తీసుకొన్న నిర్ణయాలు ప్రభావితం చేయడం మంచిది కాదని నిర్వేశించడంపై చర్చించాము. మీ యొక్క అనుమతితో ఒక అంశం మీద చర్చించడానికి హౌస్‌కమిటీని నియమిస్తే వారు నివేదిక తయారుచేయకముందే, సభాపతికి నివేదిక సమర్పించకముందే ప్రభుత్వం సబ్ కమిటీ ఏర్పాటుచేసి నిర్ణయం తీసుకోవడం జరిగింది. దీనిని సభాపతి తమ పరిధిలోకి తీసుకొని స్పష్టమయిన, నిర్దిష్టమయిన ఆదేశాలు ప్రభుత్వానికి ఇవ్వాలని కోరుతున్నాను. ఈ సభలో నిర్దిష్టమయిన అంశం చర్చించడానికి మీరు హౌస్ కమిటీని ఏర్పాటుచేసినపుడు, దానికి భిన్నంగా ముఖ్యమంతత్రిగారు సబ్ కమిటీని ఏర్పాటుచేసి నిర్ణయం తీసుకొన్నారు. న్యాయస్థానం, ప్రభుత్వం కూడా మీ నిర్ణయాన్ని ప్రభావితం చేయవద్దని కోరుతూ, మీ తీర్పును మరొకసారి అభినందిస్తూ, సెలవు తీసుకొంటున్నాను.

Sri Asaduddin Cwaisi:- Mr. Speaker Sir, with your kind permission, can I add something in this Adjournment Motion also Sir?

Mr. Speaker:- Sure - because you have given the Adjournment Motion.

Sri Asaduddin Owaisi:- Sir, the point I would like to add over here is - this religious procession had a valid police permission. When the police permission is given, the route is given to the police and it means that the police should safegaurd this processionists. Now, at both the places, at Shaikpet also and the Osmania University - despite the police force being there, some miscreants, some communal elements of the Osmania University attacked the religious procession - and I want to know what the police force wanted to do? Sometime last year, on 6th December the police was very free in firing innocent muslims. Why did not police fire, to protect at Shaikpet also when these people had valid police permission. There was one Sub-Inspector of Police, three Head Constables - C.R.P.F. R.Fs - and everything were there. Why cannot the police fire and protect at religious procession when the police were there. They were free to fire when something had happened on 6th December last year. My point over here is - that when the polcie permission is given, it is the responsibility of the Police and they should safeguard the processionists and secondly Sir, the people who had committed this murder at Osmania University - those culprits are not caught. They clearly belong to the A.B.V.P. and why cannot the police arrest them? It is a known fact tht 'B' Hostel is there and you catch hold of them. You know their names. You kindly catch them.

The third point is :- it is a fact that muslim students were living in 'C' Hostel and 'D' Hostel. They are not allowed

to come in the Osmania University. You kindly make arrangements and safeguard them. Sir, these institutions are there to impart education. They should not become breeding ground for fascists. I know the Hon'ble Chief Minister is trying his level best to save this country from fascists. We are also with him - but in these institutions, we cannot allow these communal elements to control our Universities. They should be stopped immediately Sir. Let the Government take firm action. Ex-gratia will not solve Sir - ex-gratia is nothing. You catch hold of these miscreants and make sure - Justice should also seems to be done and that is my point over here Sir.

At Shaikpet Village, how many people you have got Sir? I have visited Shaikpet Village and I have gone over there. The police permission was given. The police was standing there and they attacked various people.

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:- అధ్యక్ష, ఒవైసీగారు చెప్పిట్లు ప్రొసెషన్‌కు పోలీసు ప్రొటెక్షన్ యిచ్చాము· వారు అందులో ఫెయిల్ అవుతే యాక్షన్ తీసుకుంటామని అన్నాము; ఎంక్వయిరీ చెస్తున్నారు· అదే మాదిరిగా యూనివర్సిటీలో జరిగిన సంఘటనల విషయంలో అరెస్టు చేయాలని, ఎంక్వయిరీ చేయాలని అడిగారు· నెరస్తులు ఎవరయినప్పటికీ యాక్షన్ తీసుకుంటాము· No compromise in that.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- అధ్యక్ష, ముస్లిం స్టూడెంట్స్ విషయం చెప్ప మనండి· ముస్లిం స్టూడెంట్స్‌ను హాస్టల్స్‌లో ఎలా చేయడం లేదు·

Mr. Speaker:- Mr. Amanullah Khan, the Government said that it would take action. If you want to discuss further, you give notice. If you want to discuss in detail you give notice.

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:- అధ్యక్ష, అమానుల్లాఖాన్‌గారు చెప్పింది ఎంక్వయిరీ చేయిస్తాను· స్టూడెంట్స్‌కు భయం లేకుండా ప్రొటెక్షన్ యిస్తాము· We will do it.

Sri Asaduddin Owaisi:- Mr. Speaker Sir, we are celebrating 50 years of Independence. We are celebrating Ist November -

i.e., 40 years of formation of the State - but it is very unfortunate that the capital of the state and the Government is talking of making "Hi-tech City" - with communications on all computers. It is very good Sir. They have entered into agreement with Micro-soft - but the basic problem is, the basic amenity i.e., drinking water is not being given to the residents of the capital city of Andhra Pradesh. Every alternate day we are getting drinking water and I can categorically say Sir - that the Hi-tech city will not solve the drinking water problem - our micro-soft computer will not give me water and will not quench my thirst Sir, nor do we have brain frame - but I can tell you Sir, that the computer can show that we require water and I request the Hon'ble Chief Minister to solve the basic problem, when we are celebrating 40 years function.

Mr. Speaker:- Short-discussion is also coming about this.

Sri Asaduddin Owaisi:- Sir, throughout the city the pressure is very low. I request you to immediately solve this problem. Sir, for Mr. Stalin - for him to win the elections we have given water to Madras - then why not to Hyderbad city Sir? We are also citizens of Hyderabad. You give us water.

Lastly, Sir, you please increase tankers over there. Hyderabad Metro Water Works is carrying out its work and taking out Public stand posts which were there for the last 35 years in slum areas This Government should be for poor people also. Malaysia cannot be brought in Hyderabad overnight and there cannot be any change. We cannot go for free market. Let there be something for poor people.

Mr. Speaker:- Anything from the Government?

(Interruptions from back benches)

Whenever Members are raising their views, please don't make comments from back benches.

Sri N. Chandrababu Naidu:- Sir, I am also aware కంప్యూటర్స్ నేళ్ళు, వర్షాలు తీసుకురాలేవు. వానలు రావాలంటే కంప్యూటర్ వల్ల కాదు. పని చేయడానికి మన మైండ్స్ ఛేంజ్ కావాలి. బ్యూరోక్రసీ మార్చి కంప్యూటర్స్ పెడితే బెటర్‌గా పని చేస్తాయేమో చూడాలి. We are very clear ఎక్కడ పబ్లిక్ ట్యాప్స్ తీయడం లేదు. మేము క్యాటగారికల్‌గా చెప్పాము. ఎక్కడయినా ఆ విధంగా పబ్లిక్ నల్లాలు తీసివేసినవుంటే, ఆ యిన్సిడెంట్ చెబితే We will take action. నేను ఇన్‌స్ట్రక్షన్స్ యిచ్చాను. ఎక్కడయినా ఆ రకంగా నల్లాలు తీసివేసి వుంటే చెప్పండి, యిన్‌స్ట్రక్షన్స్ యిస్తాను.

శ్రీమతి ఎస్. లక్ష్మీపార్వతి:- అధ్యక్షా, ఈ ప్రభుత్వం - మీగతా ప్రతిపక్షాల సంగతి నాకు తెలియదు - ఎన్.టి.ఆర్. తెలుగుదేశం పార్టీ ప్రాతినిధ్యం వహిస్తున్న శాసనసభా నియోజకవర్గానికి సంబంధించినంతవరకు పక్షపాత ధోరణిని అవలంభిస్తోంది. నేను పాతపట్నం నియోజకవర్గానికి శాసనసభ్యురాలిగా ఎన్నిక అయినాను. అనేకసార్లు ప్రొటోకాల్ పాటించకుండా ప్రారంభోత్సవాలు మొదలయిన ఫంక్షన్స్‌కు ఓడిపోయిన ఎం.ఎల్.ఏ.లను పంపించడం జరుగుతోంది. ఈమధ్య ప్రభుత్వం నాబార్డ్ నిధులను విడుదల చేసింది. డిల్లాలో నేను మొట్టమొదటగా రెండు రోడ్లు కావాలని ప్రపోజల్ పంపించాను. ఆర్.కె. పురం నుండి రుమదల, హీరామండలంనుండి గార్నపాడుకు రోడ్డు కావాలని ఎస్.ఇ., శ్రీకాకుళంగారికి నేను ప్రపోజల్స్ పంపగా వారు చీఫ్ ఇంజనీర్‌గారికి పంపించారు. అక్కడినుండి సమాధానం ఈ రోడ్డు కాకుండా మరొక రోడ్డు శాంక్షన్ చేయించుకోండి అని వచ్చింది. డిల్లాలో 16 పనులు పూర్తిగా యిచ్చి వివరాలో రూ. 70 లక్షలు, రూ. 1 కోటి అందరికీ శాంక్షన్ చేసి, టెక్కలికి మాత్రం రూ. 40 లక్షలు యిచ్చారు. పాతపట్నానికి ఒక్క రూపాయి కూడా యివ్వలేదు. నాబార్డ్ ఫండ్స్ గురించి అందరికంటే ముందుగా నా పాతపట్నం నియోజకవర్గం గురించి లెటర్స్ పంపిస్తే, నా నియోజకవర్గానికి కేటాయించకుండా, పంచాయతీరాజ్ శాఖమంత్రిగారు, ముఖ్యమంత్రిగారు అందరూ కలిసి నా నియోజకవర్గానికి ఫండ్స్ రాకుండా చేశారు. ఇది నేను అంటున్న మాట కాదు. ఈరోజు నా నియోజకవర్గంలోని ప్రజలందరూ అంటున్న మాట. అది వాస్తవం. ఓడిపోయిన శాసనసభ్యులు ఏది చెపితే అది రికమెండ్ చేస్తున్నారు. ప్రజల ఆమోదంతో శాసనసభ్యురాలిగా గెలిచిన నా నియోజకవర్గంలోని ప్రజలకు నేను సమాధానం చెప్పుకోవలసిన అవసరం ఉంది. నేను ముందుగా లెటర్స్ వ్రాసినా నా నియోజకవర్గానికి ఎందుకు ఫండ్స్ శాంక్షన్ చేయలేదో చెప్పాలి.

1.40 మ.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, what the Hon. Member...

శ్రీమతి ఎస్. లక్ష్మీపార్వతి:- మీరు చెపితే ఎట్లా? పంచాయితీరాజ్ శాఖమంత్రిగారిని చెప్పమనండి.

Sri P. Ashok Gajapathi Raju:- Now she is dictating who has to answer also. Sir, this Government is not showing any discrimination in the matter of allocation of funds on any

ground. There is no need for showing any discrimination. In fact, we are expending the funding pattern. Funds are freely available under Jhanmabhoomi and various other programmes which was not so in the past. There is no question of showing any discrimination against any Member. Protocal is not being followed is also what she said.

Mr. Speaker:- That is a different matter. Is the Minister for Panchayati Raj wants to say anything?

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:- డిస్క్రిమినేషన్ చూపిస్తున్నాం అని అంటున్నారు· ఎవరూ ఆ పని చేయడం లేదు· ఆసలు ఆ నియోజకవర్గంనుండి ఎన్నికయిన గౌరవ శాసన సభ్యురాలు అక్కడి ప్రజలకు అందుబాటులో ఉండటం లేదని వాళ్ళ పార్టీ వాళ్లే చెపుతున్నారు· అసలు సమస్య విషయానికి వస్తే, ఎంతవరకు రీజనబుల్‌గా ఉందో అంతవరకు చెస్తాం· ఏ నియోజకవర్గం ఎవరి స్వంతం కాదు· ఎంతవరకు అవసరం అయితే అంతవరకు ఇస్తాం·

శ్రీ షి· జనార్ధన్‌రెడ్డి:- సార్, శాసనసభ్యురాలు అందుబాటులో ఉండటం లేదంటున్నారు· అది మంచిది కాదు·

శ్రీమతి ఎన్· లక్ష్మిపార్వతి:- సార్, నాబార్డు ఫండ్స్ అన్ని నియోజకవర్గాలకు ఇవ్వడం జరిగింది· 16 వర్క్స్ ఇవ్వడం జరిగింది· ఒక్క పాతపట్నం మరి ఏ పాపం చేసిందో, ముందుగా లెటర్స్ వ్రాసినప్పటికీ, నియోజకవర్గానికి రిలీజ్ చేయలేదు· కావాలని అవాయిడ్ చేయడం జరిగింది· హీర మండలంలోని గార్నపాడు రోడ్డు, ఆర్·కె· పురం నుండి రుమదల వరకు రెండు రోడ్లు వేయడంకొరకు మొట్టమొదటిసారిగా నేను లెటర్స్ పంపించాను· కావాలంటే శ్రీకాకుళం ఎస్·ఇ·ని అడగండి· ఇప్పుడు సి·ఇ· దగ్గరకు కూడ వచ్చింది· లేకపోతే నియోజకవర్గ ప్రజలకు నేను అందుబాటులో ఉంటున్నదీ, లేనిదీ ప్రజలు చెప్పాలి· మీరు చెప్పడం కాదు· ఎవరో ఒకరు స్టేట్‌మెంట్ ఇచ్చినంతమాత్రాన సరిపోదు· నేను ఒక పార్టీ అధ్యక్షురాలిని· పార్టీ బాధ్యతల్ని చూసుకుంటూ నా నియోజకవర్గానికి వెళ్తూనే ఉన్నాను· కాబట్టి అది ప్రజలు చెప్పవలసిన సమాధానం· మీరు చెప్పవలసినది కాదు, కాబట్టి నేను అడిగిన దానికి సమాధానం చెప్పమనండి·

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:- అది వాళ్ళ పార్టీ వాళ్లే చెపుతున్నారు· నేను ఏమీ చెప్పడం లేదు· For Panchayati Raj, State is a unit. Every constituency is important. We are trying our level best to develop all the areas in the State, especially the rural areas. కావాలంటే, జన్మభూమిలోనూ, శ్రమదానం క్రిందనూ, స్థానిక సంస్థలద్వారానూ

చేయించుకోవడానికి అవకాశం ఉంది. నాబార్డులో కూడ చేయడానికి అవకాశం ఉంది. ప్రపోజల్స్ పంపమనండి, వీలైనంతవరకు చేస్తామని గౌరవ సభ్యురాలికి తెలియచేసు కొంటున్నాను.

శ్రీ టి. భద్రయ్య:- అధ్యక్షా, షుగర్ ఇండస్ట్రీకి సంబంధించి, మా జిల్లాలో ఒకే ఒక్క షుగర్ ఫ్యాక్టరీ ఆముదాలవలసలో ఉంది. ఇద కోఆపరేటివ్ సెక్టార్‌లోఉంది. మా జిల్లాలో ఉన్నటువంటి రైతులందరూ గత సంవత్సరం ఈ ఫ్యాక్టరీకి షుగర్‌కేన్‌ను ఇవ్వడం జరిగింది. అయితే వారికి ఇంతవరకు బిల్స్ పే చెయలేదు. ఈ సంవత్సరం కూడా క్రషింగ్ సీజన్ స్టార్ట్ అయింది. అయితే గత సంవత్సరం బిల్లులే రానందున ఈ సంవత్సరం ఫ్యాక్టరీకి చెరుకు పంపించాలా, వద్దా అనే సందేహంలో పడ్డారు. పోనీ బెల్లం అయినా తయారుచేద్దామా అంటే చట్ట ప్రకారం వారి మీద కేసులు పెట్టడం జరుగుతున్నది. ఇప్పటికే మా శ్రీకాకుళం జిల్లాలో 35 మండలాల్ని కరువు మండలాలుగా ప్రకటించారు. కాబట్టి తక్షణమే ప్రభుత్వం స్పందించి బకాయిల్ని రైతులకు చెల్లించాలని ఈ సందర్భంగా మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

Mr. Speaker:- Anything from the Government?

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, కోఆపరేటివ్ సెక్టార్‌లో ఉన్న 18 షుగర్ ఫ్యాక్టరీల్లో ఈరోజు 14 ఫ్యాక్టరీలు పనిచేస్తున్నాయి. అందులో 13 ఫ్యాక్టరీలకు డబ్బు చెల్లించడం జరిగింది. అయితే ఆముదాలవలసలోని ఫ్యాక్టరీకి చెల్లించవలసి ఉంది. అది వాస్తవం. ఫైనాన్షియల్‌గా ఆముదాలవలస ఫ్యాక్టరీ వయబుల్‌గా లేక ఆర్థిక ఇబ్బందు లుండటంవల్ల పేమెంట్ చేయలేదు. నాబార్డు వారికి సిఫారసు చేశాం. ఆ లోన్ రాగానే we will pay and try to revive the factory.

శ్రీ టి. భద్రయ్య:- సార్ త్వరగా అంటే ఎప్పుడు సార్?

(సమాధానం లేదు)

శ్రీ పి. చంద్రశేఖర్:- అధ్యక్షా, 1956లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడకముందే అప్పటి ఎర్స్‌వైల్ హైదరాబాద్ స్టేట్‌లో ఇరిగేషన్ డిపార్టుమెంట్‌లో కొంతమంది పనిచేస్తుండే వాళ్లు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫార్మ్ అయిన తరువాత, వారంతా స్టేట్ గవర్నమెంట్ పరిధిలోకి వచ్చారు. అయితే అప్పటికే వారికి ఉన్న సీనియార్టీని ఓవర్‌లుక్ చేసి, జూనియర్స్‌కు ప్రమోషన్ ఇచ్చారు. అయితే హైదరాబాద్ స్టేట్‌లో పనిచేస్తున్న స్టాఫ్‌కు అన్యాయం చేశారు. వారంతా ట్రిబ్యునల్‌కు వెళ్లితే వారికి ఫేవర్‌గా ఆర్డర్స్ వచ్చాయి. వారందరికీ బ్యాక్ డేట్ సీనియార్టీ ఇస్తూ, పెన్షన్ బెనిఫిట్స్ ఇవ్వమని చెప్పడం జరిగింది. రెండు నేల మందికి పైగా ఉన్నారు. అందులో కొంతమంది రిటైర్ అయిపోవడం, కొంత మంది చనిపోవడం జరిగింది. దీనిపైన గవర్నమెంట్ సుప్రీంకోర్టుకు కూడ వెళ్లింది. అయితే సుప్రీంకోర్టు స్టే ఇవ్వలేదు. ఇప్పుడు వీళ్లంతా ట్రిబ్యునల్ ఆర్డర్ ఇంప్లిమెంట్

చేయమని కోరుతున్నారు· ఇందులో మా ఫాదర్ కూడా ఉన్నారు· ఆయన ఇంకా బ్రతికే ఉన్నారు; కాబట్టి దీనిమీద ముఖ్యమంత్రిగారు దృష్టి సారించి ఇవ్వవలసిన పెన్షన్ బెనిఫిట్స్ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను· ఇంతకుముందు 30 మంది ఎం·ఎల్·ఏ·లు ఒక పిటిషన్ ఇవ్వడం జరిగింది· కావాలంటే మళ్లీ ఇంకొకటి ఇస్తాను· చాలామంది పేద వాళ్లు కూడ వున్నారు· వారికి బెనిఫిట్ చేయండి·

Sri P. Ashok Gajapathi Raju:- Sir, we have noted what the Hon'ble Member has said. I will get it examined. We will take necessary action.

శ్రీ పి· పురుషోత్తమరావు:– అధ్యక్షా, ఇది రెవిన్యూ మినిస్టర్‌కు సంబంధించిన ఇష్యూ; అదిలాబాద్ జిల్లాలో, ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు మాసాల్లో వచ్చిన వరదలవల్ల 18 మంది పేద వారు పిడుగుపాటుకు మరణించడం జరిగింది; ఇందులో నలుగురు పనికోసం గోదావరిఖనికి వలస వెళ్లి చనిపోగా, మిగిలిన 14 మంది వ్యవసాయ పనులు, ఇతరత్రా చేసుకొంటూ ఉండగా, పిడుగుపాటుకి చనిపోవడం జరిగింది· అధ్యక్షా, గత సంవత్సరం వచ్చిన వరదల్లో చనిపోయిన వారికి, ఛీఫ్ మినిస్టర్, ప్రైమ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్స్ క్రింద తలా 50 వేల రూపాయలను మృతుల కుటుంబాలకు నేషనల్ కెలామిటీ ఫండ్‌నుండి ఇప్పించారు· ఇప్పటివరకు ఈ బాధితులకు 5 వేల రూపాయలు తప్ప వేరే ఇవ్వలేదు· కాబట్టి మీరు పోయినసారి చూపించిన సానుభూతితో దీనిని కూడ నేషనల్ కెలామిటీగా గుర్తించి, వారికి నష్టపరిహారం చెల్లించవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను·

శ్రీ టి· దేవేందర్‌గౌడ్:– అధ్యక్షా, గత సంవత్సరం ఇటువంటి కేసుల్లో పేద వాళ్లందరికీ నష్టపరిహారం ఇవ్వడం జరిగింది· గౌరవ సభ్యులు తెలియజేసిన విషయమ్మీ తప్పనిసరిగా విచారణ జరిపించి తగు చర్యలు తీసుకొంటాం· ముఖ్యమంత్రిగారు కూడ దానికి అంగీకరించారు కాబట్టి, ఖచ్చితంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇన్‌ఫర్మేషన్ తెప్పించుకొని వారికి పేమెంట్ జరిగేటట్లు చూస్తాం·

సభా కార్యక్రమము
అక్రమ మద్యం వ్యాపారంలో శాసనసభ్యులు, వారి బంధువుల ప్రమేయం గురించి

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:– అధ్యక్షా····

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా····

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:– స్పీకర్ సర్···· మీరు నాకు అవకాశం ఇచ్చారు·

మిస్టర్ స్పీకర్:– మీకు కాదండి· యు విల్ గెట్ యాన్ అపర్చ్యునిటీ· మీరు అర్థం చేసుకోకపోతే ఎట్లా? మీకూ అవకాశం వస్తుంది· లెట్ మి వెరిఫై ది లిస్ట్· ఎవరు ముందు ఇచ్చారో వాళ్ల స్టార్ట్ చేయండి· ఎవరు ముందు ఇస్తే వారికి ఫస్ట్ వస్తుంది· డిస్‌ప్యూట్ లేకపోతే మీనుంచే ప్రారంభించవచ్చును· వారు ఉదయం 8·30 కో 8·45 కో యిచ్చారు· సమయం వేస్ట్ చేయవద్దు·

1·50 ము·

Let us not waste the time. When there is no dispute, I will start from you. When there is objection, I have to go according to the time. నోటీసు మాపించమంటే మాపిస్తాము· అబ్జక్షను పెట్టారు కనుక వారి వద్దనుంచి ప్రారంభించాల్సి వస్తోంది·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– 5 నిముషాలు, 10 నిముషాలు కొంచెం అటూ యిటూ అయితే ఏమిటి సార్?

Mr. Speaker:- I have categorically said, when there is no objection, generally we will start from the main opposition party. When there is objection, I will have to see the timings.

Sri Gade Venkat Reddy:- Sir, Point of Order.

Mr. Speaker:- If you don't begin the issue before 2.0' clock, then I will adjourn the House.

Sri Gade Venkat Reddy:- What is this? We are the main Opposition.

మిస్టర్ స్పీకర్:– సబ్జక్టు 2 గంటలలోగా ప్రారంభించాలి·

Sri Gade Venkat Reddy:- Sir, according to Rule 64 of the Rules of Procedure, notice of an adjournment motion in triplicate addressed to the Speaker, the Minister concerned and to the Secretary shall be given to the Secretary one hour before the commencement of the sitting on the day on which the motion is proposed to be made. I can give even two hours before, but the criteria is, it should be given cne hour before.

నేను మనవిచేసేదేమిటంటే షీరు ముందు యిచ్చారు, వారు వెనుక యిచ్చారు అనేది కాదు· ముందుగా మేము, తరువాత సి·పి·ఐ·, తర్వాత సి·పి·ఐ·ఎం· అదీ రూలు పొజిషన్·

మిస్టర్ స్పీకర్:- అడ్జర్న్‌మెంట్ మోషను యిచ్చిన వాళ్లలో సీనియారిటీని బట్టి పేర్లు యిస్తాము·

Sri Gade Venkat Reddy:- I want a definite answer from the Chair with regard to the procedure to be followed in future. Suppose I have give notice two hours in advance and some other people give one hour in advance, how do you correlate it?

Mr. Speaker:- I am going according to the procedure. As per the Rules, we will take action on all the notices received before 8 O' clock. We are noting the time of receipt also on the notice. Adjournment motion is a peculiar thing. అందరూ ఒకసారే యిచ్చినపుడు టైము చూస్తాము· When there is no cbjection, generally I will from the main opposition. I called, but there was an objection.

Sri Gade Venkat Reddy:- With due respects, that is not a good procedure. We request you to place it before the Business Advisory Committee.

Mr. Speaker:- Last time also I have done the same thing.

Sri Gade Venkat Reddy:- You are deviating from the procedure.

Mr. Speaker:- I am not deviating from any procedure. I can show you the files.

I want to clarify one point. If you want to discuss that is different and if you want to raise the issue that is different. Now you are only raising. If the Government wants to give any reply it will give.

శ్రీ పి· రామయ్య:– అధ్యక్షా, నేను మెన్షన్ మాత్రమే చేస్తున్నాను· డిస్కషన్ జరపాలంటే మాకు అభ్యంతరం లేదు·

ఈరోజు 'వార్త' దిన పత్రికలో చూశాము· దానిలో వచ్చిన కొన్ని విషయాలు అందరినీ ఆందోళనకు గురి చేశాయి· వాటిని మానినట్లయితే మన శాసనసభ యొక్క, శాసనసభ్యుల యొక్క గౌరవం, ప్రతిష్ట మంటకలిసిపోయే పరిస్థితి వుందనిపిస్తోంది· శాసనసభ్యులే మద్యం డీలింగ్సులో స్మగ్లింగు ఏ విధంగా చేశారని పేర్లతో సహా ప్రకటించారు· ఇందులో మీనిస్టర్లు కూడా వున్నారు· ఆర్నాలు మద్యనిషేధం సడలింపు సందర్భంలో యిక్కడ వర్ష జరిగితే మేము దానిని వ్యతిరేకించాము· పరిస్థితిని డెల్యూట్ చేస్తే, ఈ పరిస్థితులు వస్తాయని, అప్రతిష్టలు వస్తాయని, గమనించమని చెప్పాము· కాని ఆరోజు గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పింది ఏమిటంటే, ఈ విధంగా ఉండబట్టే ఈ గ్యాంగులు తయారవుతున్నారని, రావలసినవి రాకుండా పోతున్నాయని, సడలిస్తే మనం మిగుల్చుకోవడానికి అవకాశం వుంటుందని, కట్టడి చేయడానికి అవకాశం వుంటుందని చెప్పారు· మేము ఏది చెప్పామో అది యిప్పుడు జరుగుతోంది· అని ఈ వార్త చెబుతోంది· ఇందులో శాసనసభ్యులు, మినిస్టర్లు కూడా యిమిడి వున్నారు· ఇది మన శాసనసభకే అప్రతిష్ట· మన గౌరవానికి, ప్రతిష్టకూ భంగకరమైనది· మన ప్రతిష్ట మంటగలిసిపోయే పరిస్థితిలో మనం వున్నాం· కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించవలసిన పరిస్థితి ఉంది· ఇది ఎటు దారి తీస్తోంది? దీనిలో శాసనసభ్యులకు, మంత్రులకు గౌరవం వుంటుందా? ఇది మనం ఆలోచించుకోవలసిన విషయం· దీనిలో ఎవరున్నారు, ఎవరు లేరు అనేది మీరు విచారణ చేసి చెప్పాలి· ఇది జనవాక్కుగా వుందని మేము చాలా సందర్భాలలో ముఖ్యమంత్రిగారికి దృష్టికి తెచ్చాము· ప్రజలు ఈ విధంగా అనుకుంటున్నారని చెక్ చేయమని శాసనసభలో చెప్పి, ప్రతిష్టం పోతోందని చెప్పాము· వాస్తవంగా ఈరోజు ఆ పరిస్థితి వచ్చింది· ఇది మనం చెప్పేది కాదు, అధికారులు చెప్పేది· ఆ డిపార్టుమెంటు అధికారులే చెప్పారు· 350 మంది మద్యం స్మగ్లింగు చేసేవారు ఉన్నారని అన్నారు· లిస్ట్ అవుట్ చేస్తామని అన్నారు· ఇది వాళ్ళు చెప్పిందే· మేము చెప్పింది కాదు· కమీషనరు లిస్ట్ అవుట్ చేసి క్రిందనున్న సూపరింటెండెంట్‌కు పంపించారు ఖరారు లిస్టు· దీనిని కట్టడి చేయలేకపోతే వాళ్ళను పి·డి· యాక్టు క్రింద బుక్ చేయమని చాలా చెప్పారు· రిపోర్టులన్నీ దగ్గర పెట్టుకున్నారు· ఈ విధంగా పోతే మన ప్రతిష్ట మంటకలిసిపోయే పరిస్థితి వుంది· ముఖ్యమంత్రిగారి దృష్టికి తెచ్చిన వెంటనే వారు స్పందించాలి· వాస్తవాలు తెలియజేయాలని· లేకపోతే ప్రభుత్వానికి అప్రతిష్ట వచ్చే పరిస్థితి వుంది· అందువల్ల దీనిని గమనించండి· ప్రభుత్వం వెంటనే స్పందించి ఏదో ఒక కఠినమైన చర్య తీసుకోవాల్సిన పరిస్థితి వుంది· ఇది మన శాసనసభ్యులకు, మంత్రులకు సంబంధించింది· కాబట్టి హౌస్ కమిటీ వేసి విచారణ చేయించి, వాస్తవాలు తెలియజేయాల్సిన అవసరం ఉంది· అదేవిధంగా

2·00 | హౌస్‌కమిటీ వేయాల్సిన అవసరం ఉందని నేను అడుగుతున్నాను· మనకు డబ్బు ము· | లేదని, ఆదేశానికి, ఈ దేశానికి ప్రపంచబ్యాంకు వద్దకు పోతున్నాము కానీ

మనకు వచ్చే వనరులు పోగొట్టుకొనే ఈ పరిస్థితి ఏమిటి? మనం 1000 కోట్ల రూపాయల ఆదాయాన్ని నష్టపోతున్నాము. దీనివలన కొంతమంది కుబేరులు అవుతున్నారనేది స్పష్టంగా కనిపిస్తోంది. 1000 కోట్ల రూపాయల ఆదాయం రాకుండా మధ్యలో స్మగ్లర్లు అడ్డుకొంటున్నారు. ఇందులో మంత్రులు, ఎం.ఎల్.ఏ.లు కూడా ఉన్నారనీ చెబుతున్నారు. ఇంతవరకు మనం వాస్తవం తెలుసుకోలేని పరిస్థితి ఉంది. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించాల్సిన అవసరం ఉంది. ఇది మన ఆత్మప్రతిష్టకు, గౌరవానికి సంబంధించిన విషయం. శాసనసభ్యుల గౌరవానికి సంబంధించిన ప్రవర్తనకు సంబంధించిన విషయం. ఈరకంగా పోతే ప్రజలు మన ముఖాలను నిలదీస్తారని గమనించవలసిన అవసరం ఉంది. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి కఠినమయిన చర్యలు తీసుకోవాలి. లేకపోతే హౌస్ కమిటీ వేసి విచారించవలసిందిగా ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, ఈరోజు 'వార్త' పేపర్లో "శాసనసభ్యులా? చీకటి రాజులా?" అనే అంశం రావడం జరిగింది. తెలుగుదేశం అధికారంలోకి రావడానికి సంపూర్ణ మద్య నిషేధం ప్రధాన కారణం. చంద్రబాబునాయుడుగారు రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన తరువాత సెప్టెంబరు 9, 1995న జూబ్లీహాలులో ఒక మీటింగ్ పెట్టి జర్నలిస్టులను, స్వాతంత్ర్య సమరయోధులను మహిళా సంఘాలను, యువజన సంఘాలను పిలిపించి మద్యనిషేధం అమలుచేస్తున్నాను అని చెప్పడం జరిగింది. నేను ఆ రోజే చెప్పాను. మీకు కావలసిన వారే, మీ సోదరుడే ఈ వ్యాపారం చేస్తున్నారు అని చెప్పడం జరిగింది. దానిమీద మీరు ఎటువంటి చర్యలు తీసుకొంటారని అడిగితే ఎవరినయినా వదలను తప్పకుండా చర్య తీసుకొంటానని చెప్పారు. ఇప్పటికి రెండు సంవత్సరాలు అయింది మరి ఏమి చర్య తీసుకొన్నారో తెలియదు. 1994 లో సారా ఎత్తివేసి ఐ ఎం.ఎఫ్.ఎల్. పెట్టినప్పుడు ప్రతి నెల 8 లక్షల కేసులు అమ్ముడుపోయేవి. ఇప్పుడు 1997 నవంబరు నెల జరుగుతోంది. ప్రస్తుతం 6 లక్షల కేసులే అమ్ముడు పోతున్నాయి. అంటే ప్రభుత్వానికి రావలసిన రెవిన్యూ ఎక్కడెక్కడకు వెళుతోందో మీ దృష్టికి తెస్తున్నాను. మద్యం వ్యాపారం సంవత్సరానికి 22 నుండి 25 శాతం వరకు పెరుగుతోంది. ఆ ప్రకారంగా చూసినప్పుడు ఇప్పుడు సుమారు 14 లక్షల కేసులు అమ్ముడుపోవాలి. అటువంటిది 6 లక్షల కేసులు అమ్ముడుపోయి రాష్ట్రానికి 1300 కోట్ల రూపాయల ఆదాయం వస్తున్నదని కమీషనర్ చెప్పారు.

అంటే మిగిలిన శాతం ఇతర రాష్ట్రాలనుండి మన రాష్ట్రానికి వచ్చి సెం. 2 మాఫీగా అమ్ముడుపోతోంది. సుమారు 15 వందల కోట్ల రూపాయలు ఎవరి జేబులోకి వెళుతోంది? ఈరోజు స్పెషల్ వచ్చిన మంత్రుల, ఎం.ఎల్.ఏ.ల జేబులలోకి పోతోంది. ఇందులో 350 మంది ఇతరులు ఉన్నారని చెప్పారు. వెన్‌షాపు హైదరాబాదులో పెట్టాలంటే రెంట్ ఎనిమిది 13 లక్షలు కట్టాలని అన్నారు. టూరిజం సెంటర్లకు, త్రీస్టార్ హోటల్స్‌కు కావాలంటే ఎక్సయిజ్ డిపార్ట్‌మెంట్‌కు లెటర్ వ్రాసి, రిటెయిల్ షాపులనుండి కొనుగోలుచేసి అక్కడ కూర్చున్న వారికి సప్లయి చేయవచ్చునని చెప్పారు. టూరిస్ట్ సెంటర్లలో, త్రీ స్టార్

హోటల్స్‌లో గానీ కొన్ని పేర్లు చెబుతాను యాత్రినివాస్, ఎపిటెక్స్ వంటివాటికి ఎక్సయిజ్, టూరిజం మంత్రుల పర్మిషన్ వలన లైసెన్స్ లేకుండా రీటెయిల్ షాపులనుండి కొంటున్నారు. లేకపోతే సెం. 2 మాల్ నుండి కొంటున్నారు. అందువలన ప్రభుత్వ ఆదాయం దెబ్బ తింటోంది. ఈ రాష్ట్రంలో మాఫియా గ్యాంగులు, బడాస్మగ్లర్లు ఈ వ్యాపారం చేస్తున్నారు కాబట్టి కంట్రోల్ చేయలేక మద్యనిషేధం ఎత్తి వేస్తున్నామని చెప్పారు. ఈరోజు వారి సభ్యుల పేర్లు పేపర్లో రావడం జరిగింది. జన్మభూమి హౌస్సెస్ కమీషనర్‌గా వున్నప్పుడు ఇందులో మంత్రులు, ఎం.ఎల్.ఏలు ఎంతమంది వ్యాపారం చేస్తున్నారో ఆ లిస్ట్ బయటపెట్టమంటే బయటపెట్టలేదు. వెంకయ్యఫోటి అనే అధికారి రాయలసీమలో పనిచేసినప్పుడు అతను కొన్ని పేర్లు ఇచ్చారు. అయన ఇచ్చిన లిస్ట్ కూడా బయట పెట్టలేదు. మేము కోరేది ఏమిటంటే, మీరు మద్యనిషేధం పేరుమీద అధికారంలోకి వచ్చారు. దానిని అమలు చేయడం లేదు. మద్యనిషేధం పేరుతో స్మగ్లర్లు, సారా వ్యాపారస్థులు పిచ్చలవిడిగా తమ ఆదాయం పెంచుకొంటున్నారు. ఈ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగారి ఛాంబర్‌లోనే రమేష్ అనే వ్యక్తి రిమోట్ కంట్రోల్ ద్వారా అమ్మడం జరుగుతోంది. ఉదయం ముఖ్యమంత్రిగారు సి.బి.ఐ. ఎంక్వయిరీకి ఒప్పుకున్నారు. మరి అధికారులు ఎంక్వయిరీ చేయడానికి కూడా భయపడుతున్నారు. అధికారులు ముందుకు వచ్చి క్లూలు పెడితే వారిని వెంటనే ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. అక్కడ వుండనివ్వడం లేదు. విశాఖపట్నంలో పోలీసు కమీషనర్‌గా వున్న షీనాను అక్కడనుండి ట్రాన్స్‌ఫర్ చెయడం జరిగింది. అధికారులను ట్రాన్స్‌ఫర్ చేస్తారనే భయంతో వారు ఈ వ్యాపారస్థులను కేసులలో ఇన్‌వాల్వ్ చేయడం లేదు. 45 రోజులలో కర్నూలు ఎస్.పి. కంట్రోల్ చేస్తానని అంటే ఆయనను ట్రాన్స్‌ఫర్ చేశారు. సిన్సియర్ ఆఫీసర్స్‌ను ఒక్క నెలరోజులు కూడా ఉండనివ్వకుండా ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. కర్నూలు ఎస్.పి.ని ఎందుకు ట్రాన్స్‌ఫర్ చేశారు? అక్కడ వున్న మాఫియా లీడర్స్, మంత్రులు ఈ వ్యాపారం చేసేవారు ఆయనను ట్రాన్స్‌ఫర్ చేయించడం జరిగింది. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సి.బి.ఐ. ఎంక్వయిరీ పెట్టండి. మీరు ఎంక్వయిరీ చేయడానికి జాప్యం చేస్తున్నందువల్లే స్మగ్లర్లు, దొంగసారా వ్యాపారం చేసేవారు ధైర్యంగా చేస్తున్నారు.

ఒక రోడ్డు వేయాలంటే మూడు లక్షల విలువ గల పనికి జన్మభూమి క్రింద ఒక లక్ష రూపాయలు శాంక్షన్ చేస్తాము వేసుకోమని చెబుతున్నారు. మరి 15 వందల కోట్ల రూపాయలు ఈ విధంగా దొంగవ్యాపారం సాగుతుంటే, మీకు *** శరం ఉంటే సి.బి.ఐ. ఎంక్వయిరీ వేయించాలని మనవిచేస్తున్నాను. జన్మభూమి హౌస్సెస్ రివోర్డు సభలో పెట్టించాలని కూడా కోరుతున్నాను.

(తెలుగుదేశం పార్టీ గౌరవసభ్యులు అభ్యంతరం తెలుపుతూ కేకలు వేయసాగారు)

*** Expunged as ordered by the Chair.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- నేను చాలా ప్రశాంతంగా మాట్లాడుతున్నాను. మధ్యలో అంతరాయం కలిగించవద్దని వారికి చెప్పండి. బయటి ప్రపంచానికి తెలియని ఎన్నో వాస్తవాలు నాకు తెలుసు.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, ఉదయం గౌరవ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్‌గారు ఒక విషయం చెప్పారు. ఒక సందర్భంలో, మాకు హైదరాబాదులో కిందాతిలిస్మాత్ ఉంటుంది అని. ఏ సమస్య వచ్చినా కిందాతిలిస్మాత్‌లాగానే వచ్చిన సబ్జక్టునైనా కాకుండా ఊరకనే *** ఉందా. అనడం తప్ప రెండవది కాదు. అయనే పక్కా కిందాతిలిస్మాత్. అయనకు ఆ పేరు పెట్టాలి. అయనకు అన్నింటికి అది ఒక్కటే వస్తుంది. కావాలంటే పాత 2.10 ప్యాసిడింగ్స్ తీయండి. అసెంబ్లీలో 3 సంవత్సరాలుగా అయన చెబుతున్న భాష, మ. అయన మాట్లాడుతున్న విధానం, అయన చెబుతున్న పద్ధతి అంతా ఒక్కటే. పక్కా కిందాతిలిస్మాత్ అయనే. అసలు కిందాతిలిస్మాత్ అయనే.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, దేవేందర్‌గౌడ్‌గారు 3 సంవత్సరాలనుండి నేను *** అంటున్నానని అన్నారు. 3 సంవత్సరాలనుండి నేను *** అంటున్నా కూడా వారికి *** రావడం లేదని చెబుతున్నాను.

(అంతరాయం)

సర్, నేను సబ్జక్ట్ మాట్లాడలేదని అంటున్నారు వారు. మేనేజింగ్ డైరక్టర్‌గారు ఒక లెటర్ వ్రాయడం జరిగింది. రిటెయిల్ షాపులలో కొనుక్కొని టూరిస్టు సెంటర్లలో అమ్మమని చెప్పడం జరిగింది.

మిస్టర్ స్పీకర్:- మీరు మాట్లాడడం అయిపోయింది కదా?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- నేను జి.ఓ. కాపీ పంపిస్తాను. వారు నేను సబ్జక్ట్ మాట్లాడడంలేదని అంటున్నారు. కిందాతిలిస్మాత్ అని నన్ను అంటూ ఆయనె కిందాతిలిస్మాత్ అయిపోయారు. వారి ఆకారం చూస్తే అట్లానే వుంది. మేము పెట్టిన పేర్లే ఆయన పెడుతున్నారు. వారికి పేర్లు దొరకడం లేదు.

జన్మత్ హాస్పిటల్స్‌గారు ఇచ్చిన రిపోర్టు, డెప్యూటీ కమీషనర్‌గారు ఇచ్చిన రిపోర్టు టేబుల్ మీద పెట్టమనండి. నేను చెప్పిన వాటి గురించి మీ దగ్గరకు పంపిస్తున్నాను. దేవేందర్‌గౌడ్‌గారూ, మీరు శ్రద్ధగా చూడండి. మీ మంత్రులు చేసేది....

(అంతరాయం)

***Expunged as ordered by the Chair.

8 లక్షల కేసులు 1994లో అమ్ముడుపోతుండేవి. ఈనాడు 6 లక్షల కేసులు అమ్ముడు పోతున్నాయి. ప్రతి సంవత్సరం, 25 శాతం ఇన్‌క్రీజ్ అయ్యేటటువంటివి. ఈ రోజు 6 లక్షల కేసులు వరకూ వచ్చాయంటే ఇవి ఎక్కడకు వెళుతున్నాయి? ఇవన్నీ స్మగ్లింగ్ అవుతున్నాయి. ఈ రోజు వారి ఎం.ఎల్.ఏ.లను పి.డి. యాక్ట్ క్రింద ఎందుకు అరెస్టు చెయ్యలేదు గవర్నమెంటు ఆర్డర్ వుండగా? మీ ఆఫీసర్స్ ఇచ్చిన రిపోర్టును మీరు ఇంప్లిమెంటు చేయండి. మీకు *** అని ఎవరూ అడగరు. మీరు చేయకపోవడంవల్లనే మేము అడగవలసి వస్తోంది.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:– సర్, మీద్వారా ప్రభుత్వాన్ని నేను ఒకటే అడుగుతున్నాను. వారిది నిజమైన తెలుగుదేశం ప్రభుత్వం అని చెప్పుకుంటే, అసెంబ్లీ ఎన్నికల ముందు ఏ విధమైన మ్యానిఫెస్టోతో ఎన్.టి.ఆర్.గారు తెలుగుదేశం పార్టీతో ప్రజల ముందుకు వెళ్ళారో అందరికీ తెలుసు.

(అధికారపక్ష సభ్యులనుండి తీవ్ర అంతరాయం)

You have no right. Please do not talk.

(అంతరాయం)

సర్, ఇది నా ఒక్కదాని ఆవేదనే కాదు, మూడున్నర కోట్ల మంది మహిళల కన్నీటి రూపంలో వస్తున్న ఆవేదనను నేను నివేదిస్తున్నాను.

(అంతరాయం)

సర్, ముందు వారిని ***. సర్, అసెంబ్లీ ఎన్నికల తరువాత ఎన్.టి.ఆర్.గారు 5 నిముషాలలోనే ....

శ్రీ ఎన్. చంద్రమోహన్‌రెడ్డి:– అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. ఆమె *** చెప్పండని అన్నారు....

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:– సర్, నేను మీద్వారానే చెప్పాను, నేను చెప్పలేదు డైరక్టుగా.

మిస్టర్ స్పీకర్:– నాద్వారా అన్‌పార్లమెంటరీ వర్డ్స్ చెప్పకూడదు.

***Expunged as ordered by the Chair.

శ్రీ ఎన్. చంద్రమోహన్‌రెడ్డి:- అధ్యక్షా, డైరక్టుగా సభలో వుండే గౌరవ శాసన సభ్యులందరినీ నోరు మూసుకోమని చెప్పండని చెప్పి స్పీకర్‌గారికి డైరక్షన్ ఇచ్చింది. ఆమెను అది వితీడ్రా చేసుకోమని చెప్పండి. ఎప్పుడూ సభలో సంస్కారంగా మాట్లాడడం ఆమెకు రాదు నేరుగా రావడం.... సభను సాంప్రదాయాలనుండి ప్రక్కకు నెట్టేసింది. ఇదే విధంగా కొనసాగితే ఈ సభ అప్రతిష్ట పాలవుతుంది. ఆమె మాదిరిగా మాట్లాడేవారు ఎవరూ లేరిక్కడ. ఆమెను ఆ మాట వితీడ్రా చేసుకోమనండి

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి.- సర్, ఇష్టంవచ్చినట్లుగా నన్ను అవమానం చేసినపుడు మేరు యాక్షన్ తీసుకోలేదు. నేను ఏప్పుడు మాట్లాడినా, వారు నా వెనుక ఎగతాళి చెస్తుంటే, అనేక కామెంట్స్ చేస్తుంటే దానికి యాక్షన్ లేదు. నాకు అడ్డు తగిలేవారిని, మీరు *** చెప్పండని చెబితే తప్పా?

Mr. Speaker:- That is unparliamentary. Do not repeat it.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి.- సర్, ***

Mr. Speaker:- It is unparliamentary. Do not repeat it.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి.- నన్ను డిస్టర్బ్ చేయవద్దని చెప్పండి ఇంగ్లీషులో చెబితే బాగుంటుందేమో?

Mr. Speaker:- Please restrain yourself.

శ్రీమతి ఎన్ లక్ష్మీపార్వతి:- ఎన్ టి.ఆర్.గారు ముఖ్యమంత్రి అయిన తరువాత 5 నిమిషాలలో, ప్రొహిబిషన్ ఫైలు మీద సంతకం పెట్టారు మహిళల మనోగతాలకు అనుకూలంగా; ఈ రోజు ముఖ్యమంత్రిగారు ఎవరైతే వున్నారో, ఆ రోజు రెవిన్యూ అండ్ ఫైనాన్స్ మినిస్టర్‌గా వారే వున్నారు. పవర్ సబ్సిడీ, రైస్ స్కీమ్, ప్రొహిబిషన్ స్కీమ్‌ల వల్ల రూ. 3,150 కోట్ల అదనపు భారం ప్రభుత్వం మీద పడుతుందని అన్నప్పుడు ఫైనాన్స్ అండ్ రెవిన్యూ మినిస్టర్‌గారు యాక్సెప్ట్ చేశారు ఎన్ టి.ఆర్.గారి దగ్గరకు రైతులందరూ వచ్చి మొలాసిస్ నిలుపె వుండిపోయింది, ఇబ్బంది అవుతోంది, కొన్ని డిస్టిలరీస్‌ను పర్మిట్ చేయమని చెబితే, ఎన్ టి.ఆర్.గారు దాని గురించి ఒక అధికారితో వర్పులు జరిపారు. తరువాత ఇంగ్లండ్ వెళ్లారు. ఇంగ్లండు వెళ్లినపుడు, అదే ఫైనాన్స్ అండ్ రెవిన్యూ మినిస్టర్‌గారు, ఇప్పుడు ముఖ్యమంత్రిగా వున్న వ్యక్తి, ప్రెస్ వారిని పిలిచి

***Expunged as ordered by the Chair.

ఎన్·టి·ఆర్· రాష్ట్ర ప్రజలకు ద్రోహం చేస్తున్నారు, ఆయన డిస్టిలరీలకు పర్మిషన్ ఇస్తున్నారని చెప్పారు· చాలామంది ఎన్·టి·ఆర్·గారికి ఇంగ్లండుకు ఫోన్‌చేసి అడిగారు, వారందరూ సాక్ష్యం·

వీరికి పూర్తిగా అమ్ముడుపోయిన ఒక పత్రిక, ప్రొహిబిషన్ కావాలని బండా పట్టుకుని ఊరూరా తిరిగి ఆ పత్రిక, ఎన్·టి·ఆర్· ద్రోహి అని చెప్పింది· అది మరచి పోలేని సంఘటన, గుండెలలో వుండి పోయింది· 9 డిస్టిలరీలకు ఎన్·టి·ఆర్·గారు పర్మిషన్ ఇవ్వలేదు· కేవలం డిస్కషన్స్ జరిపి, ఫెల్స్ ఆ అధికారి దగ్గర పెడితే, ఆ రోజు ఆర్థిక శాఖామంత్రిగారు, అయనా ఇద్దరూ కలసి ఫోపెన్‌గా ప్రెస్ మీటింగు పెట్టి ఎన్·టి·ఆర్· ఇమేజ్ ఏ విధంగా దెబ్బతీశారో చెప్పమనండి· ఏ విషయం మీద దానిని నిరోధించారు?

(అంతరాయం)

ఇప్పటికీ వున్నారు ఆ అధికారులు· ఈ రోజు ఎన్·టి·ఆర్·గారు ప్రొహిబిషన్ సరిగా ఇంప్లిమెంట్ చేయడం కోసం ఒక స్పెషల్ అఫీసర్‌ని మహంతాగారిని వేసారు· ముఖ్యమంత్రిగారి తమ్ముడు రామమూర్తినాయుడుగారి మీద, ప్రొహిబిషన్‌లో చిత్తూరు డిల్లా సారా కింగ్‌గా అనేకమైన ఆరోపణలు వచ్చాయి·

Sri P. Ashok Gajapathi Raju:- Sir, point of order. She can raise allegation against any Member. But, she has to give notice through you to the Member concerned. It is unfair to just abuse the Hon'ble Member. He is a Member here. She is basing allegation and trying to defame the Member. Has she given notice to you?

Mr. Speaker:- No.

Sri P. Ashok Gajapathi Raju:- If she has not given notice she has to be restrained. Otherwise, that Member should be given opportunity to clarify..

Mr. Speaker:- I will give opportunity to the Member.

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:- ఒక ఇస్యూ వచ్చినపుడు దానికి మూలం చెప్పుకోవడం అనేది కూడా ఒక పద్ధతి· నేను మొత్తం చెప్పుకువస్తున్నాను· ఆయన స్పెషల్ ఇన్‌వెస్టిగేషన్ అధికారిగా ఆయన మీద ఒక ఎంక్వైరీ కమీషన్ వేయడం జరిగింది· ఆ రిపోర్టు

రాకుండానే ఎన్·టి·ఆర్·గారు శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం, 'ప్రజల వద్దకు ప్రభుత్వం' పేరిట వెళ్ళినపుడు, ఆ రిపోర్టును మాయం చేసి, ఎన్·టి·ఆర్· ఎక్కడ బయట పెడతారోననే ఉద్దేశ్యంతో అప్పటికప్పుడే 3 రోజులలోనే ఎన్·టి·ఆర్·ను వెన్నుపోటు పొడవడానికి వైశ్రాయి హోటల్‌ను కేంద్రంగా ఎన్నుకోవడం జరిగింది· వైశ్రాయ్ హోటల్‌కు ఎవరెవరు సారా కాంట్రాక్టర్లు వచ్చారో ఒకసారి చెప్పమనండి·

(అధికారపక్ష సభ్యులనుండి తీవ్ర అంతరాయం)

Mr. Speaker:- That is not the point. You please give notice.

(అంతరాయం)

2·20 మ· | సబ్జక్ట్ గురించి మాట్లాడండి· మీరు నోటీస్ ఇచ్చిన దాని మీద మాట్లాడండి

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:- నేను అదే ఇస్యూ మాట్లాడుతున్నాను· సారా వ్యాపారం అసలు ఎక్కడ ప్రారంభమయ్యిందో నేను చెబుతున్నాను· వాస్తవంగా రాష్ట్రంలో దీనికి ఎప్పుడు నాంది పలకడం జరిగిందో చెబుతున్నాను·

(అంతరాయం)

వారికి *** లేదు· ఒక మహిళను వ్యక్తిగతంగా అవమానపరచడానికి వారికి *** ఉండాలి

మిస్టర్ స్పీకర్:- మీరు నోటీసు ఇచ్చిన దానిమీద మాట్లాడండి·

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:- ఆరోజు అదే మహిళ కాళ్ళు పట్టుకొని, ఈ రోజు ఇష్టం వచ్చినట్లు మాట్లాడతారేమండి?

(అంతరాయం)

రకానికొక ధర్మమా? ఆరోజు ఆ మహిళ దేవతాండి· ఆ రోజు లక్ష్మీపార్వతి రెవతా? ఈ రోజు····

(అంతరాయం)

శ్రీ డి·కె· భరతసింహారెడ్డి (గద్వాల్):- నేను ఎవరి కాళ్ళు పట్టుకున్నానో చెప్పమనండి· లెట్ హర్ ప్రూవ్?

(అంతరాయం)

***Expunged as ordered by the Chair.

కాళ్లు పట్టుకున్నారని ఆమె అన్నారు. కాబట్టి ఎవరు కాళ్లు పట్టుకున్నారో చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్:– నేను మీకు అనుమతి ఇవ్వలేదు.

శ్రీ డి.కె. భరతసింహారెడ్డి:– కాళ్లు పట్టుకున్నారని ఆమె చెబుతోంది. ఎవరు కాళ్లు పట్టుకున్నారో ఆమెను చెప్పమనండి. Otherwise it should be removed. ఆమె ఎలా వచ్చిందో రాష్ట్రానికి అంతా తెలుసు. ఆమె చరిత్ర అంతా తెలుసు.

(Interruptions)

Mr. Speaker:- What is your objection? If you don't discuss the subject in a proper way I have to take action. Please don't deviate from the subject. If you restrain and discuss the subject I will allow the House to go.

(అంతరాయం)

శ్రీ జి. ఎర్రినాయుడు (చోడవరం).– అధ్యక్షా, నిజంగా పిచ్చలపిడిగా తిరిగే పక్షులను తీసుకువచ్చి, ఎంతో ఫేదరికంలో ఉన్న వారిని ఈ రోజు ఇంతటి ఉన్నతమయిన స్థానంలో నిలబెట్టిన మహామనిషి మా తాలూకు నాయకుడు, మాలాంటివారికి దేవుడు ఎన్.టి.ఆర్. నేను వాస్తవాన్ని చెబుతున్నాను. కాని ఈ అమ్మ ఏ రోజున అడుగుపెట్టిందో... ముఖ్యంగా దయచేసి నేను చెప్పేది వినమనండి. అత్యంత ఆశ్చర్యమైన.... ఏమయినా ఉంటే ఆమెను వచ్చి మా ఫీరియాలో పబ్లిసిటీ చేసుకోమనండి, మధ్యం ఫరవాలేదు, .కాని నేను వాస్తవం చెబుతున్నాను. ఆయన మాట కోసం....

(అంతరాయం)

నేను మాట్లాడుతున్నాను. ఆమెను కూర్చోమనండి. దయచేసి నా మాట వినమనండి. ఎన్.టి.ఆర్. ఇమేజ్ గురించి మాట్లాడడం ఆమె కాదు. ఏమయినా మాట్లాడితే మేము మాట్లాడాలి. ఆమెను కూర్చోమనండి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– కాళ్లు పట్టుకున్నారు అన్నదానికి ఎక్స్‌ప్లనేషన్ ఇస్తున్నారు.

శ్రీ జి. ఎర్రినాయుడు:– ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా అన్నగారికోసం...

(అంతరాయం)

ప్రాప్తవం మేము ఆలస్యంగా తెలుసుకున్నాము. ఆవేళ చంద్రబాబునాయుడుగారు కొంత మందిని తీసుకువెళ్లలేని పరిస్థితి ఉంటే ఈ రోజు ఈ ఆంధ్ర రాష్ట్రం మొత్తాన్ని ఆ మహాత్మిని అమ్ముకొనిపోయేదని మనవిచేస్తున్నాను.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- అధ్యక్షా, మీరు మైక్ ఇచ్చి, ఒక మహిళను అనరాని మాటలు అనిపిస్తున్నారు.

Sri Ch. Rajeswara Rao:- Speaker Sir, I am on a point of order.

మిస్టర్ స్పీకర్:- ఏ పాయింట్ టు పాయింట్ అఫ్ ఆర్డర్, ఫినిష్ లేక యువర్ సీట్.

(Interruptions)

Let me hear the point of order please. I will go according to the procedure. Bharat Simha Reddy Garu, please take your seat.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- పదే పదే ఈ శాసనసభలో అసంబద్ధమైన, ఏ మాత్రము సంబంధం లేని అన్‌పార్లమెంటరీ భాషలో ప్రసంగాలు చేయడం, అనేక అంశాలు ఉల్లంఘించడం, తమరి అనుమతి లేకుండా ఇలా ఉభయపక్షాలు ఎవరు మాట్లాడినా, అలాగె మాట్లాడడం చాలా దురదృష్టకరం. ఇది ఇలాగే దిగజారితే మనం సమయాన్ని పాటించలేము. అది శాసనసభ సమయాన్ని భంగపరచినట్లు అవుతుంది. కావాలంటే తమరు సభను దయచేసి అడ్జర్న్ చేయండి. కాని ఇలాంటి పద్ధతి వల్ల ప్రమాణాలుతప్పే ప్రమాదం ఉంది. చర్చలో అటువంటి భాషలు ఉయోగించవద్దని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- సబ్జక్ట్ మీద మాట్లాడండి.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- నేను డైవర్ట్ చేయడం లేదు.

Sri P. Ashok Gajapathi Raju:- Speaker Sir, the issue before this august House has arisen out of a notice under the adjournment motion. Sir, unfortunately it so happened that a large number of Hon'ble Members have been straining from the original issue. This is the problem, cutting across the parties. It has happened with all the parties. If we confine ourselves according to the rules on the issues, these

problems will not arise. Sir, through you I want to make an appeal to the Hon'ble Members to confine themselves to the issue. We will project to the people that we are addressing ourselves to the problems. Otherwise we will be cutting a very very sorry figure.

మిస్టర్ స్పీకర్:– నోటీసు ఇచ్చిన దానిమీద మాట్లాడండి· నేను అనుమతిస్తాను·

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:– నోటీస్ ప్రకారంగానే జరిగినదంతా చెబుతూ వస్తున్నాను·

మిస్టర్ స్పీకర్:– ఏ విధంగా అది దానికి సంబంధించింది·

(అంతరాయం)

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:– ఈ విధంగా అయితే మాట్లాడడం చాలా కష్టమయిన విషయం· వారు చేసిన విమర్శలు ఒక్కసారి రికార్డ్‌లో మాడగలిగితే తెలుస్తుంది· ఎంత భయంకరమైన కామెంట్లో· ఏ శాసనసభలో, ఏ స్పీచ్ వినలేదు· ఇటువంటి వ్యక్తిగత విమర్శలకు ఈ శాసనసభలో, ఈ ప్రభుత్వం ప్రత్యేకించి ఫీర్యాదుచెసిందా? మీలాంటి వారు మైక్ ఇచ్చి నన్ను ప్రత్యేకంగా తిట్టిస్తారా? ఇదేనా సార్?

మిస్టర్ స్పీకర్:– అభ్యంతరకరంగా ఏమయినా ఉంటే చెప్పండి·

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:– ఇగోయిజం ఉంటే ఉండవచ్చు, మహిళలకు అన్యాయం చేయవచ్చు ·····

మిస్టర్ స్పీకర్:– మీరు సబ్జక్ట్ మాట్లాడండి·

(అంతరాయం)

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:– ఎంతో హేయమయిన మాటలు, వినకూడని మాటలు 'నన్ను' ఈరోజు అన్నారు· మైక్ ముందు మాట్లాడినవి మీకు రికార్డ్‌లో వస్తాయి· మైక్ వెనక వస్తున్న మాటలు నెను వింటున్నాను· దానికి మీరు ఏమి సమాధానం చెబుతారు?

మిస్టర్ స్పీకర్:– దట్ ఐకాంట్ హెల్ప్, ఏదయినా అడ్మిషన్ వర్డ్ ఉంటే చెప్పండి· ఐవిల్ టేక్ అప్రాప్రియేషట్ యాక్షన్·

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:– ఆరోజు 9 డిస్మలరీస్‌కి ఎన్·టి· రామారావుగారు అనుమతిని ఇవ్వాలని అనుకున్నప్పుడు ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న వీరు అప్పుడు మంత్రిగా ఎంతో గొడవ చేశారు· తరువాత మళ్ళీ 14 డిస్మలరీస్‌కి ఇవ్వడం జరిగింది····

మిస్టర్ స్పీకర్:– దట్స్ నాట్ ది ఇస్యూ·

(అంతరాయం)

దట్ విల్ నాట్ గో ఇన్ టు ది రికార్డ్·

(అంతరాయం)

మీరు ఏమి నోటీసు ఇచ్చారో, దాని గురించి మాట్లాడండి·

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:– అసలు ప్రొహిబిషన్ లిఫ్ట్ చేయడానికి నాంది ప్రస్తావన అక్కడె జరిగిందని చెప్పడం కోసం ఇది చెబుతున్నాను·

మిస్టర్ స్పీకర్:– మీరు సబ్జక్ట్ మాట్లాడండి· ప్రొహిబిషన్‌కి సంబంధించి అప్పుడు చర్చ జరిగిందికదా·

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:– ఎన్·టి· రామారావు గవర్నమెంట్‌ని కూల్చడానికి ఆ రోజు ఈ మధ్యం వ్యాపారులతో ఈ ముఖ్యమంత్రి కుమ్మక్కయినారని చెప్పడం కోసం ఇదంతా చెబుతున్నాను· ఇది జరిగిన విషయం· ఎన్·టి·ఆర్· ప్రభుత్వాన్ని కూల్చడానికి ప్రధానమయిన కారణం ఇదే·

శ్రీ కె· విద్యాధరరావు:– ఎన్·టి· రామారావు ప్రభుత్వాన్ని కూల్చడానికి అవే చర్చ కావాలంటే ఆ చర్చల్లో చెప్పమనండి·

2·30 మ· | శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:– ఈ ప్రభుత్వం పార్లమెంటు ఎన్నికల ముందు "అపర గాంధేయవాదిని నేను మద్యనిషేధాన్ని పూర్తిగా అమలుచేస్తానని", మహిళలకు అనేక సభలలో వాగ్దానం చేయడం జరిగింది· ఆ తరువాత లిఫ్ట్ చేయడం జరిగింది· శ్రీ ఎన్·టి· రామారావు హయాంలో ఉన్న ఆర్థిక పరిస్థితి ఈయన ముఖ్య మంత్రి అయిన తరువాత ఒకేసారి మారిందా?

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– ప్రొహిబిషన్ ఎత్తివేసేప్పుడు ఈ విషయాల్ని మీరంతా ప్రస్తావించారు కదా· సబ్జక్ట్ మాట్లాడండి·

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:– హ్యాపిటిషన్ సమయంలో ఏ మంత్రులు, శాసనసభ్యులు వారి బంధువులైతే ఈ మద్యం వ్యాపారం చేశారో ఆ తాలూకు లిస్ట్ ఈ ప్రభుత్వానికి చేరింది· ప్రభుత్వం ఇంతవరకు ఎవరిపైనా చర్యలు తీసుకోలేదు· సి·బి·ఐ· యింక్వయిరీనో, మరొక యింక్వయిరీనో ఎందుకు? ప్రజల వద్దకు వెళితే ఎవరు మద్యం వ్యాపారం చేస్తున్నారో, వారిని పట్టించడానికి ప్రజలు సిద్ధంగా వున్నారు· ఈ రోజు వార్తా పత్రిక అసలైన దొంగల రహస్యాలు బయటకు తీసుకు వచ్చింది· 25 వేల జనాభా ఉంటే ఒక షాపనీ, మండలానికి ఒక షాపని మొత్తం రాష్ట్రంలో 2400 షాప్స్ ఏర్పాటుకు పర్మిషన్ ఇస్తామని ప్రభుత్వం గత సమావేశాలలో చెప్పింది· నేడు మరో 2400 షాప్స్ ద్వారా అక్రమంగా మద్యం అమ్మిస్తున్నారు· దీనినుంచి వచ్చు డబ్బు ఎవరి నిధికి చేరుతోందో చెప్పమనండి· అబ్కారీ కమీషనర్ పిడుదల చేసిన సర్కులర్ నెం· 3124/సి·పి·ఇ·డి·ఎస్·/87 తో 4 రిపోర్టులు ప్రభుత్వానికి అందచేయడం జరిగింది· కానీ ప్రభుత్వం ఈ నాలుగు రిపోర్టుల పైన యాక్షన్ తీసుకోలేదు· గతంలో హ్యాపిటిషన్ కేసులు నమోదైనాయి· ఇంటెలిజన్స్ అధికారులు, వీరు, వీరు వ్యాపారం చేస్తున్నారని, యాక్షన్ తీసుకోమని నివేదికలు పంపారు· అయినప్పటికీ యాక్షన్ తీసుకోలేదు· సిన్సియర్‌గా వర్క్ చేస్తున్న అధికారులు శ్రీ జన్నత్ హుస్సేన్, మహంత మరియు రేఛెల్ ఛటర్జీగార్లను బలి చేశారు· అప్పటి మంత్రి శ్రీ జనార్ధన్‌రెడ్డిగారు కూడా అమాయకంగా బలైపోయారు· అక్రమ వ్యాపారం చేస్తున్న వారిపై గట్టి ఎంక్వయిరీ వేయమని ఈ అధికారులు ప్రభుత్వానికి రిపోర్ట్ పంపించినందుకు ప్రభుత్వం ఆ అధికారులను వారి వారి శాఖలనుండి ఇతర శాఖలకు బదిలీ చేయడం జరిగింది· దీనిని బట్టి చూస్తే ప్రభుత్వమే దీనిని ప్రోత్సహిస్తున్నదనడానికి ఉదాహరణలు వున్నాయి· జాబితాలో ఉన్న పేర్లే కాకుండా జాబితాలో లేని అనేక మంది శాసనసభ్యుల పేర్లు పెట్టడం జరిగింది· ప్రభుత్వం ఆ జాబితాలోని (అధికారులు రూపొందించిన) పేర్లను బయట పెడితే ఎవరెవరు ఉన్నారో వారి పేర్లు తెలుసుకోడానికి అవకాశం ఉంటుంది· దాదాపు మూడున్నర కోట్ల మంది మద్యనిషేధం కావాలని కోరుకొంటుంటే ఈ రోజు ప్రభుత్వం సడలించింది· దీనివల్ల క్రైం రేటు బాగా పెరిగింది· కుటుంబాలలో గొడవలు పెరిగాయి· భార్యాభర్తలు తన్నుకొంటున్నారు· అక్రమ మద్యం ద్వారా ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం 1300 కోట్ల రూపాయలు ఎవరి జేబులోకి వెళుతోందని అడుగుతున్నాను· ఇంతకుముందు శాసనసభ్యులకు ఉన్న ఆస్తుల వివరాలు ఏమిటి? వ్యాపారం చేసి వారు సంపాదించిన ఆస్తుల వివరాలు ఎంక్వయిరీ చేయించండి, అప్పుడే తేలిపోతుందని తెలియచేస్తున్నాను·

మిస్టర్ స్పీకర్:– దయచేసి ముగించండి·

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:– పోయిన సమావేశాలలో ముఖ్యమంత్రిగారు చెప్పిన మాట తప్పారు· ఈ రోజు ఇంటికో షాపు, వీధికో షాపు అన్న చందంలో మద్యం విక్రయించబడుతోంది· బార్స్‌కి లైసెన్స్ ఇవ్వమని సభలో చెప్పిన ముఖ్యమంత్రి దాదాపు

500 బార్స్‌కి లైసెన్స్‌లు ఇచ్చారు. రహస్యంగా ముఖ్యమంత్రి అర్ధరాత్రి వెళ్ళి ఒక పెద్ద బార్ షాప్‌ని ఓపెన్ చేసిన ఘటన అందరికీ తెలిసిందే.

(అంతరాయం)

పేపర్‌లో వచ్చిన రిపోర్ట్ కాదు. మద్యనిషేధ శాఖవారు పంపిన రిపోర్ట్ పైన ప్రభుత్వం యాక్షన్ తీసుకొంటుందా? లేదా? ఈ అక్రమ వ్యాపారానికి కారుకలైన వ్యక్తులను, మంత్రులను, శాసనసభ్యులను, వారి వారి బంధువులను ఇంతవరకు అరెస్ట్ చేయలేదు. కైసులు కూడా నమోదు చేయలేదు. మీరు అరెస్ట్ చేసి ఉంటే ఎంతమందిని అరెస్ట్ చేశారో, ఎన్ని కేసులు పెట్టారో చెప్పండి. ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు.

(సభలో నవ్వులు)

ఇంత పెద్ద సమస్యపై చర్చించమంటే నవ్వుతున్నారు. ప్రతిపక్ష సభ్యులం అడుగుతూ ఉంటే సరైన సమాధానం రానియకుండా, ప్రజలను మోసం చేస్తున్న ఈ ప్రభుత్వం వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ సివాజీ. వితశీరెడ్డి:- అధ్యక్షా, రాష్ట్రంలో మధ్య నిషేధం ఇంకా ఉంది. అందులో సవరణలు తీసుకువచ్చి వైన్ షాప్స్ పేరుతో, ఐ.ఎం.ఎఫ్.ఎల్. పేరుతో రాష్ట్రంలో కొన్ని షాప్స్‌కి పర్మిషన్ ఇచ్చారు. ఇది సారా అమ్మకం కాదు. ఇది వైన్ అమ్మకమని ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించింది. కానీ ఈనాడు జరుగుతున్న విషయాలను మీరు గమనిస్తే మీకు అర్థమౌతుంది. మండల స్థాయిలో షాప్ ఏర్పాటుకు నాలుగు లక్షల రూపాయలుగానూ మునిసిపాలిటీ పరిధిలోని షాప్‌కి 8 లక్షల రూపాయలుగానూ, కార్పొరేషన్ పరిధిలోని షాప్‌కి 12 లక్షల రూపాయలుగాను లైసెన్సు ఫీజ్ పెట్టారు. కానీ వేలాది లక్షల రూపాయలు అదనంగా పెంచారు. ప్రభుత్వానికి ఆదాయం బాగా పెరిగింది. దానిలో కొన్ని కండీషన్స్ పెట్టారు. ప్రభుత్వమే వైన్స్ నడుపుతుందనీ, వైన్స్ వీరే విక్రయించాలని పెట్టారు. కానీ ఎవరైతే షాప్స్ తీసుకొన్నారో వారే ఈ రోజు ఇతర రాష్ట్రాల నుండి స్టగ్లింగ్ చేసుకొని అమ్ముతున్నారు. తక్కువ రేటుకి కొని ఎక్కువ రేటుకి అమ్ముతున్నారు. ప్రభుత్వం దగ్గర అకౌంట్స్ లేవు. ఇది ప్రభుత్వం యొక్క అసమర్థత అంటున్నాను. ప్రభుత్వం ఏద్దైతే నిర్ణయించిందో అది ఖచ్చితంగా అమలు జరపాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపైన ఉంది. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం పోతోంది. మీరు షాప్స్‌ని నిర్ణయించారు. దానికి అదనంగా పెట్టడానికి ఫీలులేదు. మనకు రావాల్సిన
2.40 ఆదాయం రావాల్సి ఉంది. కాని ఇతర రాష్ట్రాలకు పోయి అక్కడనుండి తక్కువ
మ. ధరకు తీసుకువచ్చి యిక్కడ ఎక్కువ ధరకు అమ్ముతున్నారు. మరి దాని మీద మీకు చెకప్ లేదు. ఇది ఎంతో ప్రధానమైన విషయం.

ఈనాడు స్మగ్లర్స్, మాఫియా గ్యాంగులు చాలా తయారయినాయి. మీరు వాటిని అరికట్టడం లేదు. క్రింద స్థాయి అధికారులనుండి లంచగొండులు తయారవుతున్నారు. మీ ప్రభుత్వం లంచగొండులను తయారుచేస్తున్నది. ఫిన్సియారిటీగల అధికారులు ఎవర్నైతే వున్నారో వారు ఎవరిన్నైనా పట్టుకుంటే వాళ్లను 24 గంటలలోపుగా, అంటే ఆ పట్టుకున్న అధికారిని బదిలీచేస్తున్నారు. దీనిని గమనించినట్లయితే ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుందా? మీకు అనుకున్న పద్ధతులను అమలుచేసే విధానం వుందా అన్న అనుమానం వస్తున్నది.

కర్నూలు ఎస్.పి. ఒకరిని పట్టుకున్నారు. వారి పేరు నేను చెప్పను. అది మీ అందరికీ తెలుసు. ప్రజలకు తెలుసు. కానీ ఆ ఎస్.పి. 24 గంటలలో బదిలీ చేయబడ్డారు. నిజానికి మీకు చిత్తశుద్ధి వున్నట్లయితే అనుకున్న దానికన్నా ఎక్కువ ఆదాయాన్ని సంపాదించుకోవచ్చు, రాష్ట్రాభివృద్ధిని ఇతోధికంగా సాధించవచ్చు, ఎవర్నైనా ముఖ్యమంత్రిగారిపై ఇన్ఫ్లూయెన్స్ పెడితే పెట్టవచ్చు. వాటికి అతీతంగా ముఖ్యమంత్రిగారు వుండాలి. నిజానికి వారికి ఎన్నోబాధలు వున్నాయి. అయినప్పటికీ వారు అసెంబ్లీలో చేసుకున్న విధానాలకు కట్టుబడి ఎటువంటి ఇన్ఫ్లూయన్స్‌లకు జంకక చేయదలచుకున్నది ఇంప్లిమెంట్ చేయాలని, ముఖ్యమంత్రిగారు తీసుకునే చర్యలన్నింటికి మేము సహకారం చేస్తామని, వారి వెనుక వుంటామని, వారు భయపడవలసిన అవసరం లేదని తమద్వారా మనవిచేస్తున్నాను.

మరో విషయం యిక్కడ షాప్స్ వున్న వారి లిస్టు తయారు అయింది. కనుక స్మగ్లర్స్ లిస్టు ముఖ్యమంత్రిగారు రహస్యంగా తెప్పించుకుని, సభ్యులు ఎవరి పేర్లు వున్నాయో, లేవో వెరిఫై చేసుకోవాలని కోరుతున్నాను. పేపర్లో యిచ్చిన పేర్లను వాటిని చూసినట్లయితే ఈనాడు మీ పరువు ప్రతిష్ట ఏమౌతాయో ఆలోచించండి. కనుక మీరు తప్పకుండా క్లారిఫికేషన్స్ తీసుకోవాలి. ఆ బాధ్యత ఈ ప్రభుత్వంపై వుంది. దానిని మీరు గుర్తించాలి. మీ వెనుక మేము వున్నాము. మిత్రపక్షాలుగా మాకూ కూడా నష్టం వాటిల్లుతుంది. కనుక మీరు నిర్మాణాత్మకంగా ఆలోచించి పనులు చేయాలి. అప్రతిష్టపాలు కాకుండా చూడండి. లిస్టును ఉన్నతాధికారులు తయారుచేశారో మరి ఎవరు తయారుచేసి యిచ్చారో నాకు తెలియదు. ఆ లిస్టు మాత్రం పేపర్లో వచ్చింది. నేను ఎవరిపైనా నింద మోపడం లేదు. మీరు ఆ లిస్టును తెప్పించుకుని వెరిఫై చేయండి. అందులో వున్నవారిపై సి.బి.సి.ఐ.డి.కి ఎంక్వయిరీ అప్పగించండి. విచారణ జరిపించి ప్రకటన చేయండి.

(అంతరాయం)

శ్రీ దేవినేని వెంకటరమణ (నందిగామ):– అధ్యక్షా....

మిస్టర్ స్పీకర్:– మీ అబ్జక్షను ఏమిటి? మీకు అవకాశం యిస్తాను. అప్పుడు మాట్లాడండి.

సభా కార్యక్రమము : అక్రమ మద్యం వ్యాపారంలో శాసనసభ్యులు, వారి బంధువుల ప్రమేయం గురించి.

శ్రీ దెషినేని వెంకటరమణ.– అధ్యక్షా, మిత్రపక్షాలంటే మాకు చాలా గౌరవం వుంది మా మీద అభియోగం వచ్చింది. మేము వివరణ యివ్వాలి. ప్రతిపక్షాలకు అవకాశం యిచ్చారు. మాకు కూడా అవకాశం యివ్వండి. ప్రజలకు చెప్పవలసింది మా బాధ్యత. అసలు విషయాలు ప్రక్కన పెట్టి వేరే విషయాలు మాట్లాడుతున్నారు.

మిస్టర్ స్పీకర్.– మీ అందరికి అవకాశం యిచ్చి, మీరు చెప్పేది పూర్తి అయిన తరువాతనే అడ్జర్న్ చేస్తాను.

శ్రీ సిహెచ్. విరభద్రెడ్డి:– నేను ఎవరి మీద సిందమోపడం లేదు. పత్రికలో వచ్చిన వివరాలను మీరు పరిశీలించాలని, దానిని సి.బి.సి.ఐ.డి. ద్వారా ఎంక్వయిరీ చేయాలని, అనంతరం టాడా యాక్ట్ క్రింద మీరు అమలు జరపాలని కోరుతున్నాను. ఈనాడు 6 కోట్ల ప్రజలు మనను గమనిస్తున్నారు. నేను యిచ్చిన సూచనలను గ్రహించి కార్యక్రమాలను నిర్వహించి, మీ చిత్తశుద్ధిని చాటుకోవలసిందిగా తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, ఈ సమస్యమీద మీరు వాయిదా తీర్మానాన్ని రిజెక్టు చేసినప్పటికి, చర్చకు అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలియ చసుకుంటున్నాను. రాష్ట్రంలో మద్య నిషేధం అమలుపరచడం దాని తరువాత పరిస్థితులు విషమించడంతో తిరిగి నిషేధాన్ని ఎత్తివెయడం, దానిని ఎత్తివెయడానికి ముందు ప్రజల ముందు చర్చకు ఉంచడం ఇవన్నీ ప్రభుత్వం తీసుకున్న వివిధ చర్యలు. ప్రభుత్వపరంగా ఈ అంధ్ర రాష్ట్రంలో మద్యం అమలులోకి వచ్చింది. అంతకు ముందు స్మగ్లర్స్ క్షణాల్లో కోటీశ్వరులుగా తయారయ్యారు. రాష్ట్రానికి రావలసిన కోట్లాది రూపాయల ఆదాయం స్మగ్లర్స్ పాలిటికి పోయింది, ఈ విషయం ప్రజలందరికీ తెలుసు, అధ్యక్షా, నేను రాష్ట్రంలో

2.50 ఎక్సైజ్ పాలసి కాసీయండి లైసెన్సు కాసియండి బార్లలో మద్యం ఏవిధంగా మ. ఎలా ఫ్లేస్తున్నారో షోకుండా ఈనాడు ఎడ్జర్నమెంట్ మోషన్ మీద ఉన్నటువంటి అంశం మీదనే మాట్లాడుతాను. వార్త పేపర్లో అన్ని పేర్లతో చాలా స్పష్టంగా వివరాలు వచ్చాయి, అందులో గౌరవ శాసనసభ్యులు మంత్రుల పుత్రుల పేర్లతో స్పష్టంగా ఉంటే ఏ ఆధారం లేకుండా పేపర్లో వేయడానికి సాహసించరు, ఇందులో రిపోర్టులు కూడా ఉన్నాయి పేపర్లో వచ్చాయి, ఎక్సైజ్ అధికారులు రిపోర్టులో కొంతమంది పేర్లతో కూడా ప్రభుత్వానికి అందించడం జరిగింది. అధికారులు ఇచ్చిన రిపోర్టులో కేవలం అధికార పక్షానికి సంబంధించినటువంటి ఎం.ఎల్.ఏ.ల పేర్లు మాత్రమే ఉన్నాయి. అధికారులు ప్రతిపక్షానికి చెందినటువంటి వారు కాదు. లేక ప్రభుత్వంతో పోరాటం చేస్తున్నటువంటి వారు కాదు, నిస్పక్షపాతంగా ఐ.ఎ.ఎస్ ఆఫిసర్లు స్థానిక శాసనసభ్యులు, మంత్రులు వాళ్ల బాధలు భరించలేకనే వాస్తవాలను ముఖ్యమంత్రిగారి ముందు పెట్టడం జరిగింది. కాని ముఖ్యమంత్రిగారు చర్యలు తీసుకోలేదు, చివరికి పేపర్లో చాలా స్పష్టంగా వచ్చాయి. అక్రమ మద్యం వ్యాపారం గురించి రాష్ట్ర శాసనసభలో ఉన్నటువంటి అధికార పార్టీకి

చెందిన శాసనసభ్యుల విషయం ముఖ్యమంత్రిగారు చెప్పవలసిన అవసరం ఉంది. నిషేధికలు శాసనసభ ముందు ఉంచి నిషేధికలో ఉన్నటువంటి వ్యక్తులు నిజంగానే ఈ అక్రమ వ్యాపారానికి పాల్పడ్డారని ప్రాయిమా ఫేసీ కేసు ఉంది. ఈ నాడు పత్రికల్లో వచ్చింది కాబట్టి కొంత వరకు దానిని నమ్మే అవకాశం ఉంది. దీనినిబట్టి చూస్తే రాష్ట్రంలో ఉన్నటువంటి వివిధ రాజకీయ పార్టీలకు చెందినటువంటి వారు తలలు దించుకొనే అటువంటి పరిస్థితి ఏర్పడింది. దినిమీద కొంతమంది సభ్యులు ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చే అవకాశం ఇవ్వాలని అంటున్నారు. అధికారులు రిపోర్టు ఇచ్చిన తరువాత శాసనసభ్యులు ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చేటటువంటి అవకాశం రాదు. ఈనాడు చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. నిజంగానే అక్రమ మద్యం వ్యాపారం చేసినటువంటి శాసనసభ్యులు శిక్షార్హులు చట్ట ప్రకారం చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది.

(అంతరాయం)

ఖచ్చితంగా ఇటువంటి అక్రమ మద్యం వ్యాపారం చేస్తున్నటువంటి వాళ్లకు ప్రభుత్వ అండదండలు ఉన్నాయి. రాష్ట్రంలో, సుధేంద్రబాబుగారు కరీంనగర్ జిల్లాలో ఎస్.పి.గా ఉన్నటువంటి వారిలో హానెస్టు ఐ.పి.ఎస్ ఆఫీసరు. ఎన్ని సంవత్సరాలు ఉన్నా కరీంనగర్ జిల్లాలో ఏ రాజకీయ పార్టీకి చెందిన నాయకుడు కూడా అతన్ని ట్రాన్స్‌ఫర్ చేయాలని. క్లోరలేదు. ఆ ఆఫీసరు ప్రధానంగా శాంతిభద్రతల పరిరక్షణ, అక్రమ మద్యం వ్యాపారం చేస్తున్నటువంటి వాళ్లను పట్టుకోవడం ఇతర రాష్ట్రాలనుంచి అక్రమంగా స్మగ్లింగ్ చేస్తున్నటువంటి వాళ్లను పట్టుకోవడం అరెస్టు చేయడం కేసులు కూడా నమోదు చేయడం జరిగింది. అటువంటి ఆఫీసరు కరీంనగర్ జిల్లానుంచి కర్నూలు జిల్లాకు షోయే వరకు ఆతడు చెడ్డవాడుగా మారిపోయాడా? కర్నూలు జిల్లాకు పోయిన తరువాత అతన్ని వెంటనే ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. ఒక ఐ.పి.ఎస్. ఆఫీసర్‌ను ట్రాన్స్‌ఫర్ చేయడానికి ముఖ్యమంత్రిగారికి అధికారం ఉంది నేను ఒప్పుకుంటాను. ఏ నివేదిక ఆధారంగా ముఖ్యమంత్రిగారు ట్రాన్స్‌ఫర్ ఛేశారో చెప్పవలసిన అవసరం ఉంది. రాష్ట్రంలో ఉన్న ఐ.పి.ఎస్. ఆఫీసర్లు ఎందుకు రియాక్టు కాలేదో నాకు అర్థం కాలేదు. ఎందుకు వాళ్ల ఆత్మగౌరవానికి భంగం వాటిల్లలేదో నాకు అర్థం కాలేదు. ముఖ్యమంత్రిగారికి అధికారం ఉన్నప్పటికీ ఏ ప్రాతిపదికన ట్రాన్స్‌ఫర్ ఛేశారు? తెలుగుదేశం పార్టీకి చెందిన స్పోక్స్‌మెన్ ఒక స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. ఆ ఐ.పి.ఎస్, ఆఫీసరు అక్రమ మద్యం వ్యాపారాన్ని సమర్థవంతంగా నిరోధిస్తుంటే అక్కడ ఉన్నటువంటి మద్యం వ్యాపారం నిర్వహిస్తున్న రాజకీయ నాయకులు కొంతమంది అధికారపక్షానికి చెందినటువంటి వాళ్లకి ఇబ్బంది కలుగుతుందని ఒత్తిడి తీసుకొని వస్తే ట్రాన్స్‌ఫర్ అయినారు. సురేంద్రబాబు కొంచెము దుందుడుగా ప్రవర్తిస్తున్నటు అందుకోసమే ఆయన్ను మార్చవలసి వచ్చిందని అనేటటువంటి విషయాన్ని స్పోక్స్‌మెన్‌గారు చెప్పడం జరిగింది. అధికార పార్టీకి చెందినటువంటి షోక్స్‌మెన్ స్టేట్‌మెంట్ ఇస్తే ఖచ్చితంగా అడ్మినిస్ట్రేషన్‌లో ఇంటర్‌ఫియర్ అయినట్టు కాదా ముఖ్యమంత్రిగారు వెళ్లండి ఛేయవలసిన అవసరం ఉంది. సురేంద్రబాబుగారు కరీంనగర్ జిల్లానుంచి కర్నూలు

జిల్లాకు వచ్చి వెడిపోయారు? మీరు ఎంక్వైరీ చేయించారా? ఒక ఐ.పి.ఎస్. ఆఫీసర్ మీద ఏ ఎంక్వైరీ లేకుండా ఏ ఆధారం లేకుండా కేవలం తెలుగుదేశం పార్టీ స్పోక్స్‌మెన్ స్టేట్‌మెంట్ ఇవ్వడం దాని తరువాత ట్రాన్స్‌ఫర్ అంటే ఖచ్చితంగా ప్రభుత్వం ఇందులో జోక్యం కలుగచేసుకొంది. హోమ్‌ను ఆఫీసరును ట్రాన్స్‌ఫర్ చేసి అక్కడ ఉన్నటువంటి రాజకీయ నాయకులను కాపాడడంకోసం అక్రమ మద్యం వ్యాపారం చేసేటటువంటి అవకాశం కల్పించడం కోసమే చేసినట్లు భావించబడుతుంది. ఈనాడు ప్రభుత్వం ట్రాన్సపరెంటు అంటుంది. ప్రభుత్వం తీసుకొనబోయే అటువంటి చర్యలు ట్రాన్స్‌పరెంటు లేకున్నా చాలా ట్రాన్స్‌పరెన్సు నిఘేదికలు అందరికీ దొరుకుతున్నాయి. ఆ నిఘేదిక ఆధారంగానే ఈ నాడు పేపర్లో ఒక వార్త వచ్చింది. అందులో పేరు కూడా స్పష్టంగా చెప్పడం జరిగింది. వారు అప్రతిష్టపాలు కావడమే కాకుండా మాకు కూడా అప్రతిష్ట తెస్తున్నారు అనేటటువంటి పదం సి.పి.ఐ. లీడరు చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. సి.పి.ఐ. వారు సి.టి.ఐ. ఇన్వెస్టిగేషన్ చేయమన్నారు. సి.బి.ఐ. రిపోర్టు వచ్చిన తరువాతనే మరి పొత్తు తెంచుకొంటారో అంతవరకు పొత్తు వుంచుకొంటారో అది వేరే విషయం. అప్రతిష్ట పెరు ప్రభుత్వం వారికి కూడా బాధకలుగుతుందనే విషయం శాసనసభలో చాలా స్పష్టంగా వచ్చింది. ఈ రిపోర్టు మీద ఆంధ్ర రాష్ట్రానికి చెందిన హైకోర్టు సిటింగ్ జడ్జిచేత ఎంక్వైరీ చేయించండి. కేవలం పేర్లు వచ్చిన సభ్యులే కాకుండా భవిష్యత్తులో రాజకీయ పార్టీలు ఈ విధంగా దుర్వినియోగం చేసి అక్రమంగా కోట్లాది రూపాయలు సంపాదించడానికి అవకాశం లేకుండా గుణపాఠం జరుగుతుందని మీ ద్వారా ముఖ్యమంత్రిగారికి మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. కాశిరెడ్డి (కనిగిరి):– అధ్యక్షా, అసలు వార్తా పత్రిక చదివే అలవాటు పోయింది. ఎందుకంటే ఎల్లో జర్నలిజం చేసుకొని బ్రతుకుతుంది. నాకు పత్రికల మీద చాలా గౌరవం ఉంది; 1984లో పత్రికలు ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేసినాయి. 1983 నుంచి మీరు, నేను శాసనసభలో సభ్యులుగా ఉన్నాము. నా ప్రవర్తన ఏమిటో ఉన్నటువంటి శాసనసభ్యులకు అందరికీ తెలుసు. నేను ఫలానా విధమ్మైనటువంటి వ్యాపారాలు చేస్తున్నానో చాలా మందికి తెలుసు; ప్రకాశం జిల్లాలో నా గురించి కుణ్ణంగా తెలుసు. అత్యంత ఆశ్చర్యకరమ్మైన విషయం ఏమంటే ప్రకాశం జిల్లాలో మధ్యం స్మగ్లింగ్, మాఫియా గ్యాంగులను నడుపుతున్నానని వచ్చింది. ఎంత దుర్మార్గమ్మైనటువంటి విషయం ప్రకాశం జిల్లా ప్రజలు ఎన్ని రాసినా నమ్మరు; క్యారక్టరు అసాసినేషన్ జరిగింది. నన్ను కత్తితో పొడిచి చంపినా కాని కుటుంబ సభ్యులు ఫీలుకారు. ఈ విధంగా ఒక అభాండాన్ని, బురదను చల్లినటువంటి పరిస్థితి. ఆ పత్రిక చాలా దుర్మార్గంగా ప్రచురించింది. నేను చట్టపరంగా క్రిమినల్ చర్యలు తీసుకోడానికి సిద్ధంగా వున్నాను; వార్తా పత్రిక రాసింది పచ్చినిజం అని పరిశీలిస్తే అని శ్రీ విద్యాసాగరరావు చెబుతున్నారు. నేను ఛాలెంజ్ చేస్తున్నాను నిరూపిస్తే నేను రాజీనామా లెటరు ఇవ్వడానికి సిద్ధంగా వున్నాను. లేకపోతే విద్యాసాగరరావుగారు సిద్ధంగా వున్నారా?

3:00 మ· | ఈ విధంగా మనం ఒకరినొకరము.....

(అంతరాయం)

వార్తాపత్రికలు ప్రచురించిన విషయాలన్నీ యథార్థాలని ఏ విధంగా చెబుతున్నారు?

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అధ్యక్షా, ఒక క్వారిఫిక్షేషన్, వారు బాధ్యులని, వారికి వ్యాపారంతో సంబంధం ఉందని, వార్తలో వచ్చినవన్నీ ఖచ్చితంగా నిజాలనే నేను వ్యక్తిగతంగా ఆపాదించటం లేదు; ఈనాడు, వార్త వంటి పత్రికల గురించి వేడు చర్చ చేయాల్సిన అవసరం ఉందని నేను అనుకొను; ఒక పార్టీ మరొక పార్టీని విమర్శలు చేస్తుంటే పత్రికలు అటి వాస్తూ ఒక పత్రిక మీద మరొక పత్రిక విమర్శలు చేసుకుంటుండటం నేడు మనం చూస్తూన్నాము; ప్రభుత్వం వద్ద రిపోర్టు ఉన్నాయి· ఆ రిపోర్టుల ఆధారంగా చర్యలు తీసుకోమంటున్నాను· ముఖ్యమంత్రిగారు ఆ రిపోర్టులు తీసుకొని నిజానిజాలను పరిశీలించి, పొలిటికల్ జడ్జితో ఎంక్వయిరీ జరిపించి దాని మీద ఆధారపడి నిర్ణయం తీసుకోవాలని, వాస్తవాలను బయటపెట్టాలని నేను ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను·

శ్రీ ఎమ్· కాశిరెడ్డి:– విద్యాసాగరరావు మాట్లాడుతూ వార్త పత్రికలో శాసన సభ్యులు ఇన్వాల్వ్ అయినట్లుగా వచ్చిందని అన్నారు· నేను ఇన్వాల్వ్ అయినట్లు నిరూపించమనండి, ఇక్కడే ఆత్మాహుతి చేసుకుంటాను· రాజకీయాల్లోకి వచ్చినప్పటినుండి ఒక ఉన్నతమైన, విలువైన కేరక్టర్ను నేను కలిగి ఉన్నాను· రాజకీయాన్ని వ్యాపారంగా చూసి సొమ్ము చేసుకోవాలని నేను ఎన్నడూ ప్రయత్నించలేదు· అటువంటి నా పేరును ప్రముఖంగా ప్రచురించటాన్ని ఉదయం చూసిన నాకు చాలా క్షోభ కలిగింది· రాజకీయ నాయకులపై సినిమాలు తీస్తున్నారు, అనేక రకాలుగా దుమ్మెత్తి పోస్తున్నారు· కాని పద్ధతిగా బ్రతికేవారిని కూడా పద్ధతిగా బ్రతకనివ్వరు· ఏదేమైనప్పటికీ నా కేరక్టర్ను అసాసినేషన్ చేశారు· మీరు ఇప్పుడు నాకు క్లీన్ షిట్ ఇచ్చినప్పటికీ ప్రజలు రిసీవ్ చేసుకోరు· ఇటువంటి పరిస్థితిలో మాకు ఎటువంటి రక్షణ మీ నుండి లభిస్తుంది? ఇటువంటి దురాక్రమణకు, దుర్మార్గానికి ప్రయత్నించే వారి మీద మీరు ఎటువంటి చర్యలు తీసుకుంటారు? పత్రికలో వ్రాసినట్లు ప్రభుత్వం వద్ద స్మగ్లింగ్‌గాని, చీకటి వ్యాపారం గాని చేసేవారు ఎవరెవరో ఒక రిపోర్టు ఉందా? ఉన్నట్లయితే ఆ రిపోర్టును బట్టబయలు చేయండి· ఇంత రాద్ధాంతం చేయటం వలన ప్రజలలో మాకు ఉన్న స్థాయి కూడా దిగజారి పోతుంది· గౌరవనీయులు లక్ష్మీపార్వతిగారు వార్త పత్రిక గురించి చెప్పారు· ఆమెకు భాగస్వామ్యం ఉంది, ఆమె ఒక పద్ధతి ప్రకారం వ్రాయిస్తున్నారు· కరెక్టుగా ఇది ఆగస్టు నెలలో జరిగిందని అన్నారు, మరి ఆగస్టులో ఎందుకు వ్రాయలేదు? ఈ రోజే ఎందుకు వ్రాశారు? అంటే రోజుకొక తరహాగా అధికార పార్టీపై దుమ్మెత్తిపోసి ప్రజలలో వారి ఇమేజ్‌ను డౌన్ చేయటానికి వేస్తున్న ఎత్తుగడగా, కుట్రగా భావించవలసి వస్తుంది· పొలిటికల్ విధించినప్పుడు నా కాన్‌స్టిట్యూయెన్సీలో నేను కార్యకర్తల మీటింగ్ పెట్టాను·

అప్పుడు నేను వారికి ఒకటే చెప్పాను· ప్రభుత్వం ప్రొహిబిషన్ అనేది విధించింది, అందుకు అందరూ కట్టుబడి ఉండాలి, మీరు కేసులో ఇరుక్కొని మమ్మల్ని పిడిపించండంటే పిడిపించక పోగా ఆ పని చేసినందుకు ఖచ్చితంగా నేను మీ వెంటపడతానని చెప్పాను· అంత నేను డెడికేటెడ్‌గా చేసినా మద్యం అక్కడ ఆగలేదు· 70 మంది ఎం·ఎల్·ఏ·లు ఉన్నారని ఒకసారి పత్రికలలో వచ్చింది· 25 సంవత్సరాలకు ప్లెగా ఆ వాహిని, ఈ వాహిని అని తాపించి ఒక్కసారి నిషేధాన్ని విధిస్తే కష్టమే· ఉదాహరణకు డాక్టర్‌గారి కారులోనే మందు బాటిల్స్ దొరికాయి, కేసు కూడా నమోదైనది· మహిళలు ఉద్యమం చేసి సాధించుకున్న నిషేధం, తరువాతి కాలంలో డోర్ డెలివరి జరిగింది· త్యాగకూడదని ప్రజల్లో రావాలిగాని, చట్టాలు, శాసనాలు చేస్తే లాభం లేదు· మొట్టమొదటి శాసనసభలోనే నేను ఈ విషయం చెప్పాను· నా నియోజకవర్గంలో ఉన్న ఒక వ్యక్తి 25 మర్డర్లు చేశాడు, రోజుకు నెట్ ఇన్‌కం రూ· 10,000 సంపాదిస్తున్నాడు· అటువంటి వారివల్లే ప్రమాదం వస్తోంది· అటువంటి వారు చట్టసభలలో కూర్చునే అవకాశం వస్తోంది· నా కేరక్టర్ అసాసినేషన్ జరిగింది, ఒక పత్రిక దుర్మార్గంగా ఈ విధంగా ప్రకటించింది· అటువంటిది ఏమైనా ఉంటే ముఖ్య మంత్రిగారు పి·డి· యాక్ట్ ద్వారా వారిని తీసివేయవచ్చును· ఈ చట్టసభ గౌరవం పోగొట్టే పరిస్థితి నెలకొని ఉన్నది· మన రాజకీయ లబ్ధికోసం అనవసరంగా మరొకరి మీద బురద చల్లవద్దని కోరుతున్నాను·

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:– వారు నా పేరు ప్రస్తావించారు· ప్రజాస్వామ్యాన్ని కాపాడేదాంట్లో పత్రికల ప్రాధాన్యత ఎక్కువ ఉందనేది అందరికీ తెలుసు· ఆగస్ట్ క్రైసిస్‌లో ఏమి జరిగిందో అందరికీ తెలిసినదే· ఈ రోజు పేపర్లో పేర్లు వచ్చిన వారందరూ కరెక్ట్‌గా ఇన్‌వాల్వ్ అయ్యారని అనటం లేదు· అందులో కాశిరెడ్డిగారి విషయం అందరికీ తెలిసినదే· అందువల్ల ఇందులోని నిజానిజాలు తేలాలంటే ప్రభుత్వం వెంటనే ఎంక్వయిరీ చేయాలి· ఈ రోజు వచ్చిన ఇస్యూ కాదిది·

మిస్టర్ స్పీకర్:– క్లారిఫై చేశారు కదా, కూర్చోండి·

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:– సర్, వాస్తవాలన్ని బయటపెట్టటం కోసం ఈ రోజు పత్రికలు విశ్వసిస్తున్న పాత్రను సంశయిస్తున్నారు· ఒక పత్రిక వ్రాస్తే నిజం, మరొక పత్రిక వ్రాస్తే అబద్ధం ఎట్లా అవుతుంది?

శ్రీ డి· వెంకటరమణ:– ఈరోజు వార్త పత్రికలో వచ్చిన విషయాన్ని చూశాను· నేను నిన్నటినుండి 102 జ్వరంతో మరియు త్రోట్ ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్నాను· అయినప్పటికి నిజానిజాలను ప్రజలకు తెలియచేయాలనే ఉద్దేశ్యంతోనే ఈ రోజు శాసనసభకు
3·10 మ· వచ్చాను· గౌరవ ప్రతిపక్ష నాయకులన్నన నాకు చాలా గౌరవభావముంది· దయచేసి నా గొంతు, ఆరోగ్యం బాగాలేనందున నేను మాట్లాడేటప్పుడు నాకు

సహకరించాలని మనవిచేస్తున్నాను. వార్త దినపత్రికలో వచ్చిన తీవ్ర అభియోగం నన్ను మనస్తాపానికి గురి చేసింది. నేను 1994 లో నూతనంగా ఎన్నిక కాబడిన శాసనసభ్యుడిని. ఈ సభలో ఎంతోమంది మేధావులు, మహానాయకులు ఎన్నిక కాబడ్డారు. అలాంటి శాసన సభలో వయసులో చిన్నవారమైన మేము ఎన్నికకాబడ్డ ఈ మూడు సంవత్సరాలలో రాత్రింబవళ్లు కష్టపడి పనిచేసి ఒక రకమైన ఇమేజ్‌ను ప్రజల్లో పెంపొందించుకొని దానిని బట్టి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలనే ఉద్దేశంతో వెళుతున్న వారిలో నేను ఒకడిని. ఈ దినపత్రికలో వచ్చిన వార్త చూసి నేను ఫీల్అయ్యాను. ఇంతవరకు నా జీవితంలో ఒకటి, రెండు సార్లు ఏడ్చి ఉంటాను. పిరికి తనంతో, భయంతో కాదు. మూడు సంవత్సరాలనుండి నేను కష్టపడి సంపాదించుకొన్న నా ఇమేజ్ మీద, నా కెరీర్ మీద దెబ్బ కొట్టిన ఈ వార్తాపత్రిక ఎడిటర్‌ను ఏ విధంగా శిక్షించాలో ఆలోచించాలి. ఇది శాసనసభ్యులను అగౌరవపరచిన సంఘటన. ఇలాంటి నీచ సంస్కృతి గల జర్నలిజం వల్ల నా లాంటి శాసనసభ్యుల భవిష్యత్తు ఏమవుతుందో పెద్దలు ఆలోచించాలి. నేను ఎన్నికైనప్పుడు మధ్య నిషేధం అమల్లో వుంది. ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని నాకు గాని, నా కుటుంబ సభ్యులకు గాని అందులో ఇన్‌వాల్వ్‌మెంట్ ఉంటే ఏ శిక్షకైనా సిద్ధమేనని మనవిచేస్తున్నాను. గౌరవ ప్రదమైన కుటుంబంలో పుట్టి, పెరిగిన నేను గౌరవప్రదంగానే రాజకీయాల్లో అడుగుపెట్టి శాసన సభ్యుడినైనాను. నా నియోజకవర్గ ప్రజలకు నేను ఎలాంటివాడినో తెలుసు. మద్య నిషేధం అమలులోవున్న కాలంలో ఎంతోమంది అధికారులు నా జీప్‌లో పనిచేశారు. ఆ నివేదిక బయటపెట్టి అందులో నా పేరు వుంటే నేను ఉరిశిక్షనైనా అంగీకరిస్తాను. మీలో ఎవరైనా సరే నా నియోజకవర్గానికి వచ్చి ఎంక్వయిరీ చేయండి. ఏ ఒక్కరు చెప్పినా దానికి నేను బద్దుడనైవుంటాను. ఎంతో వేదనతో ఈ మాటలు చెబుతున్నాను. నా సొంత డబ్బు 30 లక్షలు ఖర్చుపెట్టి నా నియోజకవర్గంలో ఎన్నో పనులు చేయించాను. అలాంటి నీచమైన పనులు చేయవలసిన అవసరం నాకు లేదు. ఇలాంటి నీచమైన ఆరోపణలు చేసినందుకు ఆ పత్రిక ఎడిటర్ మీద ఎలాంటి చర్యలు తీసుకోవాలో మీరు తీసుకోండి. నేను అందరిని కోరేది ఒకటే. ఆ నివేదికను బయటపెట్టమనండి. ఆ సమయంలో ఉన్న కమీషనర్ నా పేరు గాని, నా ఫ్యామిలీ మెంబర్స్ పేరు గాని బయటపెట్టివుంటే నేను చెప్పిన శిక్షలకు సిద్ధంగా ఉంటానని మనవిచేస్తున్నాను. ఆ వార్త పత్రిక ఎడిటర్ శ్రీ గిరీష్ సంఘి ఎంత ఎక్సయిజ్ డ్యూటీ ఎగవేశారో, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను ఎంత మోసం చేశారో అందరూ అడుగుతున్నారు. దీనిమీద నేను కూడా ప్రివిలేజ్ కమిటీ మెంబర్‌ను కాబట్టి ప్రివిలేజ్ మోషన్ మూవ్ చేయదలచుకున్నాను. ఆ ఎడిటర్‌ను పిలిపించి నిజానిజాలు నిగ్గు తేల్చాలి. ఈరోజున ప్రభుత్వం విజన్ 2020 ద్వారా చేయవలసిన కార్యక్రమాలను తయారుచేస్తున్న సమయంలో మా శాసనసభ్యులం ఆ పనులలో నిమగ్నమయి వున్నాము. అలాంటి భవిష్యత్ ప్రణాళికలలో ముసిగి తేలుతున్న తరుణంలో ఇలాంటి అభియోగాలు రావడం చాల బాధాకరంగా ఉంది. నన్ను కన్న తల్లిదండ్రుల సాక్షిగా, నేను కన్న బిడ్డల సాక్షిగా, పవిత్రమైన ఈ శాసన సభ సాక్షిగా ప్రమాణం చేసి చెబుతున్నాను. అందులో నాకు ప్రత్యక్షంగా గాని,

పరోక్షంగా గాని సంబంధం లేదని, ఉందని రుజువు చేస్తే మీరు విధించే ఏ విధమైన చర్యకైనా సిద్ధమేనని మనవిచేసుకుంటున్నాను· .

శ్రీ బి·సివాజీ· గరభయ్య (అద్దంకి):– అధ్యక్షా, ఈరోజు వార్త దినపత్రికలో నాపైన వచ్చిన వార్త చదివిన తరువాత నా జీవితంలో నేను ఎప్పుడూ బాధపడని వాడిని బాధ పడడం జరిగింది· ఎన్నో కష్టాలను ఎదుర్కొని ఎం·బి·బి·ఎస్· చదివిన నేను గౌరవ కుటుంబంలో పుట్టి ప్రజాసేవ చేయాలని రాజకీయాల్లోకి వచ్చి 1976 నుండి చురుకుగా పాల్గొంటూ ఐదుసార్లు ఎన్నికలను ఎదుర్కొన్న నాగురించి ప్రతిపక్షం వారు కూడా నా అవినీతి గురించి మాట్లాడిన సందర్భాలు లేవు· కాని ఈ రోజు వార్త దినపత్రికలో నాకు మద్యం స్మగ్లింగ్‌లో బాధముందని వచ్చిన వార్త తీవ్రమైన బాధ కలిగించింది· ఇటువంటి వార్తలను ప్రచురించి మమ్మల్ని కించపరచిన పత్రికపై ఎటువంటి చర్యతీసుకోవాలో ఆలోచించాలని మనవిచేస్తున్నాను· ఇది నా ఒక్కడికి చెందిన విషయం కాదు· ఇది శాసన సభను కించపరచిన విషయం· ఆ పత్రికలో వచ్చిన విషయాల గురించి అంతకుముందు మాట్లాడిన శ్రీమతి లక్ష్మీపార్వతిగారు ప్రస్తావించారు· గత పార్లమెంట్ ఎన్నికల్లో శ్రీమతి లక్ష్మీపార్వతిగారి క్యాండిడేటు తరపున నా నియోజకవర్గంలో డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావుగారు ప్రచారం చేస్తూ మన ముఖ్యమంత్రిగారిపైన, ప్రభుత్వం పైన అసత్య ప్రచారం చేశారు·

3·20 మ· దొంగ సారా వ్యాపారం చేస్తున్నామని అసత్య ప్రచారం చేస్తూ గ్రామాలలో తిరిగాడు· దానికి ప్రజలు ఏవిధంగా బుద్ధి చెప్పారో తెలుసు· ఈరోజు పేపర్లో వచ్చిన వార్త గురించి నా నియోజకవర్గం ప్రజలకు తెలుసు· నాకు ప్రజలతో సన్నిహిత సంబంధాలున్నాయి· కాని ఈనాడు రామోజీలోగాని, వేరే జిల్లాల్లో గాని నాకు తెలిసిన వాళ్ళు గాని, అభిమానులుగాని ఈ వార్తను చూస్తే నా గురించి ఏమనుకుంటారో ఒకసారి ఆలోచించవలసిన అవసరం వుంది· పత్రికల ద్వారా అసత్య ప్రచారాలు చేస్తున్నారు· నాకు పత్రికలు అంటే చాలా గౌరవం· పత్రికా స్వేచ్ఛను ఏవిధంగా దుర్వినియోగం చేస్తున్నారో మనం చూస్తున్నాం· సంకుచిత రాజకీయ ప్రయోజనాల కోసం ఈ విధంగా వ్యాయడం క్షమించరాని నేరం· ఈ అభియోగం మీద విచారణ జరిపిస్తే దేనికైనా సిద్ధమే· రాజీనామా చేసి రాజకీయాలనుంచి వైదొలుగుతాం· తప్పు చేయలేదని నిరూపించుకోవడానికి ప్రజల ముందుకు పోవడానికి కూడా సిద్ధమే· ఈ విధంగా అసత్య వార్తలు వ్యాసిన వారిమీద ఏవిధమయిన చర్యలు తీసుకోవాలో మీరు ఆలోచించాలి· శాసనసభ స్పీకర్‌గా మమ్మలను రక్షించవలసిన అవసరం వుంది· శాసనసభ్యులకు రక్షణకల్పించి, ఈ శాసనసభ ద్వారానే ఈ విధంగా వ్యాసిన వారిమీద యాక్షన్ తీసుకోవలసిన అవసరం వుందని చెబుతూ, నాకు ఈ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను·

శ్రీ టీ· సత్యానందరావు (కొత్తపేట):– అధ్యక్షా, ఈరోజు 'వార్త' పత్రికలో వచ్చిన వార్తలను చూస్తే, మమ్మలను స్మగ్లర్స్‌గా, మాఫియా ముఠాలుగా చిత్రీకరిస్తూ

వ్యాశారు. దీన్ని చూసిన తర్వాత చాలా మానసిక వ్యధకు గురయ్యాము. పత్రికా స్వేచ్ఛ వుంది కదా అని యిటువంటి నిరాధారమయిన విషయాలను ప్రకటించడం అన్యాయమని తెలియచేసుకుంటున్నాను. పత్రిక సర్కులేషన్ పెంచుకోవడం కోసం, మా గౌరవానికి భంగం కలిగించి అప్రతిష్ఠపాలు చేయడం న్యాయంకాదు. ఈరోజు 'వార్త' పత్రికలో నా సోదరుడు హరిబాబు అక్రమంగా వ్యాపారం చేస్తున్నట్లు వ్యాశార్తు. నాకు హరిబాబు అనే సోదరుడు లేడు, శ్రీనివాసులు అనే సోదరుడు మాత్రమే వున్నాడు. నా కుటుంబ సభ్యులకుగాని, నా తమ్ముడికిగాని ఎటువంటి సంబంధం లేదు. యిటువంటి నిరాధారమయిన వార్తలతో ప్రజాప్రతినిధులకు మానసిక వ్యధ కలిగించడం ఎంతవరకు న్యాయమని అడుగుతున్నాను. ప్రభుత్వపరంగా, ఎవరు ఏ పార్టీలో వున్నప్పటికీ, ఎటువంటి వ్యక్తులెనప్పటికీ ఈ విధమయిన కార్యక్రమాలకు పాల్పడితే కఠినంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. నిరాధారమయిన వార్తలు వ్యాయడం పత్రికలకు తగదు. వేరం చేయడం జరిగిందని నిరూపించబడితే శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేయడానికి సిద్ధంగా వున్నాని తెలియ చేస్తున్నాను.

శ్రీ డి. నరేంద్రకుమార్ (పొన్నూరు):- అధ్యక్షా, ఈరోజు 'వార్త' దిన పత్రికలో ఈ రకమయిన ప్రకటన రావడం అన్నది చాలా బాధాకరమయిన విషయం. శాసనసభ్యులుగా చిన్న వయసులోనే ఎన్నిక్కె, ప్రజాసేవ చెయాలనే ఉద్దేశ్యంతో, ప్రజాప్రతినిధులుగా మా మా నియోజకవర్గాలలో పనిచేస్తూ, ప్రభుత్వ విధానాలనుగాని, ప్రభుత్వ కార్యక్రమాలను గాని అన్నింటినీ విజయవంతంగా మా నియోజకవర్గాలలో చేస్తుంటే, ఈనాడు మమ్ములను ఒక మాఫియా గ్యాంగ్‌గా, చీకటి సామ్రాజ్యాలకు రారాజులుగా చిత్రీకరించడం చాలా బాధాకరమయిన విషయం. ముఖ్యంగా చెప్పేదేమంటే, మా విషయాల గురించి, మా గురించి మా ప్రాంతాలలో కానివ్వండి, మా జిల్లాలోగాని ప్రజలకు బాగా తెలుసు. కాని ఈరోజు పత్రికలో వచ్చిన విషయం మా క్యారెక్టర్‌కు, మా కుటుంబ పరువు ప్రతిష్ఠలకు సంబంధించినిదే. యిక్కడ చెప్పదలచుకున్నదేమంటే మాది రాజకీయ కుటుంబం. మా తండ్రిగారు 10, 15 సంవత్సరాలు రాజకీయాలలో వున్నారు. ఎటువంటి ఆరోపణలకు గానీ, వివాదాలకుగాని తావులేని, మచ్చలేని కుటుంబం మాది. మేము శాసనసభ్యుల్నె మూడు సంవత్సరాల్నెన యింతవరకు మా జిల్లాలోగాని, నియోజకవర్గంలోని ఎటువంటి ఆరోపణ లేదు. యిందాక పెద్దలు వీద్యాసాగరరావుగారు చెప్పారు. పత్రికల్లో వచ్చిన వార్తల్లో కొంతమేరకు నిజం వుంటుందని ఆయన చెప్పారు. వాటిని నమ్మాలి అని కూడా చెప్పడం జరిగింది. ఎటువంటి నేరారోపణలు లేని మామీద ఈ విధంగా వ్రాస్తే ఏమీ చేయాలా అని విచారిస్తున్నాము. ఈనాడు వార్త పత్రికలో వచ్చిన ఆరోపణ నిజం అనుకుంటే, యిక్కడ వున్న దాదాపు చాలామంది శాసనసభ్యులమీద, వారి కుటుంబ సభ్యుల మీద ఏదో ఒక ఆరోపణ వస్తుంది, అది వాస్తవమయితే ఎంతమంది యిక్కడ కూర్చుంటాలో ఒక్కసారి ఆలోచించాలి. పత్రికలో వచ్చిన వార్తలు నిజమని నమ్మడం తగదు. ఆ విధంగా చేస్తే యువకులు రాజకీయాలలో రాణించలేరు. మా రాజకీయ ఎదుగుదలను దెబ్బతీయాలనే

శత్రువులు ఈ విధంగా చెస్తున్నారు· ఈరోజు మామీద ఆరోపణ రావచ్చు, రేపు మరొకరి మీద రావచ్చు· శాసనసభ్యులందరూ తలవంచుకునే పరిస్థితి ఏర్పడింది· తలవంచుకునే పని మేము చేయలేదని నిరూపించడానికి సిద్ధంగా వున్నాం· నిరూపించబడితే శిక్ష అనుభవించడానికి కూడా సిద్ధంగా వున్నామని ఈ సభాముఖంగా తెలియచేస్తున్నాను· ఇటువంటి ఆరోపణలు వచ్చినప్పుడు నిజమని నమ్మినట్లయితే, ప్రతి ఒక్కరి మీద ఈ విధంగా వస్తాయి· మమ్మలను మానసిక సంక్షోభానికి గురిచేసి, మా విధులను నిర్వర్తించకుండా చేయడం తగదు· ఈ పత్రికా ఎడిటర్ మీద చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను· చాలామంది అక్రమాలు చేస్తే పెద్ద మనుషులుగా చలామణి అవుతున్నారు· మా వాక్కులకు రక్షణ కల్పించవలసిందిగా మిద్వారా కోరుతున్నాను· ఈ ఎడిటర్ మీద చర్యలు తీసుకొని మా గౌరవాన్ని కాపాడవలసిందిగా కోరుతున్నాను·

శ్రీ ఎన్· రామమూర్తినాయుడు (వందగిరి):– అధ్యక్షా, గతంలో అనేకసార్లు నామీద అభియోగాలు రావడం జరిగింది· ఈ అసెంబ్లీలోనే జనార్ధన్‌రెడ్డిగారు, అదేవిధంగా లక్ష్మిపార్వతిగారు గతంలో నా విషయం గురించి ప్రస్తావించారు· ఇ విధంగా నామీద అభియోగాలు చేయడానికి కారణం నేను ముఖ్యమంత్రిగారి సోదరున్ని కావడమే· ఆయన మీద ఎటువంటి అభియోగాలు చేయలేక నన్ను శాసనసభలో, పత్రికల ముందు అప్రతిష్టపాలు చేస్తున్నారు· నామీద చేసిన అభియోగాలు నిజం కాదని ప్రజలకు తెలుసు· ఒకసారి ఈ అసెంబ్లీలో జనార్ధన్‌రెడ్డిగారిని కలిసి అయ్యా, రామమూర్తినాయుడు అంటే ఎవరో తెలుసా అని అడిగాను, తెలియదని చెప్పారు· ఆ రామమూర్తినాయుడ్ని నేను అని చెప్పాను· నేను అక్రమ సారా వ్యాపారం చేస్తున్నారనే విషయాన్ని అక్కడే ఖండించాను· యిపుడు కూడా నా గురించి ప్రస్తావిస్తున్నారు· ఈ విషయాన్ని అనేక పర్యాయాలు పత్రికాముఖంగా కూడా ఖండించడం జరిగింది· నాకు ఎలాంటి సంబంధం లేదు· గతంలో పూర్తి మద్యనిషేధం విధించినప్పుడు కొంతమంది త్యాగే అలవాటు వున్నవారిని, 18 మందిని గుడిలో త్యాగకూడదని ప్రమాణం చేయించడం జరిగింది· ఇలాంటి స్వభావాన్ని కలిగిన వాడిని నేను వ్యాపారం చేస్తున్నానని చెప్పడం, చంద్రబాబునాయుడి తమ్ముడిని కాబట్టి దురదృష్టకరంగా వున్నది· నన్ను శాసనసభ్యుడిగా గౌరవించడం జరుగుతోంది· నాకు అలాంటి పెరు వుంటే, ఎవరు అయినా నా నియోజకవర్గంలో వచ్చి పరిశీలన చేయవచ్చు· అలాంటి అభియోగం వస్తే రాజీనామా చేయడానికి సిద్ధంగా వున్నాను· శ్రీమతి లక్ష్మిపార్వతిగాని, శ్రీ పి· జనార్ధన్‌రెడ్డిగారు గాని నిరూపించగలిగితే రాజీనామా చేసెదమ్ము వుంటే, నాతో సాహసం చేస్తే నేను ఛాలెంజ్ చేస్తున్నాను యీ సభా ముఖంగా రాజినామా చెస్తాను· ఈ సభాముఖంగా నాకు న్యాయం చేయాలని కోరుకుంటున్నాను·

3·30 మ·

శ్రీమతి ఎ·పి· లక్ష్మి దేవమ్మ (తాటిళ్లపెల్లె):– అధ్యక్షా, మీకు తెలుసు; ఈరోజు వచ్చిన వార్తల్లో మద్యం మాఫియా లిస్టులో నా పేరు వుండడం మీ అందరికి కూడా తెలుసు· యీ విధంగా యీ మాఫియా గ్యాంగులో నా పేరు ఏడ్ చేశారంటే, వాస్తవంగా

ఎవరు చేస్తున్నారు ఫిమిటి అనేది నిజానిజాలు బయటకు రావలసిన అవసరం వుంది. మీరు యిది డిస్కషన్‌కు పెట్టారు కాబట్టి, ఈ 'వార్త' ఎడిటర్‌గారు ఏ ఆధారాలతో పేపర్లో వేశారు? మార్నింగు నుంచి కూడా మానసికంగా బాధపడుతున్నాను. మాఫియా గ్యాంగు లిస్టులో ఒక మహిళ కూడా వున్నది. నేను రెండు పర్యాయాలు శాసనసభ్యురాలుగా రావడం జరిగింది. ఎంతో సౌమ్యతతో వున్నా నా పేరు కూడా ఇక్కడ ఏడ్ చేశారంటే, ఇది ఏ ఆధారాలతో యీ పేపరులో వేశారో ఆ ఎడిటర్‌గారిని పిలిపించాలి. వాస్తవాలు బయటకు తేవాలి? శ్రీమతి లక్ష్మీపార్వతిగారు మాట్లాడుతూ, ఏ ఎంక్వయిరీ అవసరం లేదు – ప్రజలే చెప్పుతారన్నారు. నిద్ర లేచినప్పటినుండి 24 గంగలు ప్రజా సేవ చెయడమే అనే ఉద్దేశ్యం వున్నది. ఎన్నో కార్యక్రమాలలో మేము ప్రజలకు సేవ చేస్తున్న తరుణంలో యిలాంటి వార్తలు రావడం చాలా దురదృష్టకరం. ఒక మహిళగా నేను చాలా బాధపడుతున్నాను. మద్య నిషేధం విధించినప్పుడు కూడా నా కాన్‌స్టిట్యూయెన్సీలో ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని సంబంధాలుంటే, ప్రభుత్వంతో ఎంక్వయిరీ చేయించండి? ఏ ఆధారాలతో ఇలా వ్రాశారో – మీరు స్పీకర్‌గా ఎంక్వయిరీ చేసి వాస్తవాలు ఏమైనా వుంటే బయట పెట్టండి? మా కుటుంబం గత 20 సంవత్సరాల నుంచీ రాజకీయంలో వుంది. మా ఫాదర్ రాజకీయంలో వున్నాడు. రాజకీయాలలో ఫిదో మహిళగా వచ్చి ఎదుగుతున్నానే ఉద్దేశ్యంతో వ్రాశారు. ఏ విధంగా వ్రాశారో ఎంక్వయిరీ చేసి మమ్మల్ని కాపాడవలసిన అవసరం వున్నది. ఎంతో మానసిక క్షోభతో వున్నాము. కాన్‌స్టిట్యూయెన్సీలో ప్రజలను ఎంక్వయిరీ చేసి ఏమైనా రికార్డు వుంటే, తెప్పించుకుని ఆధారాలు, నిరాధారాలు ఏమిటో తెలియచేయాల్సిన అవసరం వున్నది. ముఖ్యంగా మహిళ మీద బురద చల్లడం చాలా దురదృష్టకరమైన విషయమని భావిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. రామ సుబ్బారెడ్డి (జమ్మలమడుగు):– అధ్యక్షా, యీ రోజు 'వార్తా' పత్రికలో కోట్లాది రూపాయలు సంపాదిస్తున్నారని, చిస్టులో నా పేరు చూసి నేను బాధపడడం జరిగింది. వాస్తవంగా, మాఫియాలో, దొంగలు అని లిస్టులో చేర్చడం చాలా బాధపడుతున్నాను. మేము ప్రజల చేత ఎన్నుకున్నవారము; ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలలో, ఎన్నో స్వచ్ఛందంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలలో పాలుపడుతూ, వున్నాము. ప్రజలకు కూడా తెలుసు. ఎన్ని కోట్లు సంపాదించామో ప్రజలందరికీ తెలుసు. వార్తా పత్రికలో చూసి బాధపడడం జరిగింది. మానసికంగా కృంగి పోవడం జరిగింది. నియోజక వర్గంలో కాకుండా బయట వున్న ప్రజలు అంతా చెడు అభిప్రాయం కలిగే విధంగా వుంది. మాఫియాలో, దొంగలు అని ఊహించుకునే విధంగా వార్తాపత్రికలు చిత్రించినందుకు చాలా బాధాకరంగా వుంది. ఏ ఆధారాలు లేకుండా యీ విధంగా వ్రాయడం, వార్తలు వ్రాయడం కొన్ని కోట్ల రూపాయలు సంపాదించారనడం వాస్తవం కాదు. నియోజకవర్గంలో పలు పనులు చేస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో కృషిచేస్తున్నాము. ప్రజలకు తెలుసు. ఏ ఒక్క ఆధారం వున్నా, దానికి ఏ విధమైన ఏ శిక్ష విధించినా సిద్ధంగా

వున్నాను అని సభాముఖంగా తెలియచేస్తూ, ఇలాంటి వార్తలు వ్రాయకుండా ఏ విధమైన చర్యలు తీసుకోవాలో ఆలోచించి రక్షించవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ వి·వి·ఎస్·ఎస్· చౌదరి (ఆలమూరు):– అధ్యక్షా, యీ రోజు వార్తాపత్రికలో వచ్చిన శీర్షికలో 'శాసనసభ్యులా? చేకటి రాజులా'? అని మద్యం అక్రమ వ్యాపారం చేస్తున్నట్లుగా అందులో నా పేరు కూడా పేర్కొనడం జరిగింది· కాని, నేను మొట్టమొదటి సారిగా 37 వేల మెజారిటీతో గెలుపొందడం జరిగింది· అది అన్నగారి స్ఫూర్తితో నేను రావడం జరిగింది· వచ్చాక యిప్పుడు మన ముఖ్యమంత్రిగారు చేపడుతున్న అనేక కార్యక్రమాలలో మేము ముందుగా వుండి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి కృషి చేస్తున్నాము తప్ప – అది కూడా ఇప్పుడు చేసే కార్యక్రమాలలో ముఖ్యమంత్రిగారు ప్రవేశపెడుతున్న కార్యక్రమాలు మన దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా మంచి పేరు తెచ్చుకుంటున్న తరుణంలో మేము కూడా యిటువంటి పేరును తీసుకురావానే ఉద్దేశ్యంతో మేము మా నియోజకవర్గంలో కృషిచేయాలని, సేవ చేయాలని వచ్చాము· కాని అక్రమ వ్యాపారాలు చేసి, అక్రమంగా డబ్బు సంపాదించుకోవలసిన అవసరం నాకు లేదు· అందులోనూ, నేను పుట్టినప్పటినుంచి కూడా 10 మందికి సహాయం చేస్తూవచ్చాను· ఒక సామాన్య కుటుంబంలో పుట్టినా మేము ఇతరులకు సహాయంచేస్తూ వచ్చాము తప్ప యిటువంటి అక్రమ ఆర్జన చేయవలసిన అవసరం లేదనీ యీ సభాముఖంగా తెలియచేస్తూ, పత్రికా ఎడిటరు, బాధ్యులు ఎవరు అయితే వారి మీద కూడానేను క్రిమినల్ చర్య తీసుకుంటానని కూడా ఈ సభాముఖంగా తెలియచేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ డి·కె· భరత సింహారెడ్డి:– అధ్యక్షా, ముఖ్యంగా, యీ శాసనసభలో 'శాసన సభ్యులా? చేకటి రాజులా'? అనే దాంట్లో నన్ను కూడా భాగస్వామి చేస్తూ, నా పేరు కూడా పెట్టడం జరిగింది· ఒకటి, మీద్వారా సభను అడగాలని అనుకుంటున్నాను· ఒకవేళ, మద్యం వ్యాపారం అంటే ఫీడ్లైనా ప్రొహిబిటెడ్ బిజినెసా? ఈ రాష్ట్రంలో చట్టపరిధిలో వ్యాపారం చేయడం తప్పా? చట్టపరిధిలో వ్యాపారం చేయడం తప్పు అంటే, ఒకవేళ మద్యం ప్లే ప్రొహిబిషన్ వుండి వుంటే, ఆ రకంగా బిజినెస్ చేస్త ఏ చర్య తీసుకున్నా అర్థంలం· కొంతమంది ఆ వ్యాపారంతో సంబంధం లేదు అంటున్నారు· కానీ నేను నిజాయితీగా చెపుతున్నాను – నాకు యీ వ్యాపారంతో సంబంధం వున్నది· కాని, చట్ట పరిధిలో వ్యాపారం చేస్తున్నాను· చట్టాన్ని అతిక్రమించి వ్యాపారం చేయడం లేదు· ఏది అయితే ఈ రోజు మా మీద నింద మోపారో ఈ రోజు యీ పేపరులో ఏది అయితే వచ్చిందో ఎంతవరకు వాస్తవం వుండవేది కూడా పరిశీలించవలసిన అవసరం వుంది· దినిని పరిశీలించడానికి అధికారులు ఒక 3·40 మ·| రిపోర్టును పంపారు· అధికారుల రిపోర్టును ఈ పత్రిక ప్రచురించింది· అధికారులు ఏ రకంగా పంపారో నాకయితే తెలీదు కానీ, ఒకవేళ నాకంటూ ఈ వ్యాపారంలో చట్ట పరిధికి మించి సంబంధం ఉందని రుజువయితే, నేను నా శాసన సభ్యత్వానికి రాజీనామా చేస్తాను· ఇదివరకే నేను ధర్మపీఠం కార్యక్రమంలో చెప్పాను·

పొ్రహిబిషన్‌ను బలవంతంగా పెట్టడం సాధ్యం కాదని చెప్పాను· రాజకీయాలకు రాకముందే నాకు ఈ వ్యాపారాలతో సంబంధం ఉంది· లేదనడం లేదు· చట్టపరిధిలో వ్యాపారం చేశానని చెబుతున్నాను· మాఫియా గ్యాంగుతో కానీ, ఇల్లీగల్ వ్యాపారంతో కానీ, నాన్ డ్యూటీ స్మగ్లింగ్‌తో కానీ నాకు సంబంధం ఉందని రుజువయితే వేను శాసనసభ్యత్వానికి రాజీనామా చేస్తాను· శిక్షకు కట్టుబడి ఉంటాను అని తెలియచేస్తూ, నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను·

శ్రీ ఎస్· చంద్రమోహన్‌రెడ్డి:– అధ్యక్షా, ఈ రోజు వార్త పత్రిక ప్రచురించిన దానిలో నెల్లూరు జిల్లాకు చెందిన శ్రీ పి·వి· రత్నం – సాంకేతిక విద్యా శాఖమంత్రిగారి పేరు వచ్చింది· ఆయన వేరే ప్రభుత్వ పని మీద ఢిల్లీకి వెళ్ళారు· ఈరోజు సభలో లేరు· ఎంత దురదృష్టం అంటే ఆయన 1994 వరకూ అసిస్టెంట్ డైరక్టర్‌గా పని చేసేవారు· తెలుగుదేశం పార్టీ సీటు ఇస్తే రాజీనామా చేసి, శాసనసభకి వచ్చారు· ఇప్పుడు మంత్రిగా వున్నారు· శాసనసభ్యుడిగా కానీ, మంత్రిగా కానీ ఇప్పటివరకూ ఎటువంటి అవినీతి ఆరోపణ లకు గురి కాలేదు· కాంగ్రెస్ వారు స్వతం ఆరోపణలు చెయ్యలేదు· అటువంటిది వార్త పత్రిక చెయ్యడం దురదృష్టకరం· అనేక పత్రికలు ఉన్నాయి· నెల్లూరులో కూడా ఉన్నాయి· రత్నంగారి మీద మద్యం వ్యాపారంతో కానీ, వేరే వాటిలో కూడా ఆరోపణలు చెయ్యలేదు· ఇటీవల మా జిల్లాలో కొందరు ప్రతిపక్షంలో గల వారు మాజీ సి·ఎం· స్టేట్‌మెంట్ ఇచ్చినప్పుడు చెప్పారు· రత్నం చేతిలో ఓడిపోయిన పసల పెంచలయ్య – సూళ్ళూరు పేట మాజీ ఎం·ఎల్·ఏ· స్టేట్‌మెంట్ ఇచ్చి, చంద్రమోహన్‌రెడ్డి హుందాగా ప్రవర్తించడం లేదు, రత్నం మంచి వ్యక్తి, మంచిపేరు తెచ్చుకున్నారు అని స్వయంగా వారిని అభినందించారు· అటువంటి వ్యక్తిని, నిన్నటి వరకూ ఉద్యోగం చేసుకునే వారు, ఎస్·సి·కి చెందిన వారు, మంత్రిగా ఉండి మంచి పేరు తెచ్చుకున్నవారు, చిత్తశుద్ధిగల వారు, ఎటువంటి సంబంధం వారికి కానీ వారి బంధువులకు కాని లేకపోయినా ఆరోపణ చేశారు· తిరుపతిలో ఉద్యోగం చేసుకునే వారు· భార్యామిలీ అక్కడే ఉంది· ఆయనకు కానీ ఆయన బంధువులకు కానీ ఎటువంటి మద్యం వ్యాపారంతో సంబంధం లేదు· పేద కుటుంబం నుంచి వచ్చారు· వాస్తవాలు చూడాలి· ఇటువంటి ప్రచారాలు ఎంతవరకూ వాస్తవమో చూడాలి· మా జిల్లాలో కొన్ని పత్రికలు ఉండేవి· కాగడా, దండోరా, టాంటాం అవే పత్రికలు ఉండేవి· వారికి ఎవరి మీదనయినా ఏదో ఒక ఆరోపణ చెయ్యాలి అంటే సాయంత్రానికి టౌన్‌లో కరపత్రాలు పంచి వెళ్ళేవారు· ఆ రోజులలో చదువుకుంటూ ఉండేవారము· రాజకీయ కుటుంబాల గురించి ఒక రకమైన వ్యక్తిగత విషయాల మీద కూడా సాయంత్రానికి పాంప్లెట్స్ ప్రింట్ చేసి, డ్యామేజ్ చేసి, ఒకరి మీద ఒకరు డ్యామేజ్ చేసుకోడానికి ఆ పత్రికలు అవకాశం ఇచ్చేవి· అటువంటిది రాష్ట్రవ్యాప్తంగా సర్కులేషన్ గత పత్రికలు కూడా ఈ రకంగా దిగజారడం దురదృష్టకరం· ఎక్కడో అక్కడ ధీనిని రిస్ట్రిక్ట్ చేసే అవసరం ఉంది· ఒక పత్రిక కేవలం ఒక పార్టీనో, అధికారంలో గల పార్టీనో ఈ రకంగా డ్యామేజ్ చెయ్యడానికి ప్రయత్నం చేస్తే, దీనికి అంతం ఉండదు· రాబోయే పత్రికలు కానీ,

ఉన్నవి కానీ ఏవయినా సరే ఈ రకంగా శాసనసభ్యుల మీద, ఎం·పి·ల మీద ఆరోపణలు చేసి, డ్యామేజ్ చెయ్యాలనీ ప్రయత్నం చెయ్యడం దురదృష్టం· ప్రజాస్వామ్యంలో ఇది మంచి పద్ధతి కాదని నా అభిప్రాయం· దీనిమీద ఏదో ఒక నిర్ణయం తీసుకునే అవసరం ఉందని తెలియజేస్తున్నాను·

శ్రీ సిహెచ్· రాజేశ్వరరావు:– అధ్యక్షా, చాలా ఆసక్తిదాయకమైన చర్చ జరుగుతున్నది· ప్రజాసామ్యం ఉన్నది కాబట్టి పత్రికా స్వేచ్ఛ ఉంది కాబట్టి ఇటువంటి చర్చకు పూనుకోడానికి, మంచి చెడులు చర్చించడానికి మనకు అస్కారం దొరికింది· అయితే మేము ఉదయం తమకు ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ ఉద్దేశం, దానిమీద చర్చించాలనే మనందరి సంకల్పం, దానికి కారణాలు చాలా ఉన్నాయి· మద్యనిషేధాన్ని సడలించడం జరిగింది· సూత్రబద్ధంగా కొందరు వ్యతిరేకించవచ్చును· కొందరు సడలించడం అవసరం అర్థిక పరిస్థితి దృష్ట్యా అనుకోవచ్చు· మద్యనిషేధం గురించి కాదు చర్చించేది· మద్యం వ్యాపారంలో శృతి మించి రాగాన పడి, అక్రమ వ్యాపారం జరిగి, అక్రమార్జన పెరిగి, దాంతో పాటు దేనిని నిషేధించాలి అనుకుంటే, హింసా ప్రవృత్తి పెరగడం, మాఫియా గ్యాంగులు రావడం జరుగుతోంది, ఏ విధంగా మన ఎక్సైజ్ పరిపాలనలో, అబ్కారీ పరిపాలనలో, సమర్థవంతంగా పరిపాలన చేసి, దానికి ఉండే హద్దులను కాపాడుతున్నామా లేక హద్దులను దాటుతున్నామా అనేది ప్రభుత్వం పరిశీలించాలి· వాస్తవంగా ఈ పని జరుగుతున్నదా? వారు చూస్తున్నారా అనేది రెండవ విషయం· ఇది మనం అనుకున్న పరిమితులలో ప్రభుత్వానికి ఆదాయం వచ్చే వరకే చేస్తున్నామా, అంతకంటే మించి ప్రక్క రాష్ట్రాలతో సంబంధం పెట్టుకుని, ఈ వ్యాపారంలో దొంగ వ్యాపారం చేసి, మాఫియా గ్యాంగులు పెట్టి, పోట్లాటలకు దిగి, ఒక విధంగా అశాంతికి కారణం అవుతున్నారనేది వాస్తవం· దానిని ఇప్పుడు మన దృష్టికి తెచ్చారు· కరెక్ట్ చేసుకుంటే మంచిది· ఇది గవర్నమెంట్ పరిపాలనకు సంబంధించిన బాధ్యత· ఆ శాఖమంత్రి కానీ, ముఖ్యమంత్రిగారు కానీ ఈ పరిణామాన్ని దృష్టిలో పెట్టుకుని, కఠినమైన, సత్వరమైన చర్య తీసుకోవాలనేదే చర్చ యొక్క ఉద్దేశము· ఒక పత్రిక వారు ధైర్యంగా చెప్పారంటే ఆధారం లేకుండా చెప్పారని ఎందుకు అనుకోవాలి? వారి ఆధారాలు వారికి ఉండవచ్చును· పత్రికా స్వేచ్ఛ పైన ఇటీవల సంస్మరణలు చేస్తున్నాము· ఫ్రీడం ఆఫ్ ప్రెస్ బాగా ఇస్తున్నాము· దానికి భయపడే పని లేదు· చెప్పవివ్వండి· ఇటువంటి విషయాలు చెప్పారు· దురదృష్టం, సోదర శాసన సభ్యురాలి పేరు కూడా వచ్చిందంటే బాధపడుతున్నాను· వాస్తవ పరిస్థితులు చూసినప్పుడు, ఆ పత్రిక పత్రికేయులు ఆధారరహితంగా చేశారని మనసులో ఉండవచ్చును· ఆధారసహితంగా ఉందని లోకం అనుకోవచ్చు· ఇది పత్రికల స్వేచ్ఛలో గల సత్యం· అయితే దానిద్వారా వచ్చే ఫలితం మనం బాగా గమనించాలి· ఇవాళ దానిని చూసి, అదిరి, బెదిరిపోయి, చర్చ పెట్టుకుని, పత్రికల మీద పెట్టడం, మనకు మనం ఎంత పరిశుభ్రంగా ఉన్నాం అనడానికి ఇది వేదిక కాదు· నిజమైన పరిస్థితి ఏమిటి? అటువంటి అక్రమ వ్యాపారాలు జరుగుతున్నాయా? మాఫియా గ్యాంగుల సంరక్షణ, దాంతో పాటు రాజకీయ సంబంధం, శాసనసభ్యుల

బాధ్యం ఉంటే మనందరం సిగ్గుపడవలసిన విషయం. 80 మంది అంటున్నారు, 40 అంటున్నారు. ఇది ఉంటే మన రాజకీయ మనుగడకే – ఏ పార్టీ అనేది సమస్య కాదు, ఏ పార్టీ వారయినా కావచ్చు, శాసనసభ్యులం అందరం సిగ్గుపడుతున్నాము. సిజాలు కాకపోతే అందరం ఖండిస్తాము. అటువంటి పరిస్థితి ఎందుకు వచ్చింది? ఎందుకు వచ్చిందంటే బయట వాస్తవిక పరిస్థితి అంత చెడ్డగా ఉంది. దాని ప్రతిధ్వని ఇక్కడ వినిపిస్తోంది. ఎట్టి పరిస్థితిలోను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించే భాషలో మాట్లాడకుండా, రాజకీయ పార్టీల ప్రయోజనం కాకుండా రాష్ట్ర ప్రయోజనాల కోసం, రాష్ట్రంలో శాంతి భద్రతలకోసం, రాష్ట్ర ప్రజాతంత్ర పద్ధతులలో, రాష్ట్ర ఆదాయం కాపాడుకునే పద్ధతిలో, వాటికి పరిమితమై చర్చిస్తే, అందరం పాతులుగా మాట్లాడుకోవచ్చు. కానీ దానిని రాజకీయం చేసి, బురదవల్లుకునే పరిస్థితిలో మాట్లాడడం అవే దానికి నేను చాలా బాధపడుతున్నాను. అది నాకు సహించరాని బాధ. ఈ సభలో అటువంటివి జరగరాదు. అటువంటి పత్రికలు ఉండాల్సిందే. రావలసిందే. స్వేచ్ఛ ఉండాలి. వారు చెప్పవలసిందే. చెప్పింది మనం బాధ్యతగా సవాలు చెయ్యాలి. సమాధానం మన నాయకుడు చెప్పవలసిందే. ఏ మేరకు చెప్పగలరో చెబుతారు. చెప్పకపోతే దానికి సంజాయిషీ ఇస్తారు. ఆ తరువాత ప్రజలు నిర్ణయిస్తారు. దానిని సంకుచిత, స్వార్థ రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించే పద్ధతిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను. అది ఏ మాత్రం జరిగినా, అది తప్పుడు పత్రికలని, తప్పుడు కరస్పాండెంట్స్ అని అంటున్నారే, వారికి ఉపయోగిస్తుంది. అదీ కాదు. చివరి విషయం మనవిచేస్తున్నాను. ముఖ్యమంత్రిగారికి రిపోర్టు వచ్చిందంటున్నారు. పాత్రికేయులు చెప్పారు. నిజమా? నిజమయితే దాని సారాంశం ఏమిటి? మా ముందు పెడితే చాలా సంతోషం. మమ్మల్ని విశ్వాసంలోకి తీసుకోండి. స్పష్టంగా ఉంటే చెప్పండి. మీ పార్టీకి, మీ ప్రభుత్వానికే, ఈ రాష్ట్రానికి ఉపయోగం జరుగుతుంది. దానిని దృష్టిలో
3.50 పెట్టుకుని ముఖ్యమంత్రిగారు పరిపాలనాపీతమైన చర్యలు తీసుకోవాలి. ఈ
మ. పరిణామాలు రావాడాలి. కంటోళ్లు చేయాలి. మద్యపాన నిషేధం యొక్క ఉద్దేశాన్ని సార్థకం చేయాలి. ప్రభుత్వ ఆదాయం బాగా పెంచుకోవడానికి చేసుకోవాలి. అవినీతికి అస్కారం లేకుండా చేయాలి. రాజకీయ అవినీతికి అసలు అస్కారం లేకుండా, తమ పార్టీ వారికి సంబంధించి ఉన్నా, ఇతర పార్టీలకు సంబంధించి ఉన్నా వెంటనే మొగ్గలోనే తుంచి వేసి రాజకీయాలకు సంబంధం లేదనే విషయాన్ని ప్రజాస్వామ్యంలో చెప్పడం చాలా అవసరం. ముఖ్యమంత్రిగారికి మనవిచేసేది "మీరు దయచేసి ఏది చీలు ఉందో దానిలో వాస్తవం ఏమిటో శాసనసభలో పెట్టండి. మీకున్న సమాచారం ఏమైనా ఉంటే చెప్పండి. లేదంటే మీరంతా శుభ్రంగా ఉంటే చెప్పండి. బ్రహ్మాండంగా చెప్పండి. ఖండించండి". అంతేకాని దీనిని మేము ఏ పరిస్థితిలో కూడా తాత్కాలిక ప్రయోజనాలకు ఉపయోగించుకునే ఉద్దేశ్యం లేదు. తెలుగుదేశం పార్టీ అప్రతిష్ట పాలయింది. ఎందుకయిందీ అన్న రాజకీయాలకు కూడా నేను చెప్పదలచుకోలేదు. చెప్పడానికి సందర్భం లేదు. ఇంకా ఎవరైనా ఏమైనా అనవచ్చు కాని భారత కమ్యూనిస్టు పార్టీ తరఫున మేము అలా మాట్లాడే ఉద్దేశ్యం కాదు. వారు అప్రతిష్ట పాలు కావడానికి, వారితోబాటు మేము మిత్రపక్షంగా

అప్రతిష్ఠపాలు కావడానికి సందర్భం కాదు· సమస్యకాదని స్పష్టంగా మనవిచేస్తున్నాను· అప్రతిష్ఠపాలు మా పార్టీకావచ్చు· మీరు కావచ్చు· ఎవరు చేసిన పాపాలు వారు అనుభవించాలి· ఒకరివి ఒకరు పంచుకునే వీలులేదు· మిత్రపక్షంగా ఉండి పాపాలు పంచుకోవడానికి లేము· మేము పొరపాటు చేసినా మేము పాపాలు చేసినా మీకు అంటే సమస్య లేదు· ఎవరి పార్టీ వారిదే· ఎవరి వ్యక్తిత్వం వారిదే· ఎవరి శక్తి వారే కాపాడుకోవాలి· ఎవరి రాజకీయం వారే కాపాడుకోవాలి· అంతేకాని మిత్రపక్షంగా తెలుగుదేశం మీద విమర్శించే పరిస్థితిలో రాలేదు·

ఒకటి వినయపూర్వకంగా మనవిచేస్తున్నాను· అందరి శాసనసభ్యుల యొక్క ఈ ప్రజాస్వామ్యంలో ఎన్నుకోబడిన 300 మంది యొక్క పాత్ర ఇందులో ఉంది· మనం అందరం కూడా దానిని బయట పెట్టాలి· రాష్ట్రానికి ఆదాయం పెంచాలి· అవినీతిని తొలగించాలంటే ఖచ్చితంగా సమ్మెక్యంగా చర్చించి ఈ విమర్శ ఏదైతే వస్తున్నదో బయట ప్రపంచంలో నిజమైన అనుభవం చూస్తున్నాం· ఈ వ్యాపారం కొనసాగుతోంది· దీనిని హద్దులో పెట్టి ప్రభుత్వం విధిగా ఆదాయం పెంచుకునే విధంగా చూడాలని దానికి తగిన సమాధానం వాస్తవాలతో సహా చర్చ జరిగిన వాటి అన్నిటి మీద వివరాలతో సహా ముఖ్య మంత్రిగారు చక్కగా వివరించండి· ఆ తరువాత మేము అందరమూ ఎవరి స్థానంలో వారు ఉండి తమ వంతు కర్తవ్యం నెరవేరుస్తామని మనవిచేస్తున్నాను·

*శ్రీ ఎం· కోదండరెడ్డి:– అధ్యక్షా, నిషేధం రాష్ట్రంలో విధించిన సందర్భంలో కాని మళ్ళీ పునరాలోచన చేసి మద్యపాన నిషేధం సడలింపు విషయంలో కాని, లేకపోతే ఈ రోజు వార్తా పత్రికలలో వచ్చిన విషయం కాని మేము రాజకీయం చేసుకోవడానికి కాని లేకపోతే వారిపైన వ్యక్తిగత విమర్శ చేయడం కాని, బురద చల్లడానికి కాని లేము· మేము కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కాని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాని ప్రయత్నం చేయలేదు· ఎప్పుడైనా, ఏమైనా కాంగ్రెస్ పార్టీ మీ అభిప్రాయాలను, మా సూచనలను ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు అందచేస్తున్నాము·

దురదృష్టకరం ఈరోజు పత్రికలలో కొన్ని వార్తలు వచ్చాయి· ఆ వార్తలలో ఆధారాలు ఎంతవరకున్నాయో, ఆధారాలు ఎంతవరకు లేవో అన్న మాట పక్కన పెట్టి మా వరకు మేము చాలా స్పష్టంగా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రిగారికి చాలా సందర్భాలలో చెప్పాము· మద్యపాన నిషేధం ఈ రాష్ట్రంలో విధించినప్పుడు ఏవిధంగా ఖజానాకు నష్టం జరుగుతుందో ఏ విధంగా అక్రమ వ్యాపారం జరుగుతుందో, సడలించిన తరువాత ఎక్కడెక్కడ ఏ ప్రాంతంలో, ఏ జిల్లాలో ఏమి జరుగుతోందో మాకు అందిన

*An asterisk before the name indicates confirmation by the Member.

సమాచారం ప్రకారంగా, ప్రతిపక్షంలో ఉన్నాము కాబట్టి ఎప్పటికప్పుడు మీకు సమాచారం అందించడం పత్రికా ముఖంగా మా అభిప్రాయాలు చెప్పడం జరుగుతోంది.

కాని అధ్యక్ష, ఈరోజు ఇంత పెద్ద ఎత్తున ఈ ప్రభుత్వం పైన ఒక అభియోగం వచ్చింది. దీనిని అరికట్టవలసిన అవసరం ఉంది. దీనిలో నేను మనవిచేస్తున్నాను. దీని వల్ల ఈరోజు అంచనాలు ఏ విధంగా ఉన్న మద్యపాన నిషేధం రాష్ట్రంలో పెట్టినప్పుడు మీరు మనం అందరం కూడా అనుకున్నాము. ఈ రాష్ట్రంలో పెద్ద ఎత్తున కొన్ని వేల కోట్ల రూపాయలు మాఫియా గ్యాంగ్ జేబులలోకి పోతోంది. దీనివల్ల రాబోయే నష్టాలు విపరీతంగా ఉంటాయి, వాటిని అరికట్టాలని అన్నాము. సడలించిన తరువాత మేము మాటిమాటికి చెప్పిన తరువాత ఇప్పుడు అవన్ని యదార్థం అనిపించుకోవడానికి నేను ఒక ఉదాహరణ చెబుతున్నాను. మాకెవరిమీద వ్యక్తిగత ద్వేషం కాని ఇంకొకటి కాని లేదు. ఎక్జాంపుల్‌గా చెబుతున్నాను. కర్నూలు జిల్లాలో ఒక నిజాయితీ గల పోలీసు అధికారి ఇక్కడ ఈ జిల్లాలో అరికట్టాలి, తగాదాలు ఉండి వారు చనిపోవడానికి కొట్లాటలు జరగడానికి వీలులేదు, మాఫియా గ్యాంగ్ పెరగడానికి వీలులేదు మద్యపాన నిషేధం సక్రమంగా చేయాలి, ఇల్లిసిట్ లిక్కర్ సాగడానికి వీలులేదని ప్రయత్నం చేస్తే బాధ్యత కలిగిన మంత్రులు దానిని చాలా సీరియస్‌గా తీసుకుని వింధులు వినోదాలు చేసుకుని అందరినీ పిలిచి మాట్లాడి ముఖ్యమంత్రిపైన వత్తిడి తీసుకువచ్చి 24 గంటలలో ఆ అధికారిని ట్రాన్స్‌ఫర్ చేయకపోతే జన్మభూమి కార్యక్రమాలలో కూడా పాల్గొనమని ఆ విధంగా హెచ్చరికలు చేసిన సందర్భాలున్నాయి. మచ్చుకు 1, 2 సందర్భాలు చెబుతున్నాను. మేము అనుకున్నాము – ఆ రోజునే, ఎప్పుడైతే కర్నూలు జిల్లా అధికారిని ట్రాన్స్‌ఫర్ ఏశారో మా వాదనకు బలం పెరిగిందని తృప్తి పడ్డాము. ప్రభుత్వం ఈరోజుకూ చర్య తీసుకోలేదు. అందువల్ల మేము మా పార్టీ తరపున నిజాయితీపరులైన అధికారులను అభినందించాము. ఎవరైతే ఈ అక్రమ వ్యాపారాన్ని, ఇల్లిసిట్ లిక్కర్‌ని ఆపుచేయడానికి ప్రయత్నం చేసి ప్రభుత్వానికి మాటి మాటికి ఆగస్టునుంచి 2, 3 సందర్భాలలో రివోర్టులు పంపించి దినిని అరికట్టమని ప్రభుత్వాన్ని అడిగిన అధికారులను మేము మనసారా అభినందిస్తున్నాము. ఇందులో రెండు మాటలు ఉన్నాయి. మనం చాలా సందర్భాలలో అనుకున్నాము. ఈ రాష్ట్రం బాగా వెనకబడి పోతోంది. పొరుగు రాష్ట్రాలతో చూస్తే మన రాష్ట్రం బాగా ఆర్థికంగా దెబ్బతింది. ఆర్థిక పరిపుష్టిని సంపాదించుకోవడానికి అనేకమార్లు ప్రజలపైన పన్నులు వేశారు. రూ. 5 వేల కోట్ల పన్నుల భారం ప్రభుత్వం వేసింది. అయినా ప్రజలు భరిస్తున్నాము. కాని మనం ప్రతిసారి పన్నుల భారం విషయం మాట్లాడుతూ వున్నాము. ఈ రోజు నిజంగా ఈ వ్యాపారం వల్ల సాలీనా రూ. 1500 కోట్లు వ్యక్తుల దగ్గర చేరుతోంది. అంతేకాకుండా కొన్ని లక్షల మంది అనారోగ్యం పాలవుతున్నారు – ఇలిసిట్ లిక్కర్ తాగడం వల్ల. ఇది మంచిదా? అంతేకాకుండా మనం సమాజంలో మార్పు రావాలని కోరుతున్నాము. పేద వారెవరైతే సంపాదిస్తున్నారో నిజంగా వారి సంపాదన సక్రమంగా విద్యకొరకు, వారి పోషణకొరకు పనికి రావాలి. దానికోసం మద్య నిషేధం పెట్టాము కాని మరొక దానికి కాదు.

ఈరకమైన అనర్థాలు జరుగుతున్నాయి· ఒకపక్క ఆర్థికంగా దెబ్బ తింటున్నారు· అనారోగ్యానికి గురవుతున్నారు· సమయం ఎక్కువ లేదు కాబట్టి ఒక విషయం మనవి చేస్తాను· కొంతమంది తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు ఆవేదనతో బాధతో మాట్లాడారు· మీ బాధను అర్థం చేసుకున్నాము· మీ పైన మా పైన బాధ్యత ఉంది· ఏదయినా, ఎక్కడైనా ఆ విధమైన కార్యక్రమాలు జరిగినప్పుడు శాసనసభ్యులు తలవంచుకోవలసిన పరిస్థితి ఏర్పడింది· మనం నిజంగా రాజకీయాలలో, నితి నిజాయితీతో నిరాడంబరంగా ఉండాలనే ఆశతో, ప్రజలకు సేవ చేయాలనే ఆశతో వస్తాము కాని మరొక రకంగా కాదు· మేము అనాడు కూడా, ఈనాడు కూడా ఎవరిపైన బురద చల్లడానికి కాదు· స్పష్టమైన ఆధారం ఉంది; మేము ఎప్పుడూ కూడా ఆధారం లేకుండా ఎవరిపైన బురద చల్లలేదు·

ఒకసారి ఒక మంత్రిగారి పి·ఎ· ఎక్కడెక్కడో తిరిగి వచ్చి ఎన్నో కార్యక్రమాలు చేశారు· అయినా ఈరోజుకీ అతనిపైన వర్య తీసుకోలేదు· వాహనాలు ఉపయోగించారు· లారీలు ఉపయోగించారు· అధికారాన్ని ఉపయోగించారు· చివరకు థాలెంజ్ కూడా చేశారు· అటువంటి పరిస్థితి దాపురించింది· చాలా సందర్భాలలో చాలా ప్రయత్నాలు చేశాము· మీ దృష్టికి తెచ్చాము· సభ ద్వారా ముఖ్యమంత్రిగారికి మనవిచేస్తున్నాము· చివరకు ఈ రోజు ఏది ఏమైనా కూడా రాజేశ్వరరావుగారు చెప్పినట్లు పత్రికా స్వేచ్ఛ ఉంది· అందరి పైనా రావచ్చు· మీరు కూడా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పత్రికలలో వచ్చిన వార్తల ఆధారంగా జరిగిన ఎన్నో సందర్భాలలో సభ కమిటీ వెయమని అడిగారు· జుడిషియరీ ఎంక్వయిరీ వేయమని అడిగారు· చాలా మంది సభ్యులు సి·బి·ఐ· ఎంక్వయిరీ వేయాలని అడిగారు· మేము కూడా అడుగుతున్నాము· పత్రికలకు స్వాతంత్ర్యం వుంది కాబట్టే వారు కొంత సమాచారం బయటపెట్టారు· కాంగ్రెస్ పార్టీ ఇతరుల పైన నేరస్థులు అని చెప్పి బురద చల్లడానికి సిద్ధంగా లేదు· ఎవర్నైతే అక్రమ సంపాదన చెస్తున్నారో వారందరి పేర్లు లేవు· కొందరు అమాయకుల పేర్లు కూడా వున్నాయి· 'ప్రజలు గమనిస్తున్నారు, చూస్తున్నారు' అనే మాట మాటిమాటికి ముఖ్య మంత్రి అంటూ వుంటారు· ప్రతి విషయంలోను 'కోట్ల ప్రజానికం చూస్తున్నారు, వారికి తెలియాలి' అంటూ మాట్లాడతారు· మా పార్టీ తరపున ఒక విషయం తునవిచేస్తున్నాను· ఈ యిస్యూల్లో సంపూర్ణ విచారణ జరగాలి· ఇదివరకు అధికారులు యిచ్చిన రిపోర్టులను శాసనసభ ముందు రేపు పెట్టాలి· ఇవన్నీజరగాలి·

4·00 సా·

(బెల్)

ఈ విషయంలో ఖచ్చితమైన ఎంక్వయిరి చేస్తేనే మీ నితి, నిజాయితీ వెల్లడవుతుంది· ఈ రాష్ట్రానికి మేలు చెసిన వారు అవుతారని మనవిచేస్తూ, సి·బి·ఐ· ఎంక్వయిరి వేస్తేనే న్యాయం జరుగుతుందని మా పార్టీ పక్షాన మనవిచేస్తున్నాను· ఇదివరకే అధికారులు యిచ్చిన సమాచారం శాసనసభ ముందు పెట్టాలని మరొకసారి విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, 20 మంది శాసనసభ్యులు, ఒక పార్లమెంట్ సభ్యుడు, యిద్దరు, ముగ్గురు మంత్రులు, యిద్దరు మునిసిపల్ ఛైర్మన్, యితరత్రా మొత్తం 160 మంది యిందులో వున్నారని వార్త వచ్చింది. దీన్నిబట్టి చూస్తే ఒక విధంగా మొత్తం ప్రభుత్వాన్ని దినిలో యిన్‌వాల్వ్ చేయడానికి, యిన్‌వాల్వ్ అయి వున్నదని చూపడానికి కావలసిన ప్రయత్నం యిందులో జరిగింది. దీనికి ఆధారాలు వున్నాయా, లేవా అనేది పత్రికల వారు చూపవలసి వుంది. ఇంత పెద్ద అపవాదు శాసనసభలో, శాసనసభ్యుల మెన రావడం ఎంతో బాధాకరమైన అంశం. శాసనసభా గౌరవాన్ని కాపాడడం కోసం ఒక ప్రవర్తనా నియమావళి వుడాలని అందరం అనుకుంటూ వున్నవారము. శాసనసభ్యులకు, పార్లమెంట్ సభ్యులకు, ప్రజా ప్రతినిధులకు కోడ్ ఆఫ్ కాండక్ట్ వుంటే మంచిది అనుకుంటూ వున్న సందర్భంలో యిటువంటిది రావడం ఏ విధంగా కూడా మంచిది కాదు. దీన్ని గురించి యిప్పుడు, యిక్కడ ఎందుకు చర్చ చేయడం అనుకుంటూ వుండవచ్చు. ఈ వార్త లక్షలాది మంది జనంలోకి పోయింది. వారినుండి, ఆ ప్రజలనుండి దాన్ని తొలగించాలంటే, దీనిమెన సరియగు విచారణ జరగాలనేది నా అభిప్రాయం. విచారణ జరిపి, వాస్తవాలను వెలికి తీసి తగు చర్యలు తీసుకోవలసి వుంటుంది. ఎవరు ఏ రకంగా బాధ్యులో విచారించి, నిర్ధారించి ప్రజల ముందు దోషులుగా నిలబెట్టవలసిన అవసరం వుందనేది నా అభిప్రాయం. ప్రభుత్వం యిందులో అశ్రద్ధ చేయవలసిన అవసరం లేదు. వ్యాసింది బాధ్యత లేని పత్రికలో కాదు. లక్షల కాపీల సర్క్యులేషన్ వున్న పత్రిక అది. వందల కోట్ల రూపాయలకు అధిపతి అయిన ఒక కోటీశ్వరుడు నడుపుతున్న పత్రిక అది. అందువల్ల ఈ వార్తను ఏ ఆధారంతో వేశారో విచారించి, రుజువు చేయవలసిన అవసరం వుంది. విచారణ జరపకుండా ఒదిలివేస్తే, ఊరికే అనుకున్నారు, ఒదిలివేశారు అనే పరిస్థితి వస్తుంది. ఈ అపవాదును నివారించడంలో సభాపతిగా తమరి బాధ్యత కూడా వుంది. ఇది శాసనసభ్యుల గౌరవానికి సంబంధించిన సమస్య. శాసనసభా గౌరవానికి సంబంధించిన సమస్య. తమరు, ప్రభుత్వం, అందరూ కలిసి ఈ విషయంలో వాస్తవాలను, అవాస్తవాలను తేల్చవలసిన అవసరం వుంది. రామయ్యగారు మాట్లాడుతూ హౌస్ కమిటీని వేస్తే వాస్తవాలు మన దృష్టికి వస్తాయని అన్నారు. హౌస్ కమిటీ అక్కరలేదు. ఈ పరిస్థితులను విచారించి, తగు కారణాలను తేల్చాలి. ఇల్లిసిట్ లిక్కర్ ఎక్కడబడితే అక్కడ అమ్మబడుతోంది. నేను నక్కెకల్‌ను ఎగ్జాంపుల్‌గా చెబుతున్నాను. రెగ్యులర్ కాంట్రాక్ట్ తీసుకొని నడుపుతున్న వ్యక్తి షిప్ లిక్కర్ అమ్ముతూ వుంటే కొంతమంది నా దగ్గరకు తీసుకువచ్చారు. రూ. 30 కి ఫుల్ లిక్కర్ అమ్ముతున్నాడని చెబితే ఎం.ఆర్.ఓ.ను పంచనామా చేయమన్నాను. వారు పంచనామా చేశారు. ఎవరు కారకులో, ఎవరు చేస్తున్నారో, ఎక్కడినుండి వస్తోందో, ఎట్లా వస్తోందో పరిశీలన చేయవలసి వున్నది. మర్రో విషయం. ఊరూరా సారా ఏరులై పారుతోంది. ఈ విషయంలో గట్టి చర్యలు తీసుకుంటే ప్రభుత్వానికి ఆదాయం పెరిగే అవకాశం వుంది. ఈ విషయంలో ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాలని కోరుతూ, ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

*శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా,·I don't want to go into the details. I would like to seek clarification from the Government on one aspect. ఒక జాబితాను పోలీసు యింటిలిజెన్స్ రిపోర్టు ఆధారంగా ప్రభుత్వం విడుదల చేసిందనే మాట ఈ పేపర్‌లో వచ్చింది· సర్క్యులర్ నెం· 3124/97 ఆధారంగా గడచిన ఆగస్టులో జాబితాను విడుదల చేశారు అనేది నంబర్ వన్ పాయింట్· Secondly, whether this circular was directed to all the Assistant Commissioners to take action against the concerned persons - 350 supporters, some M.L.As, some Ministers whom we are not pointing out. These are the two points for consideration before the Government. I would also like to know whether there was any direction from the Government to take action against them under TADA. తమరి దృష్టికి క్లారిఫికేషన్‌కొరకు తీసుకువస్తున్నాను· పత్రికలో వ్రాసింది నిజమనీ వేను నమ్మడం లేదు· We are not blaming. I am not attributing motives to all the M.L.As, to one party or the other. ఒక్కమాట మనవిచేస్తున్నాను· ఇంటిలిజెన్స్ అధికారులు ఈ జాబితాను తయారు చెశారని అంటున్నారు· వారిది ట్రాన్స్‌పరెంట్ గవర్నమెంట్ అని అంటున్నారు· ఈ విషయంలో శ్రద్ధ తీసుకొని, పోలీస్ యింటిలిజెన్స్ ఆఫీసర్స్ గనుక కావాలని ఆరోపణలు చేసినట్లుగా వుంటే నారి మీద యాక్షన్ తీసుకోవలసిన అవసరం వుంది· కొందరు అమాయకులు వుండవచ్చు· 20 మంది ఎం·ఎల్·ఏలు, యితరుల పేర్లతో జాబితాను విడుదల చేయడం జరిగింది· ఏ పార్టీ వారనేది నేను పాయింట్ అవుట్ చేయడం లేదు· ఈ విషయంలో సమగ్రంగా ఆలోచించవలసిన అవసరం వుంది· పోలీసు యింటిలిజెన్స్ రిపోర్టు విషయంలో, ఈ ప్రభుత్వం కావచ్చు, వేరే ప్రభుత్వం కావచ్చు, మంచి చెడు ఆలోచించి బేసిస్ ఏమిటి, ఫెరకంగా వచ్చిందనేది స్క్రూటినైజ్ చేయవలసిన అవసరం వుంది· ఆ బాధ్యత మంత్రివర్గం మీద ప్రభుత్వం మీద వుంది· ఈ విషయంలో యాక్షన్ తీసుకోవలసి బాధ్యత ప్రభుత్వం మీద వుందని మనవిచేస్తున్నాను· Let it be verified by the Government as to whether it is a fact. Suppose the Government comes to a prima facie conclusion whether there is some truth in the report prepared by the Intelligence Offficers, I request the Government to refer the matter to C.B.I.

శ్రీ కె· బాపిరాజు:- అధ్యక్షా, నాకు అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు· ఇప్పటికే చాలా సమయం గడిచిపోయింది· మీరు యిచ్చిన సమయాన్ని కూడా దృష్టిలో వుంచుకొని జాగ్రత్తగా మాట్లాడవలసిన అవసరం వుంది· అధ్యక్షా, ఇది చాలా బాధాకరమైన

*An asterisk before the name indicates confirmation by the Member.

డిస్కషన్· గత 20 సంవత్సరాలుగా శాసనసభ్యునిగా వివిధ రకాలైన డిస్కషన్స్‌లో పాల్గొనడం జరిగింది· కానీ ఇది ప్రత్యేక తరహా డిస్కషన్· ఇటువంటి పరిస్థితి మనకు ఎన్నడూ కలుగ లేదు· ప్రత్యేకంగా ఒక శాసనసభ్యుడినో, ఒక మంత్రినో దృష్టిలో వుంచుకొని నేను ఆరోపించే ప్రయత్నం చేయడం లేదు· ఒక విషయాన్ని, వాస్తవాన్ని జ్ఞాపకం చేసుకోవలసిన బాధ్యత నా మీద ఉంది కాబట్టి తమరి పర్మిషన్ నేను అడిగాను· మనం బాధ్యత గల శాసనసభ్యులుగా, బాధ్యత గల పార్టీ నాయకులుగా, రాజ్యాంగానికి అనుగుణంగా ప్రభుత్వాన్ని కాపాడుకోవాలనే మనుష్యులం· మన యొక్క భావనలను ప్రజలకు చెప్పి, ప్రభుత్వాన్ని ఏర్పరచి, ప్రజాసేవ చేయాలనే భావంతో మనం ఒక మ్యూనిఫిస్టో తయారుచేసుకొని ప్రజల ముందుకు వెళ్ళిన మనుష్యులం· అధ్యక్షా, తమరికి తెలుసు మీరు, అశోక్‌గజపతిరాజుగారు, చంద్రబాబునాయుడుగారు ఈ ప్రక్కన వున్నారు· విద్యాధరరావు రామారావుగారి దగ్గరే ప్రక్కన కూర్చొని ఉన్నారు···· ఇటువంటివి చెప్పవలసిన బాధ్యత నా మీద ఉంది···· అనాడు కేవలం 12 డిస్టిలరీలు, బ్రూవరీలు····

4·10 సా·

(అధికారపక్షం నుండి అంతరాయం)

అందరూ ఇంత అర్జంటుగా మాట్లాడుతుంటే, వారు బాధపడిన తీరును, ఆందోళనను చూస్తే, వారి బాధ అంతా నిజమని అనుకోను· ఎంత బాధపడ్డారు అంటే ఈ రాష్ట్రంలో ఉన్న స్త్రీలందరూ వారి సంసారాల గురించి, వారి గురించి వీళ్ళు ఇంత బాధ పడుతున్నారు అని వాళ్ళ ఆవేదన చూసుకొని నిజమనుకొంటే నాన్-అపోజిషన్ పార్టీ వాళ్ళు కూడా నమ్మరు· చంద్రబాబుగారు తప్పు చెయ్యలేదు, బాధ్యత గల శాసనసభ్యుడు, 24 బ్రూవరీలకు 48 కోట్ల రూపాయలు తీసుకొన్నాడు అంటే నమ్మలేం, మీరు ఎంక్వయిరీ చేయండని ఏ ఒక్కరూ అనాడు అనలేదు· నేను అయినా అనాడే చెప్పాను – ఎన్·టి· రామారావుతో సహా ఆల్ అపోజిషన్ పార్టీ వాళ్ళతో పర్సనల్‌గా ఎంక్వయిరీ చేయమని, ఏ ఒక్క ఆరోపణ ప్రూవ్ అయినా రాజకీయ జీవితానికి స్వస్తి పలుకుతానని నొరు తెరిచి చెప్పాను· ఆడవారు పడే ఆందోళనను దృష్టిలో ఉంచుకొని బాధ్యత గల మంత్రిగా మంత్రి పదవికి, శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేసి, వాళ్ళకు అవకాశం ఇచ్చాను అధ్యక్షా· విజయ భాస్కరరెడ్డిగారు అప్పుడే చెప్పారు···· "నాయన నా స్టూడెంట్ లైఫ్ నుండి చూస్తూనే ఉన్నాను· ప్రొహిబిషన్ కొరకు నేను కూడ పోరాడాను· అయితే అప్పుడు బాధ్యత లేని మనిషిని, కాని ఇప్పుడు బాధ్యత గల మనిషిగా ఎదిగాను కాబట్టి చెపుతున్నాను, కాబట్టి కమిటీ ద్వారా రిపోర్టు తెప్పించుకొని అంచలంచెలుగా మద్యనిషేధం విధిస్తాను" అని చెప్పారు· అబ్బే, అంచలంచెలుగా వద్దు అర్జంటుగా పెట్టేయాలి, మా ప్రభుత్వమే వస్తే గంట లోపల ఆర్డరు ఇస్తాం అని మీరు చెప్పారు· అప్పటి ముఖ్యమంత్రి రామారావుగారు నేను అధికారంలోకి రాగానే అరగంటలోనే ప్రొహిబిషన్ తెస్తాను అన్నారు· తప్పో, ఒప్పో అది సాధ్యమో, అసాధ్యమో అయనకు తెలుసు· కాని అన్నారు· ఫతేమైదాన్ సెంటర్‌లో ఆర్డర్స్ ఇచ్చేసారు· ఆనాడే ప్రెస్ వాళ్ళు అడిగారు – ప్రొహిబిషన్ ఇంప్లిమెంట్ చేయడం కష్టం కదా అని· కాంగ్రెస్ పార్టీ వాళ్లకు సాధ్యం కాదు, మావల్ల అవుతుందని అని ఆయన అన్నారు·

ప్రొహిబిషన్ వల్ల వచ్చే లోటును ఎట్లా భర్తీచేస్తారు అని అడిగితే where there is a will, there is a way అన్నారు· ఆ "విల్" ఏమిటో చెప్పండి సార్ అంటే, సమయం వస్తే చెపుతామని చెప్పి, ఓట్లు మాత్రం తీసుకున్నారు· గవర్నమెంట్‌లోకి వచ్చేశారు· మరచిపోకుండా అర్డర్ ఇచ్చేశారు· తరువాత ఈ ముఖ్యమంత్రిగారు···· చాల జాగ్రత్తగా మాట్లాడే మనిషి···· నా చెవులు ఇప్పటికీ రింగ్‌మంటున్నాయి···· పోని ఏదో అప్పటి ముఖ్యమంత్రిగారు ఆవేశంలో అన్నారు అని ఊరుకోలేదు· ఆయన ప్రవేశ పెట్టినవన్నీ కంటిన్యూ చేస్తామన్నాడు· కంప్యూటర్ జ్ఞానం ఉన్న మనిషి కదా, మరచిపోడు అనుకొన్నాం· కాని ఈయన ఆయన కంటె పది రెట్లు ఎక్కువ· మీ అందరికీ రెండు రూపాయలకు కిలో బియ్యం, హార్స్ పవర్ 50 రూపాయలకు, ప్రొహిబిషన్ అన్నీ కంటిన్యూ చేస్తామన్నాడు· మా తెలుగుదేశం పార్టీ ఉన్నంత కాలం ఈ ప్రొహిబిషన్ అమలు జరిగితీరుతుంది అని చెప్పాడు· అసలు మాట్లాడని అశోక్‌గజపతిరాజుగారు ఏమి మాట్లాడండి···· ఈ గవర్నమెంట్ ప్రొహిబిషన్ పెట్టిన తరువాత సంసారాలన్నీ చక్కబడి పోయాయి, సంసారాలు చక్కగా చేసుకుంటున్నారు, యాక్సిడెంట్‌లు తగ్గిపోయాయి అని చెప్పాడు···· అధ్యక్షా···· నేను అనుకొన్నాను ప్రాణం పోయినా వీళ్ళు ప్రొహిబిషన్ ఎత్తరు అని నాటొటి వాళ్ళు అనుకొన్నారు····

(బెల్)

ఉండండి సార్···· బెల్ కొట్టకండి···· చంద్రబాబునాయుడుగారు మీరు అక్కడ కూర్చోవడానికి కారణం ఎవరికీ పట్టని అదృష్టం మీకు పట్టింది అ అదృష్టాన్ని దురదృష్టం చేసుకోవద్దు· ఎవరూ ఊహించని అదృష్టం వరించింది· అది దురదృష్టంగా మారే ప్రమాదం ఉంది· కాబట్టి దానిని కాపాడుకోవలసిన బాధ్యత మీ మీద ఉందని గుర్తు చేస్తున్నాను·

అధ్యక్షా, ఈ విషయంలో ఎం·ఎల్·ఏ·లు బాధపడటం సహజం· ఇందులో ఏ ఒక్క ఎం·ఎల్·ఏ· ఉన్నా, మొత్తం మన శాసనసభకి వర్తిస్తుంది· ఈ పాటికే అసలు స్మగ్లర్లు చంద్రబాబునాయుడి కంప్యూటర్‌లోకి ఎప్పుడో ఎక్కిపోయి ఉండాలి· అయితే ఆయన టైమ్ కోసం చూస్తున్నారు అని అనుకొంటున్నాను· కాని టైమ్ వేస్ట్ చేస్తే అది మనల్నే మింగేస్తుంది· You have delayed much అతనికి తెలియదు అంటే నేను శాసనసభ్యత్వానికి రాజీనామా చేసి వ్యవసాయం చేసుకొంటూ ఉంటా· అయనకి నూటికి నూరు శాతం తెలుసు· కాని He is waiting for an opportunity to take action. గతాన్ని ఎందుకు జ్ఞాపకం చేస్తున్నాను అంటే···· అధ్యక్షా, పవర్ కోసం మనుష్యులు ఎన్నో చెప్పి, పవర్ వచ్చిన తరువాత అవన్నీ మరచిపోయి···· ఇప్పుడు ఆదాయం తెచ్చిపెట్టే స్మగ్లర్లను అడ్డుకోవడం జరగని పని, రౌడీయిజాన్ని ఆపలేం, మేము ఏమి చేయలేం అని చెప్పడం సమంజసం కాదు· గతం నాస్తి· రాజకీయాలు మరచిపోదాం· ఇప్పుడు అవకాశం వచ్చింది· వచ్చే రెండు సంవత్సరాలు జాగ్రత్తగా ప్రజల ఉద్దేశ్యాల కనుగుణంగా అందరినీ కలుపుకొని···· మాటల్లో కలుపుకోవడం కాదు···· చేతల్లో

కలుపుకొండి· మనమందరం కలిసి చేద్దాం· బీ సిన్సియర్· ఇప్పుడు ఆవేశంలో ఏదైనా యాక్షన్ తీసుకోండి· I request you to be serious. అప్పుడు మీ చిత్తశుద్ధి తెలుస్తుంది· అని మనవిచేసుకుంటూ, ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ, ముఖ్యమంత్రిగారు తప్పనిసరిగా యాక్షన్ తీసుకుంటారనే సదుద్దేశ్యంతో సలహా ఇస్తూ సెలవు తీసుకొంటున్నాను·

శ్రీ పి· నాగేశ్వరరావు:– అధ్యక్షా, మీ ద్వారా ప్రభుత్వానికి సూచన చేయదలచుకొన్నాను· ఆ అభిప్రాయంతోనే ప్రత్యేకంగా క్లెమ్ అడిగాను· అధ్యక్షా, రాష్ట్రంలో అక్రమ మద్యం రవాణా అవుతున్నది· అది ఫ్యాక్ట్· కొంతమంది రాజకీయ నాయకులకు దీనితో సంబంధం ఉంది· ఇది కూడా ఫ్యాక్ట్· కాకపోతే ఎవరికి సంబంధం ఉన్నది, ఎవరికి లేదు అనేది తేలాలి· మీ దగ్గర ఏదైనా నివేదిక ఈ పత్రిక పరంగా గాని, లేదా జన్నత్ హుస్సేన్ లేదా మరొకరు కానీ పెట్టిన నివేదిక ఏదైనా ఉంటే ఈ శాసనసభ ముందు పెట్టడం ద్వారా ఈనాడు ఆందోళన చెందుతున్న ఎం·ఎల్·ఏ·లకు అనుమానం లేకుండా చేయమని మీ ద్వారా ముఖ్యమంత్రిగారినీ కోరుతున్నాను·

అధ్యక్షా, ధ్రినితోబాటు ఇంకా 80 మంది ఎం·ఎల్·ఏ·లున్నారని పత్రికలో వార్త సరే దానిని వదిలిపెట్టండి· ఆ పత్రికలోనే ఇంకా కొన్ని వార్తలు వ్రాశారు· దానిని చదివి వినిపిస్తాను····

"మరికొన్ని సందర్భాల్లో పాలకులకు ప్రీతిపాత్రమైన స్మగ్లర్లు, శాసనసభ్యుల పేర్లు నివేదికలనుండి తొలగిపోయాయి· మరికొన్ని చోట్ల పాలకులకు తలనొప్పిగా ఉన్న ప్రత్యర్థులు, తస్మదీయ శాసనసభ్యుల్లో ఒకరిద్దరిని నివేదికల జాబితాలలో చేర్చినట్లు అత్యంత విశ్వసనీయంగా తెలిసింది····"

4·20 సా· అని ఆ పత్రికలో వ్రాశారు· అందుకని మీవద్ద నివేదిక వుంటే···· వుంటుందని చాలామంది అభిప్రాయపడుతున్నారు· సర్కులర్ నెంబరు కూడా వుంది కదా యిందులో· నివేదికను ఈ శాసనసభ ముందు పెట్టి రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పుకోవడం ద్వారా దీనికి నివృత్తి కలుగుతుందని, నాకు ఆవేదన కలిగి సలహా యివ్వాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రిగారికి ప్రత్యేకించి విజ్ఞప్తి చేస్తున్నాను· నివేదిక వుంటే మాత్రం ఈ సభ ముందు పెట్టాలని, తగిన చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను·

శ్రీ తోట త్రిమూర్తులు (రామచంద్రాపురం):– అధ్యక్షా, ఈరోజు 'వార్త' దిన పత్రికలో వచ్చిన ప్రకటనకు సంబంధించిన వ్యక్తులు గాని, దానికి స్పందించిన పెద్దలు గాని వారి యొక్క అభిప్రాయాలు స్పష్టంగా చెప్పడం జరిగింది· పత్రికావిలేఖరులకు గాని, పత్రికలకు గాని స్వేచ్ఛ వుంది· పత్రికల మీద అందరికీ మంచి అభిప్రాయం వుంది· కానీ

సభా కార్యక్రమము : అక్రమ మద్యం వ్యాపారంలో శాసనసభ్యులు, వారి బంధువుల ప్రమేయం గురించి.

ఈరోజు వచ్చినటువంటి వార్తలు చూస్తే చాలా దురదృష్టకరమైన పరిస్థితులు ఏర్పడుతున్నాయనిపిస్తోంది. నేను ఈ శాసనసభకు 1994లో జరిగిన ఎన్నికలలో ఇండిపెండెంటుగా – అటు తెలుగుదేశం పార్టీ గాని, యిటు కాంగ్రెసు పార్టీకి గాని అప్లికేషన్ పెట్టకుండా, ప్రజలు మనకు రాజకీయంగా ఒక వెలువను యిచ్చి, ప్రజాజీవితంలో వుండాలని ఆమోదిస్తేనే రాజకీయాలలో వుండాలనే ఉద్దేశ్యంతో నామినేషను వేశాను. ప్రజల ఆమోదంతోనే ఎన్నిక అయ్యాను. ఆరోజు నుంచి ఈ రోజు వరకూ పేద ప్రజల కోసమే పని చేస్తున్నానని నా నియోజకవర్గ ప్రజలకు తెలుసు. ప్రభుత్వం అమలుచేస్తున్న పాక్షికంగా సడలించిన ప్రొహిబిషన్ సమయంలో గాని, ప్రొహిబిషన్ ఉన్నప్పుడు గాని ఈ రోజువరకు ఆ వ్యాపారంతో నాకు ఏ రకమైన సంబంధాలు లేవు. నా మీద వచ్చిన అభియోగానికి నేను సివిల్‌గా గాని, క్రిమినల్‌గా గాని వ్యక్తిగతంగా కోర్టుకు ప్రొసీడ్ కావాలని అనుకుంటున్నాను. నర్సా రాఘవరెడ్డిగారు వంటి పెద్దమనుషులను నా నియోజకవర్గంలో పర్యటించి, నా నిజాయితీని పరీక్షించి తరువాత వారు యిచ్చే జడ్జిమెంటుకు నేను అంగీకరిస్తానని తెలియ చేసుకుంటూ నా మీద వచ్చిన అభియోగానికి, గౌరవానికి భంగకరంగా వచ్చినందున అటు వంటి పేపరు మీద సహాధ్యక్షులుగా ఏరకమైన చర్య తీసుకుంటారో తీసుకోవలసిందిగా కోరుతూ ఈ అవకాశాన్ని యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

